అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 22-3-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 22 | Published from Karimnagar , Rangareddy, Hyderabad, Khammam | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50





గంటలు

15 ప్రశ్నలు

మూడోసారి కవితను విచారించిన ఈడీ

న్యూఢిల్లీ : మద్యం కుంభకోణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను దాదాపు పది గంటలకు పైగా సుదీర్ఘంగా ఈడీ అధికారులు విచారించారు. మంగళవారం ఉదయం తుగ్లక్ రోడ్డులోని సీఎం కేసీఆర్ నివాసం నుంచి కవిత బయలుదేరుతూ పది ఫోన్లను, వాటికి సంబంధించిన ఐఎంఈఐ నెంబర్లను మీడియాకు చూపించారు. అక్కడ నుంచి కవిత ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈడీ కార్యాలయంలోని మూడో అంతస్తులో ఆమెను ఐదుగురు ఈడీ అధికారుల బృందం విచారించింది. కవిత విచారణ నేపథ్యంలో ఈడీ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. పోలీస్ బలగాలు మోహరించాయి.

ఉదయం 11.30 గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకు ఈడీ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. మొత్తం పది గంటలకు పైగా కవితను అధికారులు ప్రశ్నించారు. కవితపై రెండోరోజు 20 ప్రశ్నలు సంధించగా.. మంగళవారం 15 ప్రశ్నలు అడిగినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. కవిత వాడిన ఫోన్లను అధికారులకు అందజేయాలని కవితను సోమవారం నాడు ఈడీ అధికారులు ఆదేశించారు. దీంతో కవిత ఆ పది ఫోన్లను ఈడీకి సమర్పించారు. ఆ ఫోన్లు స్వాధీనం చేసుకున్నాక.. అధికారులు అడిగిన ఫోన్లు ఇవేనా కాదా..? కవిత అవే ఫోన్లు తీసుకొచ్చారా..? లేదా అనేదానిపై మంగళవారం మొత్తం సెల్ ఫోన్ల గురించే విచారణ జరిగినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.

సెప్టెంబర్ 2021 నుంచి ఆగస్టు 2022 వరకు కవిత 10 ఫోన్లు వాడి, ధ్వంసం కూడా చేసినట్టు ఈడీ అభియోగం ఉంది. ఈ కేసులో మొత్తం 36 మంది 170 ఫోన్లు మార్చారని ఈడీ అభియోగాలు ఉన్నాయి. స్పెషల్ కోర్టుకు దాఖలు చేసిన ప్రాసిక్యూషన్ కంప్లైంట్‌లో కవిత 10 ఫోన్లు వాడినట్టు ఈడీ స్పష్టంగా తెలిపింది. అందుకే ఈడీ అభియోగం మేరకు కవిత 10 ఫోన్లను ఇవాళ అధికారులుకు ఇచ్చేశారు. రాత్రి 8 గంటల సమయంలో ...2లో

- భారత వ్యతిరేక ముఠా..అంటూ కిరణ్ రిజిజు తీవ్రవ్యాఖ్యలు
- లక్ష్మణరేఖ దాటుతోందని బెదిరింపు..
- సీఈసీ నియామకాలపై సుప్రీం తీర్పుతో రగడ మొదలు..
- రిటైర్ట్ జడ్జీలపైనా వివాదాస్పద వ్యాఖ్యలు

లక్ష్మణరేఖ దాటుతున్నదెవరు?

న్యాయవ్యవస్థతో బాహాబాహీకి దిగిన కేంద్రం

భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టుతో మోడీ సర్కార్ బాహాబాహీకి దిగు తోంది. సందర్భం దొరికితే చాలు... న్యాయ వ్యవస్థపై నిందలు వేస్తోంది. కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేసుకుంటోందని సుప్రీంకోర్టుపై మాటల దాడి పెంచింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు ఎక్కడికి వెళ్లినా.. సుప్రీంకోర్టుపై విమర్శలు ఎక్కుపెట్టడమే పనిగా వ్యవహరిస్తున్నారు. సీఈసీ (చీఫ్ ఎలక్షన్ కమిషనర్), ఇతర సభ్యుల నియామకంపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడ్డాక, తన మాటల దాడిని కిరణ్ రిజిజు మరింత పెంచారు. పలు మార్లు 'సుప్రీంకోర్టు'ను టార్గెట్ చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు.





> ట్రిబ్యునల్స్ విషయంలో సుప్రీంకోర్టు విజయవంతమైన తీర్పులు వెలువరించింది. వీటిని కేంద్రం గాలికి వదిలేసింది. ట్రిబ్యునల్స్ ఏర్పాటు, సభ్యుల ఎంపిక, వాటి పాలనపై జాతీయ ట్రిబ్యునల్ కమిషన్ ఏర్పాటు చేయాలని సుప్రీం మూడు తీర్పులు వెలువరించినా, కేంద్రంలో చలనం లేదు.

న్యూఢిల్లీ : ఈనెల మార్చి 18న న్యాయవ్యవస్థపై కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలు గర్హనీయం. రిటైర్డ్ జడ్జీలంతా భారత వ్యతిరేక ముఠాగా తయారయ్యారని, వారిని వదిలిపెట్టమంటూ బెదిరింపులకు దిగారు. "కార్యనిర్వాహక వ్యవస్థలో న్యాయమూర్తులు తలదూర్చితే, నియా మకాలు చేపడితే...న్యాయ వ్యవస్థ పని ఎవరు చూస్తారు?" అని కిరణ్ రిజిజు ప్రశ్నించారు. సుప్రీంకోర్టు లక్ష్మణరేఖ దాటుతుందని అన్నారు. ఒక కేంద్ర మంత్రి..న్యాయవ్యవస్థపై ఈ విధంగా మాటల దాడికి దిగిన సందర్భం గతంలో ఎన్నడూ లేదు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

ఈసీ విశ్వసనీయత పెంచాలనటం తప్పా?

కేంద్ర ఎన్నికల సంఘం మోడీ ...5లో

న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసేలా

ట్రిబ్యునల్స్, న్యాయపరమైన విధులను నిర్వర్తించే విషయంలో సంస్కరణలపై సుప్రీం ఆరు తీర్పులను వెలువరించింది. అయితే కేంద్రం ఆ తీర్పులను అమలుజేసేందుకు సుముఖంగా లేదు. న్యాయవ్యవస్థ స్వతంత్రను దెబ్బతీసే నిబంధనల్ని కొట్టేసిన ప్రతిసారీ, సుప్రీం తీర్పులను కేంద్రం అపహాస్యం చేస్తోంది. 'కొలీజియం' కాకుండా జాతీయ న్యాయ నియామకాల కమిషన్‌ను 2015లో కేంద్రం తీసుకొచ్చింది. ఇందుకోసం భారత రాజ్యాంగ చట్టాలను సవరించింది. అయితే ఈ కమిషన్ ఏర్పాటు చెల్లుబాటు కాదని సుప్రీంకోర్టు తీర్పు వెలువడింది. సుప్రీం కొలీజియం జాబితాపై రాష్ట్రపతి ఆమోదముద్ర వేయటం ద్వారా న్యాయ నియామకాలు జరుగుతాయని తెలిపింది. ఈ తీర్పును కేంద్రం గౌరవించటం లేదు. కొలీజియం సిఫారసులను పదే పదే తిరస్కరిస్తోంది. లేదంటే పెండింగ్‌లో పెడుతోంది.

వుయ్ వాంట్ జేపీసీ.. 5లో..
అదానీ వ్యవహారంపై ప్రతిపక్షాల ఆందోళన

దళితులపై దాడులు, నేరాలు.. 5లో..
2018 నుంచి 189000 కేసులు : కేంద్రం

ప్రగతిశీల ముఖ్యమంత్రుల వేదిక ! 2లో..
గ్రూప్ 8 ఏర్పాటుకు కేజ్రీవాల్ ప్రతిపాదన

కనీస మద్దతు ధర లేకపోతే దేశ ఆహార భద్రతకు ముప్పు
ప్రముఖ ఆర్థిక వేత్త ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ 5లో..

బీసీ జనగణన చెయ్యరేం?

జనచైతన్య యాత్రలో కేంద్రానికి తమ్మినేని ప్రశ్న



- చాయ్ అమ్మిన బీసీ ప్రధాని ఆ జాతికోసం ఏం చేశారు?
- మనువాద, మతోన్మాద బీజేపీని తిరస్కరించండి
- మనుస్మృతి దగ్ధం చేస్తాం... పాల్గొనే ధైర్యం ఉందా?
- బీజేపీ నేతలకు సవాల్
- యాత్రకు అడుగడుగునా ఘన స్వాగతం
- సంఘీభావం తెలిపిన సీపీఐ, టీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశంలోని బలహీనవర్గాల స్థితిగతుల అధ్యయనం కోసం బీసీ జనగణనను కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఎందుకు చేయట్లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రశ్నించారు. బీసీ జనగణన చేయాలని పార్లమెంటులో అన్ని ప్రతిపక్షపార్టీలు డిమాండ్ చేస్తుంటే, అలాంటి పని తాము చెయ్యబోమని బీజేపీ నేతలు తేల్చిచెప్తున్నారనీ, దీన్నిబట్టే దేశంలోని బలహీనవర్గాల పట్ల ఆపార్టీ వైఖరి స్పష్టమవుతున్నదని అన్నారు. సీపీఐ(ఎం) జనచైతన్యయాత్రలో భాగంగా ...2లో

పేపర్ లీకేజీ కేసులో సిట్ దూకుడు

ఏకకాలంలో మూడు చోట్ల సోదాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో సిట్ దూకుడు పెంచింది. అధికారులు మూడు ప్రత్యేక బృందాలుగా విడిపోయి విచారణ కొనసాగించారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్ సిట్ కార్యాలయం ముందు మంగళవారం హడావిడి నెలకొంది. బడంగ్‌పేట్‌లో ప్రవీణ్, మణికొండలో రాజశేఖర్, రేణుక ఇండ్లల్లో సిట్ ...5లో

జీహెచ్ఎంసీ పరిధిలో 1,540 ఆశా వర్కర్ల పోస్టుల భర్తీకి అనుమతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జీహెచ్ఎంసీ పరిధిలో 1,540 ఆశా వర్కర్ల పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ జిల్లాలో 323, మేడ్చల్ జిల్లాలో 974, రంగారెడ్డి జిల్లా పరిధిలో 243 పోస్టుల భర్తీ చేయనున్నారు. ఈ ఆశా వర్కర్లను జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేయనున్నారు.

రైతుల పట్ల బ్యాంకులు ఉదారంగా వ్యవహరించాలి



ఎస్ఎల్‌బీసీ సమావేశంలో మంత్రి నిరంజన్‌రెడ్డి

వివరాలు 5లో..

దిగజారుతున్న సీసీఐ ప్రతిష్ట!

వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర

- పత్తి ధరలు పడిపోతున్నా మద్దతు ధర పెంచక చోద్యం
- జనవరి నాటికి అమ్మాల్సింది.. ఏప్రిల్ వస్తున్నా ఇండ్లలోనే సగం పత్తి
- కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై కొనసాగుతున్న సీపీఐ(ఎం) జన చైతన్యయాత్రలు

కేంద్రం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)కి స్పాట్ పెట్టినట్లుంది. సంస్థ ఆధ్వర్యంలో ఏటేటా పత్తి కొనుగోళ్లు పడిపోతున్నాయి. రెండేండ్ల నుంచి కొన్ని జిల్లాల్లో అస్సలు కొనుగోళ్లే చేయలేదు. ఈ ఏడాది అన్‌సీజన్‌లో ధర తగ్గడంతో సగానికి పైగా నిల్వలు ఇండ్లలోనే ఉన్నాయి.



నవతెలంగాణ- ఖమ్మం

ప్రాంతీయ ప్రతినిధి (కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి)

భారత పత్తి సంస్థ (సీసీఐ) రాష్ట్రవ్యాప్తంగా 121 మార్కెట్‌యార్డుల్లో కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాల్సిందిగా వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి గతేడాది అక్టోబర్ 9వ తేదీన ఆదేశాలు జారీ చేశారు. 313 జిన్నింగ్ మిల్లులనూ నోటిఫై చేస్తూ కలెక్టర్‌లకు ఆదేశాలిచ్చారు. కొనుగోళ్లను పరిశీలించేందుకు రాష్ట్ర, జిల్లాస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని కూడా మంత్రి సెలవిచ్చారు. అయితే, రాష్ట్రవ్యాప్తంగా ...2లో

దిగజారుతున్న సీసీఐ ప్రతిష్ట!



(మొదటిపేజీ తరువాయి)

ఏ ఒక్కచోటా సీసీఐ కొనుగోళ్లు ప్రారంభించలేదు. గతేడాది ఖరీఫ్‌లో రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. సెప్టెంబర్ నుంచే పంట దిగుబడి ప్రారంభమైంది. క్వింటాకు రూ.6,380 మద్దతు ధరగా కేంద్రం నిర్ణయించింది. కానీ సీజన్ ఆరంభంలో బహిరంగ మార్కెట్లో క్వింటాల్ రూ.8,500 పైగా ధర పలకడంతో సీసీఐ కన్నా ప్రయివేటు ట్రేడర్లు అధిక రేటు చెల్లిస్తుండటాన్ని సాకుగా చూపి కార్పొరేషన్ కొనుగోళ్లు చేపట్టలేదు. సీజన్‌లోనే ధర ఆశాజనకంగా ఉండటంతో అన్‌సీజన్‌లో ధర ఇంకా పెరుగుతుందనే ఆలోచనతో రైతులు కూడా సరుకు నిల్వ చేసుకున్నారు. కానీ దీనికి భిన్న పరిస్థితి నెలకొన్నా కేంద్రం మాత్రం సీసీఐని రంగంలోకి దించి రైతులను ఆదుకోవ డం లేదు. మద్దతు ధరను సవరించి క్వింటాల్‌కు ఓ రూ.2000 పెంచాలనే ఆలోచన కూడా చేయ ట్లేదు. కార్పొ రేట్ల కోసం ఎన్నో సానుకూల నిర్ణయా లు తీసుకున్నప్పుడు...రైతుల కోసం చిన్న వెసులుబాటు కల్పించాలనే ధోరణి మోడీ ప్రభుత్వానికి లేదని రైతులు, రైతుసంఘాలు విమర్శిస్తున్నాయి.

కేంద్రానికి రైతు శ్రేయస్సుకన్నా.. కార్పొరేట్లే మిన్న

మద్దతు ధరల నిర్ణయాధికారం కేంద్ర ప్రభుత్వం చేతిలోనే ఉంటుంది. భారత పత్తి సంస్థ కూడా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థే. ఏటేటా పత్తి విస్తీర్ణం పెరుగుతున్నా.. దిగుబడులు పడిపోతున్నాయి. పెట్టుబడులు పెరుగుతున్నాయి. ధరలు కూడా క్షీణిస్తున్నాయి. ఎకరానికి 4 నుంచి 8 క్వింటాళ్లలోపే దిగుబడి వస్తోంది. కేంద్రం అధీనంలోనే ఉండే ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు 10 నుంచి 60శాతం వరకూ పెంచిన దృష్ట్యా పత్తికి మరింత ధర లభించేలా ఎందుకు చర్యలు తీసుకోదూ అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతోంది. గతంలో పత్తికి ఎకరానికి రూ.15 నుంచి రూ.20వేల పెట్టుబడి అయితే ఇప్పుడది రూ.25 వేల నుంచి రూ.30వేలకు చేరింది. ఎకరానికి నాలుగు క్విం టాళ్ల దిగుబడి వచ్చి రూ. 10 వేల ధర పలికినా రైతుకు పత్తి మీద మిగిలేది కేవలం రూ.10వేలే. మరో క్వింటా దిగుబడి తగ్గితే ఆ కొంచెం కూడా లాభం లేకపోగా నష్టపోవాల్సి ఉంటుందని రైతులు వాపోతున్నారు. ఖమ్మం జిల్లాలో పత్తి కొనుగోళ్లలో సీసీఐ భాగస్వామ్యం రెండేండ్లుగా అస్సలు లేదు. సీసీఐ అందుబాటులో ఉన్న 2019-20, 2020-21లో రైతులు సద్వినియోగం చేసుకున్నారు. 2019లో ప్రయివేటుకు 9.22 లక్షల క్వింటాళ్లు అమ్మితే సీసీఐకి 10.07 లక్షలు, 2020లో 2 లక్షలు ప్రయివేటు, 8.07 లక్షలు సీసీఐకి అమ్మారు. ఇప్పుడు గ్రామాల్లోకి వెళ్తే పత్తి పండించే ప్రతి మూడిండ్లకు ఓ ఇంట్లో నిల్వలున్నాయి. ప్రతియేటా జనవరి నాటికి పత్తి లేకుండా అమ్ముకునే రైతులు ఈఏడాది మాత్రం ఏప్రిల్ వస్తున్నా పిడికెడు కూడా అమ్మని వారున్నారు.


2022-23లో సోమవారం వరకు 6,53,595 క్వింటాళ్లు మాత్రమే విక్రయించారు. రోజుల తరబడి నిల్వ ఉంచడంతో తూకం తగ్గుతుందని రైతులు వాపోతున్నారు. ప్రస్తుత మార్కెట్లో గరిష్ఠ ధర రూ.7వేల వరకు లభిస్తోంది. ప్రయివేటు వ్యాపారులు నాణ్యత పేరుతో రూ.5 నుంచి రూ.6వేల లోపే ధర పెడుతున్నారు. ఈ పరిస్థితుల్లోనైనా రైతులను ఆదుకోవాలనే ఆలోచన కేంద్రం చేయట్లేదు.

తూకం తగ్గుతుంది.. ధర లేదు..

మొత్తం ఐదు ఎకరాల్లో పత్తి వేసిన. మొదట్లో కొన్నిరోజులు ధర బాగుంది. ఇంకా పెరుగుద్దని అనడంతో అప్పుడు అమ్మలే. ఐదునెలల నుంచి అమ్ముదామని చూస్తున్నా. ధర పెరగట్లేదు. రోజురోజుకు పత్తి తూకం తగ్గుతోంది. బేరగాళ్లు వచ్చి అమ్మమంటున్నరు కానీ రూ.6వేల లోపే అడుగుతున్నరు. సీసీఐ నన్ను దింపి కొంటరంటే అదీ వచ్చేటట్టు లేదు.

- కొండవీది ఏసు, పమ్మి, ముదిగొండ మండలం

వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర



ప్రయివేటు ట్రేడర్లకు దీటుగా పత్తి సంస్థ మార్కెట్లో ఉంటే రైతులకు మేలు జరుగుతుంది. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టాలనే కుట్రలో భాగంగానే కేంద్రం ఇలా వ్యవహరిస్తోంది. వ్యవసాయ చట్టాలను తెచ్చి ఆ కాంక్ష నెరవేర్చుకోవాలనుకుంది. కానీ రైతుల పోరాట ఫలితంగా అది నెరవేరక పోవడంతో వ్యవసాయానికి ఊతం ఇచ్చే సంస్థలు, పథకాలను కేంద్రం నిర్వీర్యం చేసి రైతులను లోబర్చుకోవాలని చూస్తోంది. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) జనచైతన్య యాత్రలు నిర్వహిస్తోంది.

- పోతినేని సుదర్శన్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు

బిజినెస్



భారత ఐటీ పరిశ్రమపై విదేశీ బ్యాంక్‌ల ప్రభావం

ముంబయి : విదేశీ బ్యాంక్‌లు ఒక్కొక్కటిగా దివాళా తీయడం లేదా వాటి ఆర్థిక పరిస్థితి తీవ్ర ఒత్తిడిలోకి జారుకోవడంతో ఆ ప్రభావం భారత ఐటీ పరిశ్రమపై పడొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. నాస్కామ్ గణంకాల ప్రకారం.. భారత ఐటీ పరిశ్రమకు బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగం అతిపెద్ద ఖాతాదారుగా ఉంది. 2022-23లో ఈ విభాగం నుంచే 41 శాతం రెవెన్యూ సమకూరింది. ప్రస్తుత పరిణామాలు ఐటీ పరిశ్రమ ఆదాయాన్ని దెబ్బతీయడంతో పాటుగా.. ఆయా కంపెనీలు విదేశీ బ్యాంక్‌ల్లో పెట్టిన పెట్టుబడులు ఐటీ పరిశ్రమను ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్నాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నలాజీస్, ఎంఫాసిస్, ఎల్‌టిఐమైండ్‌ట్రీ తదితర భారత ఐటీ కంపెనీలు కొన్ని అనిశ్చిత్తిలోని గ్లోబల్ బ్యాంక్‌లకు నిధులను అందించాయి.

సిలికాన్ వ్యాలీ బ్యాంక్, క్రెడిట్ సుస్సె, యుబిఎస్‌ల్లో టీసీఎస్ నగదు ఉంది. ఎస్‌వీబీ ఇప్పటికే దివాళా తీసినట్లు నోటీసులు ఇచ్చింది. దీంతో టీసీఎస్, ఇన్ఫోసిస్ కంపెనీల తమ మార్చి త్రైమాసికం ఫలితాల్లో ప్రొవిజన్స్ చేయాల్సి రావొచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఐటి పరిశ్రమ మధ్య, స్వల్ప కాలానికి పెను సవాలేనని పేర్కొంటున్నారు. వచ్చే త్రైమాసికంలో ఐటి కంపెనీలపై మరింత ఒత్తిడి ఉండొచ్చని ఎఐఐఆర్ సీఈఓ పరీక్ జైన్ పేర్కొన్నారు. అమెరికాలో ఇటీవల చోటు చేసుకున్న సిలికాన్ వ్యాలీ బ్యాంక్ (ఎస్‌వీబీ) సంక్షోభం ప్రపంచ వ్యాప్తంగా దిగ్గజ బ్యాంక్‌లను, ఐటీ కంపెనీలను కలవరానికి గురి చేస్తున్న విషయం తెలిసిందే.

20 ఏండ్లలో 31వేల పైలెట్లు అవసరం

న్యూఢిల్లీ: వచ్చే 20 ఏళ్లలో భారత్‌కు 31,000 మంది పైలెట్లు అవసరం అవుతారని అమెరికా విమానయాన తయారీ కంపెనీ బోయింగ్ అంచనా వేసింది. ఎయిర్‌క్రాఫ్ట్‌లకు భారీగా ఆర్డర్లు పెరుగుతున్నాయని బోయింగ్ ఇండియా ప్రెసిడెంట్ సలీల్ గుప్టే పేర్కొన్నారు. మంగళవారం ఆయన సీఐఐ కార్యక్రమంలో మాట్లాడుతూ.. భారత విమానయాన రంగం వేగంగా పెరుగుతుందన్నారు. 20 ఏళ్లలో ఈ పరిశ్రమకు 26వేల మెకానిక్‌లు అవసరం కావొచ్చన్నారు. గత నెలలో ఎయిరిండియా పలు కంపెనీలకు 470 విమానాలకు ఆర్డర్ ఇచ్చింది.

మాంద్యంలోనూ ప్రీమియం ఫోన్లకు డిమాండ్

- సామ్‌సంగ్ హెడ్ వెల్లడి



గుర్గావ్ : ఆర్థిక మాంద్యంలోనూ ప్రీమియం ఫోన్లకు డిమాండ్ పెరుగుతోందని సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ మొబైల్ ఎక్స్‌పీరియన్స్ బిజినెస్ హెడ్ టిఎం రోహ్ పేర్కొన్నారు. మందగమనంలోనూ భారత్‌లో ప్రీమియం స్మార్ట్‌ఫోన్ మార్కెట్ వృద్ధి చెందుతుందన్నారు.

5జి స్మార్ట్‌ఫోన్లకు పెరుగుతున్న ఆదరణ వృద్ధికి దారితీస్తుందన్నారు. 2023లో 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 60 శాతానికి పైగా, ప్రీమియం స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 30 శాతం పైనా వృద్ధిని చవి చూడనుందని అంచనా వేశారు. దేశంలో 24 గంటల్లోనే ప్రీమియం గెలాక్సీ ఎస్23 సిరీస్ కోసం 1.40 లక్షల బుకింగ్స్ వచ్చాయన్నారు. ఇది గతేడాది గెలాక్సీ ఎస్22 సిరీస్ కొరకు అందిపుచ్చుకున్న ప్రీ బుకింగ్స్ కన్నా రెండింతలు ఎక్కువన్నారు. 2026 నాటికి దేశంలో స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు 100 కోట్లకు చేరుకోవచ్చన్నారు.

దుర్వాసనరహిత మార్టిన్ స్మార్ట్ ఆవిష్కరణ

హైదరాబాద్ : నివాసాల్లో ఉపయోగించే కీటకనాశిని ఉత్పత్తుల సంస్థ రెకిట్ తన బ్రాండ్ మార్టిన్‌లో కొత్తగా దుర్వాసనరహిత మార్టిన్ స్మార్ట్‌ను ఆవిష్కరించినట్టు ప్రకటించింది. దోమల వల్ల ఏటా మలేరియా, డెంగీ వంటి వ్యాధుల కేసుల సంఖ్య పెరుగుతోందని రెకిట్ హైజీన్ దక్షిణాసియా రీజినల్ మార్కెటింగ్ డైరెక్టర్ సౌరభ్ జైన్ తెలిపారు. దోమల నివారణకు మార్టిన్ స్మార్ట్ మెరుగ్గా పని చేస్తుందన్నారు. దీన్ని గురుగావ్‌లోని మార్టిన్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ ల్యాబ్‌లో పరీక్షించామన్నారు. శాస్త్రీయంగా నిరూపించబడిందన్నారు. 2030 నాటికి దేశాన్ని మలేరియారహితంగా చేయాలనే తమ లక్ష్యానికి మరో అడుగు దగ్గర పడిందన్నారు.

కియా నుంచి కొత్తతరం వాహనాలు

హైదరాబాద్: కియా ఇండియా కొత్తగా బీఎస్6 ఫేస్2 నిబంధనలతో నూతన వాహనాలను ఆవిష్కరించినట్టు ప్రకటించింది. సెల్టోస్, సోనెట్, కరెన్స్ వాహనాల్లో అదనపు ఫీచర్లతో పాటుగా బిఎస్6 ఫేస్2 సాంకేతికను అందుబాటులోకి తెచ్చినట్టు పేర్కొంది. నూతన ఆర్‌డిఈ అనుకూల వాహనాల ధరలను రూ.7.79 లక్షల నుంచి రూ.10.89 లక్షలుగా నిర్ణయించింది. 2025 నాటికి భారత్‌లో విద్యుత్ వాహనాలకు ప్రధాన కేంద్రంగా మారనుందని.. తాము కూడా ఇవి6 కార్లను తీసుకురానున్నామని కియా ఇండియా ఎండీ, సీఈఓ టయి జిన్ పార్క్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రస్తుతం ఆర్‌డిఈ నిబంధనలతో వాహనాలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు.

బీసీ జనగణన చెయ్యరేం?

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్, జూలూరుపాడులో జరిగిన బహిరంగసభల్లో మాట్లాడారు. అక్కడ నుంచి ఖమ్మంజిల్లా ఏన్కూరు, తల్లాడ మండల కేంద్రాలకు యాత్ర చేరుకుంది. అక్కడ జరిగిన బహిరంగసభల్లో కూడా తమ్మినేని మాట్లాడారు. బీసీ కులంలో పుట్టి, చాయ్ అమ్మి ప్రధానమంత్రి అయ్యాననీ, హిందువులకు ప్రతినిధి అని చెప్పుకుంటున్న నరేంద్రమోడీ, అదే హిందువుల్లో మెజారిటీ ప్రజలుగా ఉన్న బీసీల కోసం ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. బీసీ జనగణన జరిగితే జనాభా దామాషా ప్రకారం తమకు రావల్సిన ప్రయోజనాల కోసం ఎక్కడ నిలదీస్తారో అనే భయం బీజేపీని వెంటాడుతుందని అన్నారు. ఉపాధిహామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించాలని తాము డిమాండ్ చేస్తుంటే, గ్రామీణంలో ఈ పథకానికి నిధుల్లో కోత విధించారని తెలిపారు. మనువాద, బ్రాహ్మణవాద, మతోన్మాద బీజేపీని ప్రజలు తిరస్కరించాలనీ, మరోసారి ఆపార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే దేశం ఛిన్నాభిన్నం అవుతుందని హెచ్చరించారు. ఎల్‌ఐసీ, రైల్వే వంటి ప్రభుత్వరంగ సంస్థల్ని అమ్మేస్తున్నారన్నారు. భూపోరాటంలో గుడిసెలు వేసుకున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఇండ్ల పట్టాలు ఇవ్వాలనీ, ఇండ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రం వారికి రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్థిక నేరగాడు గౌతం అదానీ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయడానికి కేంద్రానికి ఉన్న ఇబ్బందులు ఏంటని అడిగారు. ఉత్తరాదిలో బీజేపీ బలహీనపడుతున్న విషయం గ్రహించి, ఇప్పుడు దక్షిణాదిపై ఆపార్టీ దృష్టి పెట్టిందనీ, దానికోసం ప్రజల్ని కులమతాల పేరుతో విభజించి, పాలించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నదని చెప్పారు. బీజేపీని నడిపిస్తున్న ఆర్ఎస్ఎస్ పేరులో సేవ ఉందేతప్ప, ఏనాడూ ఆ సంస్థ ప్రజలకు చేసిందేమీలేదన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటీష్‌వారి తొత్తులుగా వారు పనిచేశారంటూ పలు ఉదాహరణలు చెప్పారు. బీజేపీ ఒకే దేశం...ఒకే కులం అని ఎందుకు అనట్లేదని నిలదీశారు. మనుధర్మశాస్త్రాన్ని తాము అమలు చేయబోమని ఆపార్టీ నేతలు ధైర్యంగా చెప్తే, తల్లాడలో తెల్లారే మనుధర్మశాస్త్ర ప్రతులను దహనం చేసే కార్యక్రమం నిర్వహిస్తామనీ, బీజేపీ నేతలకు దానిలో పాల్గొనే ధైర్యం ఉందా...అని సవాలు విసిరారు. అలాంటి పని బీజేపీ నేతలు చేస్తే, ఆర్ఎస్ఎస్ వారిని అణచివేస్తుందనీ, దాని మూలాలు అక్కడే ఉన్నాయని స్పష్టం చేశారు.

పరిహారం ఇవ్వండి

అకాలవర్షాలతో పంటలు నష్టపోయిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.20వేలు నష్టపరిహారం ఇవ్వాలని తమ్మినేని డిమాండ్ చేశారు. వడగళ్ల వానతో రాష్ట్రంలో పంటలకు తీవ్రంగా నష్టం జరిగిందనీ, 'చర్ల'లో మిర్చిరైతులు అధికంగా నష్టపోయారన్నారు. పంటనష్టం అంచనా వేయాలనీ, కేంద్ర ప్రభుత్వం కూడా నిధులు ఇవ్వాలని కోరారు.

విచారణ జరపండి

టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీపై సక్రమంగా సమగ్ర విచారణ జరపాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. విచారణలో దోషులు ఎవరో తేలితే ఆ విషయం ప్రజలకు వెల్లడించాలని చెప్పారు.

సంఘీభావం

సీపీఐ(ఎం) జనచైతన్యయాత్రకు అడుగడుగునా ప్రజల నుంచి స్వాగతం లభించింది. పాల్వంచలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తోపాటు ఆపార్టీ నేతలు యాత్ర బృందాన్ని కలిసి సంఘీభావం తెలిపారు. తమ్మినేని వీరభద్రంతో కూనంనేని మాట్లాడారు. అలాగే పలు ప్రాంతాల్లో కాంగ్రెస్, టీఆర్ఎస్ స్థానిక నాయకులు యాత్రకు సంఘీభావం తెలిపారు. తల్లాడలో జరిగిన బహిరంగ సభలో స్థానిక శాసనసభ్యుడు సండ్ర వెంకట వీరయ్య ,సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,పాలడుగు భాస్కర్ పాల్గొని మాట్లాడారు.

ప్రగతిశీల ముఖ్యమంత్రుల వేదిక !

న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), తృణమూల్ కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కలిసి బీజేపీయేతర, కాంగ్రెస్సేతర కూటమిని ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. బీజేపీయేతర, కాంగ్రెస్సేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో భారత ప్రగతిశీల ముఖ్యమంత్రుల వేదిక (గ్రూప్ 8) ఏర్పాటుకు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తెలంగాణ (కె చంద్రశేఖరరావు), తమిళనాడు (ఎంకె స్టాలిన్), కేరళ (పినరయి విజయన్), జార్ఖండ్ (హేమంత్ సోరేన్), పంజాబ్ (భగవంత్ సింగ్ మన్) తదితరులకు ఆయన ఇటీవల ఒక లేఖ కూడా రాసినట్టు తెలిసింది. 'మనమంతా కలిసి ప్రగతిశీల ముఖ్యమంత్రుల వేదిక (గ్రూప్ 8)గా కూటమి కడదాం' అని ఆయన లేఖలో ప్రతిపాదించినట్టు సమాచారం. అయితే ఇదే అంశంపై చర్చలు జరిపేందుకు ఢిల్లీలో విందుకు రావాల్సిందిగా ఇదివరకే కేజ్రీవాల్ పలువురు ముఖ్యమంత్రులను ఆహ్వానించారు. అయితే ఆ కార్యక్రమం కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు మళ్లీ గ్రూప్ 8 వేదికను ఆయన తెరపైకి తీసుకురావడం విశేషం. కాగా సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్న తీరుపై గ్రూప్ 8 తొలి చర్యగా ఒక ఉమ్మడి పిటిషన్ దాఖలు చేయాలని కూడా కేజ్రీవాల్ తాజా లేఖలో ప్రతిపాదించినట్టు సమాచారం. అయితే కేజ్రీవాల్ తాజా ప్రతిపాదనలకు సంబంధిత పక్షాలన్నీ అంగీకరించాయా లేదా అన్నది స్పష్టత లేదు. కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై ఉమ్మడి ఫిర్యాదు ఇవ్వడానికి టీఎంసీ, బీఆర్ఎస్, ఆప్ ఇప్పటికే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. సుప్రీంకోర్టు లేదా ఢిల్లీ హైకోర్టులో ఈ ఉమ్మడి పిటిషన్ దాఖలు చేసే వీలుందని ఆప్ సీనియర్ నేత ఒకరు తెలిపారు.

భారత్‌లో గత ముప్పై ఏండ్లలో ఎన్నడూలేనంతగా అడవుల నరికివేత



ఇంటర్నెట్‌డెస్క్ : ప్రపంచవ్యాప్తంగా అటవీ నిర్మూలన దేశాల్లో భారత్ రెండో స్థానంలో నిలిచింది. బ్రెజిల్ మొదటి స్థానంలో ఉంటే... భారత్ తరువాతి స్థానంలో నిలిచినట్టు తాజాగా యుటిలిటి బిడ్డర్ అనే నివేదిక వెల్లడించింది. భారత్‌లో గత 30 ఏండ్లలో ఎన్నడూలేనంతగా అడవుల నరికివేత పెరిగిందని ఈ నివేదిక తెలిపింది. 1990-2000 మధ్యకాలంలో భారత్‌లో 384,000 హెక్టార్ల అడవులను కోల్పోగా.. దానికంటే రెట్టింపుగా 2015-2020 మధ్యకాలంలో 668,400 హెక్టార్ల అడవీ నిర్మూలన జరిగినట్టు ఈ నివేదిక పేర్కొంది. ఇక 2015-2020 మధ్య ఐదేండ్ల కాలంలో బ్రెజిల్ 2,559,100 హెక్టార్ల అడవుల్ని కోల్పోయినట్టు బిడ్డర్ నివేదిక తెలిపింది.కాగా, భారత్ మాత్రమే కాకుండా అటవీ నిర్మూలన దేశాల్లో జాంబియా కూడా నిలిచింది. 1990-2020 మధ్యకాలంలో 36,250 హెక్టార్ల అడవులను కోల్పోయిన జాంబియా 2015- 2020 మధ్యకాలంలో 18,710 హెక్టార్ల అటవీ నిర్మూలన జరిగింది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండవ దేశంగా భారత్ ఉంది. నివాసితుల పెరుగుదలతో భారత్‌లో అడవులను కోల్పోవలసి వచ్చిందని ఈ నివేదిక పేర్కొంది.

పది గంటలు..15 ప్రశ్నలు

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్సీ కవిత విజ్ఞప్తితో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమా భరత్‌ను ఈడీ కార్యాలయానికి అధికారాలు పిలిపించారు. ఆయన ఆథరైజేషన్ కోసం సంతకాలు తీసుకున్నారు. అనంతరం ఈడీ కార్యాలయం నుంచి బయటకు వచ్చిన కవిత అందరికీ అభివాదం చేస్తూ నేరుగా సీఎం కేసీఆర్ నివాసానికి వెళ్లారు.

ఈడీ స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించడం దురదృష్టకరం

ఈడీ స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాలకనుగుణంగా వ్యవహరించడం దురదష్టకరమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ మేరకు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేంద్రకు కవిత లేఖ రాశారు. "దర్యాప్తు సంస్థ చర్యలు దుర్వినియోగంగా ఉన్నప్పటికీ తదుపరి విచారణల్లో సహకరించడానికి మీరు కోరిన విధంగా గతంలో వినియోగించిన ఫోన్లు అన్నీ అందిస్తున్నాను. నా హక్కులకు భంగం కలిగిస్తున్నా ఎలాంటి పక్షపాతం లేకుండా అందజేస్తున్నా. అయితే మహిళ ఫోను స్వాధీనం చేసుకోవడం గోప్యత హక్కుకు భంగం కలిగించినట్లు కాదా?. 2022 నవంబరులో పలువురు నిందితుల విచారణలో ఫోన్లు ధ్వంసం అయ్యాయని స్టేట్‌మెంట్ ఇచ్చారని, దీన్ని నాకు కూడా ఆపాదిస్తూ చేసిన అసంబద్ధ ఆరోపణలు ప్రశ్నలించాలనుకుంటున్నా. నాకు సమన్లు జారీ చేయకుండా, నన్ను ప్రశ్నించకుండా దర్యాప్తు సంస్థ ఈ విధమైన ఆరోపణలు ఎలా చేస్తుంది? తొలిసారిగా 2022 మార్చిలో విచారణ నిమిత్తం నాకు సమన్లు జారీ చేశారు. గతేడాది నవంబరులోనే ఫోన్లు ధ్వంసం చేశానని ఆరోపించడం దురుద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేయడం కాదా? అంతేకాకుండా ఉద్దేశపూర్వకంగా వాస్తవాలకు విరుద్ధంగా లీకులు ఇవ్వడం వల్ల రాజకీయ ప్రత్యర్థులు నన్ను నిందిస్తున్నారు. తద్వారా నా ప్రతిష్టకు తీవ్ర భంగం కలగడంతోపాటు నా పరువు, పార్టీ ప్రతిష్టను ప్రజల్లో తగ్గించే యత్నం జరిగింది. నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలన్న విధిని తొక్కిపెట్టి ఈడి వంటి ఉన్నతమైన దర్యాప్తు సంస్థ స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించడం దురదృష్టకరం. దీంతో నాపై వ్యతిరేక అభిప్రాయాలు సృష్టించడానికి దర్యాప్తు సంస్థ చేస్తున్న యత్నాలు తిప్పికొట్టడానికి ఫోన్లు అన్నీ ఇస్తున్నా" అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖలో పేర్కొన్నారు.

సిసోడియా బెయిల్‌పై విచారణ 24కి వాయిదా

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణం కేసులో ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు మరోసారి నిరాశ ఎదురైంది. బెయిలుపై వాదనలు విన్న ప్రత్యేక కోర్టు సీబీఐని లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను మార్చి 24కి వాయిదా వేసింది. సిసోడియా కస్టడీని ఇప్పటికే రెండుసార్లు సీబీఐ కోర్టు పొడిగించింది. సిసోడియా బెయిలు అభ్యర్థనపై ఢిల్లీ కోర్టు మంగళవారంనాడు విచారణ చేపట్టింది. మద్యం కేసులో సీబీఐ విచారణకు సిసోడియా సహకరిస్తున్నారని, సీబీఐ సోదాల్లో ఆయనకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు సీబీఐకి లభ్యం కాలేదని సిసోడియా తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. ఆయన కస్టోడియల్ ఇంటరేగేషన్‌కు ఇంకా పొడిగింపు అవసరం లేదనీ, విచారణ నుంచి ఆయన ఎక్కడకీ తప్పించుకుపోవడం లేదని వాదించారు. సిసోడియా లంచం తీసుకున్నారడానికి ఎలాంటి డాక్యుమెంటరీ ఆధారాలు లేవని, ఎక్సైజ్ పాలసీలో మార్పులు చేయడం సాధారణ ప్రక్రియలో భాగమేనని అన్నారు. ఎక్సైజ్ పాలసీలో మార్పుల వ్యవహారం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, ఫైనాన్స్ సెక్రెటరీకి దృష్టికి కూడా వెళ్లిందని చెప్పారు. సిసోడియా భార్యకు ఆరోగ్యం బాగోలేకపోవడమే కాకుండా ఆయన కుమారుడు విదేశాల్లో చదువుతున్నారని, దీంతో ఆమెను చూసుకునేందుకు ఎవరూ లేరని చెప్పారు. దీనిపై సీబీఐ తన వాదన వినిపిస్తూ సిసోడియాను విడుదల చేస్తే ఆయన సాక్ష్యాలను ప్రభావితం చేయడంతో పాటు, వాటిని ధ్వంసం చేసే అవకాశం ఖచ్చితంగా ఉందని తెలిపింది. 60 రోజుల్లోగా దర్యాప్తు సంస్థ చార్జిషీటు దాఖలు చేయాల్సి ఉంటుందని, సిసోడియా బయటకు వస్తే విచారణ విషయంలో రాజీపడాల్సి వస్తుందని పేర్కొంది. సిసోడియా తరచు ఫోన్లు మార్చడం అమాయకమైన చర్య ఏమీ కాదని, సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకే అలా చేశారని సీబీఐ వాదించింది.

హర్ష మందర్ ఎన్‌జీఓపై సీబీఐ విచారణ

- కేంద్రం ఆదేశం



న్యూఢిల్లీ: ప్రముఖ రచయిత, కాలమిస్ట్, కార్యకర్త హర్ష్ మందర్ నడుపుతున్న ఎన్‌జీఓపై కేంద్రం మంగళవారం సీబీఐ విచారణకు ఆదేశించింది. హర్ష మందర్‌కు చెందిన ఎన్‌జీఓ 'అమన్ బిరాదారి' విదేశీ నిధుల నిబంధనలను ఉల్లంఘించిందని కేంద్రం ఆరోపించింది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం కింద రిజిస్టర్ చేయకుండా అమన్ బిరాదారి సంస్థ విదేశీ సంస్థలైన ఆక్స్‌ఫామ్, యాక్షన్ ఎయిడ్ నుంచి రూ.2 కోట్ల విలువైన విరాళాలను పొందినట్టు కేంద్రం ఆరోపించింది. 2002 గుజరాత్ మారణహోమం అనంతరం స్థాపించిన ఈ సంస్థ మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నది. దీంతో ఈ సంస్థపై హోం మంత్రి అమిత్‌షా విచారణకు ఆదేశించినట్టు తెలుస్తున్నది.

మాందర్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న 'సెంటర్ ఫర్ ఈక్విటీ స్టడీస్' సంస్థ మత మార్పిడి వంటి అక్రమ కార్యకలాపాల కోసం భారీగా నిధులు సేకరిస్తున్నదని కేంద్రం ఆరోపించింది. గతంలో మనీలాండరింగ్ ఆరోపణల కింద హర్ష ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణను కూడా ఎదుర్కొన్నారు. 2021 సెప్టెంబర్‌లో ఈడీ ఢిల్లీలోని వసంత్‌కుంజ్ ప్రాంతంలోని ఆయన నివాసం, కార్యాలయంతోపాటు అమన్ బిరాదారీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఉమీద్ అనే చైల్డ్ కేర్ సంస్థపైనా దాడులు చేపట్టింది.

31న 12 మందికి తెలుగు వర్సిటీ ప్రతిభా పురస్కారాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏటా వివిధ రంగాల్లో విశేషమైన కృషిచేసిన 12 మంది ప్రముఖులను ప్రతిభా పురస్కారాలతో సత్కరిస్తున్నది. ఈనెల 31న మధ్యాహ్నం మూడు గంటలకు హైదరాబాద్‌లోని తమ వర్సిటీలో నిర్వహించే ప్రత్యేక ఉత్సవంలో ఈ పురస్కారాలు ప్రదానం చేస్తామని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ భట్టు రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ వై రామకృష్ణారావు (కవిత), డాక్టర్ లింగంపల్లి రామచంద్ర (విమర్శ), సాజిద్ బిన్ అమర్ (చిత్రలేఖనం), ఎంవి రమణారెడ్డి (శిల్పం), డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి (నృత్యం), ధూళిపాళ శ్రీనివాస్ (సంగీతం), దామెర్ల సాయిబాబ (పత్రికారంగం), బబ్బెళ్లపాటి శ్రీగోపాలకృష్ణసాయి (నాటకం), కిన్నెర బ్రహ్మయ్య (జానపద కళారంగం), డాక్టర్ చిర్రావూరి శివరామకృష్ణశర్మ (అవధానం), డాక్టర్ బండ సరోజన (ఉత్తమ రచయిత్రి), విహారి (నవల/కథ) పురస్కారాలకు ఎంపికయ్యారని వివరించారు. ఒక్కొక్కరికీ రూ. 20,116 నగదు అందజేసి సత్కరిస్తామని తెలిపారు.



తెలంగాణ ఆడబిడ్డపై ప్రతాపమా? : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

న్యూఢిల్లీ : తెలంగాణ ఆడబిడ్డ కవితపై ప్రతాపం చూపిస్తారా? కక్షసాధింపు చర్యలకు పాల్పడతారా? అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణంలో ఎమ్మెల్సీ కవిత సెల్‌ఫోన్లను ధ్వంసం చేశారని గతంలో చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంతేగాక ఈడీ విచారణలో భాగంగా మంగళవారం గతంలో ఉపయోగించిన 10 సెల్‌ఫోన్లను ఎమ్మెల్సీ కవిత ఈడీ అధికారులకు సమర్పించినందున... కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కవితకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం నాడిక్కడ తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గొప్ప గొప్ప మాటలు చెప్పే కిషన్‌రెడ్డి... ఏ ఆధారాలు లేకుండా ఊహించుకొని అబద్ధాలతో ఒక మహిళ ప్రతిష్టను దిగజార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవకాశం ఇచ్చారు కదా అని ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే తెలంగాణ ప్రజలు సహించరన్న విషయాన్ని కిషన్‌రెడ్డి గుర్తుంచుకోవాలని మంత్రి హితవు పలికారు.

తెలంగాణ ఆడబిడ్డ కవితపై తమ ప్రతాపం చూపిస్తున్నారని, కక్ష సాధింపునకు పాల్పడుతున్నారని విమర్శించారు. దేశంలో లక్షల కోట్లు ప్రజాధనాన్ని దోచుకొని విదేశాలకు పారిపోయిన అవినీతిపరులను కేంద్ర ప్రభుత్వం ఎందుకు పట్టుకోవట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక లక్షల కోట్లు కొల్లగొట్టిన వారిని వదిలిపెట్టి, ఉల్లిగడ్డపై పొట్టు మాదిరి లాంటి రూ.100 కోట్ల స్కామ్ అనే పేరుతో లేని అధారాలను సృష్టించి కవితను వేధిస్తూ అప్రతిష్టపాలు చేయాలని ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. అనవసర వ్యాఖ్యలు చేస్తూ పైశాచికానందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంటల పాటు విచారణ చేస్తూ సాక్షాలను తారుమారు చేసే ప్రయత్నం జరుగుతోందని మంత్రి ఆరోపించారు. అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని కేంద్రంలోని బీజేపీ గుర్తుంచుకోవాలనీ, ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారని మండిపడ్డారు. అసలు జరగని కుంభకోణం గురించి ఒక ఆడపిల్లను ఏడిపిస్తే, వేధిస్తే తగిన శాస్తి జరుగుతుందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎంపీలు వెంకటేష్ నేత, బడుగు లింగయ్య యాదవ్, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వరరెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్ గుప్తా, న్యాయవాది, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమా భరత్ పాల్గొన్నారు.

అంతర్జాతీయస్థాయిలో ప్రతిభ చాటేందుకు సహకరిస్తాం

- క్రీడా శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటేందుకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని రాష్ట్ర క్రీడా శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీఆర్‌కేఆర్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 25 మీటర్ల గన్ షూటింగ్‌లో జాతీయ స్థాయిలో రాపిడ్ ఈవెంట్, స్టాడర్డ్ ఈవెంట్‌లో వెండి పతకం సాధించిన కె తనిష్కను, ఖేలో ఇండియా తరపున ఢిల్లీలో పాల్గొని షార్ట్ గన్ స్కేట్‌లో ఏషియన్ వెండి పతకం సాధించిన రష్మీ రాథోడ్‌ను ఆయన శాలువాతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొని పతకాలను సాధించడం పట్ల ఆయన క్రీడాకారులను అభినందించారు.

పంట నష్టంపై కేంద్రం సహాయం సున్న

బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎంత ఇచ్చారో ఆత్మవిమర్శ చేసుకోవాలి

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1.11 లక్షల ఎకరాల్లో పంట నష్టం:పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీలో మంత్రి ఎర్రబెల్లి
- రాష్ట్రంలో మొదటిసారిగా పంటనష్టపరిహారం చెక్కుల పంపిణీ





నవతెలంగాణ-నర్సంపేట

పంట నష్టంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏమాత్రం సహాయం చేయడం లేదని, రైతులను ఆదుకోవడంలో సీఎం కేసీఆర్ ఘనుడని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం వరంగల్‌లోని ఆయన క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన 2022 పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ ప్రక్రియను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా గతేడాది నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వడం నర్సంపేట నియోజకవర్గం నుంచే ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు. ఆపదలో ఉన్న రైతులకు భరోసానివ్వడంలో తెలంగాణ ప్రభుత్వం ముందు వరుసలో ఉందన్నారు. గతేడాది ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వడగండ్ల వానకు రైతులు తీవ్రంగా నష్టపోయారని, దాన్ని అంచనాలను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నివేదించినా.. ఇప్పటివరకు నయా పైసా సహాయం చేసిందిలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాదీ వడగండ్ల వర్షాలు కురిసి పంటలు దెబ్బతిని రైతులు భారీగా నష్టాన్ని చవిచూశారని ఆందోళన వ్యక్తం చేశారు. 1,11,235 ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ప్రాథమిక అంచనాలు వేశారని తెలిపారు. దాదాపు 71వేల మంది రైతులు నష్టపోయారని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో అధికంగా పంటలు దెబ్బతిన్నాయన్నారు. ఇంతటి నష్టాన్ని ఎవరూ పూడ్చలేరని, ప్రభుత్వ నిబంధనల మేరకు నష్టపరిహారం అందిస్తుందని తెలిపారు. నష్ట పరిహారంపై కాంగ్రెస్, బీజేపీలు రాజకీయాలు చేస్తున్నాయని, సమీప ఛత్తీస్‌గడ్‌లో కాంగ్రెస్, కర్నాటకలో బీజేపీ ప్రభుత్వాలు రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదని గుర్తించాలన్నారు. ముందుగా అక్కడ పరిహారం చెల్లించి మాట్లాడాలని హితవు పలికారు. గతేడాది జరిగిన నష్టంపై ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నుంచి జిల్లాలో రూ.13.86 కోట్ల నష్టపరిహారం విడుదలైందని, 15 రోజుల్లోపు 17 వేల మంది రైతులకు చెక్కులను అందజేయనున్నారని తెలిపారు.

వరి, మిర్చి, పత్తి పంటలపై హెక్టార్‌కు రూ.13,500, మొక్కజొన్నకు రూ.8,333 పరిహారం అందిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే అడిగిన వెంటనే నర్సంపేటకు రోడ్లు, వివిధ అభివృద్ధి పనులకు రూ.200 కోట్లు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జెడ్పీ వైఎస్ చైర్మెన్ ఆకుల శ్రీనివాస్, ఓడీసీఎంఎస్ చైర్మెన్ గుగులోత్ రామస్వామి నాయక్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాల్, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు, ఏడీఏ అవినాష్ వర్మ, ఉద్యానవన డివిజన్ అధికారి జ్యోతి, ఎంపీపీ, జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మెన్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉగాది శుభాకాంక్షలు: టీడీపీ అధ్యక్షులు కాసాని

నవతెలంగాణ - హైదరాబాద్

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. శోభకృత్ నామ సంవత్సరంలో తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో ఉగాది పండుగను జరుపుకోవాలన్నారు. ఉగాది పండుగ నేపథ్యంలో బుధవారం ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో పంచాంగశ్రవణం జరుగుతుందని అన్నారు. పార్టీ శ్రేణులంతా హాజరు కావాలని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జనరిక్ మందులను ప్రచారంలోకి తీసుకురావాలి

- ఫార్మా కంపెనీల దోపిడీని అరికట్టాలి
- ఎస్‌వీకే ఇన్‌చార్జి ఎస్.వినయకుమార్



నవతెలంగాణ - భువనగిరి

మార్కెట్‌లో ఫార్మా కంపెనీల దోపిడీ విచ్చలవిడిగా పెరిగిందని, జనరిక్ మందుల వాడకంపై ప్రభుత్వం ప్రచారం చేపట్టాలని హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఇన్‌చార్జి ఎస్.వినయకుమార్ అన్నారు. మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో జనరిక్ మెడిసిన్‌పై ట్రస్ట్ అధ్యక్షులు గూడూరు అంజిరెడ్డి అధ్యక్షతన అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వినయకుమార్ మాట్లాడారు. ఫార్మా కంపెనీలు మందుల వ్యాపారం పేరుతో యథేచ్ఛగా దోపిడీ కొనసాగిస్తున్నాయన్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఫార్మా కంపెనీలకు స్వేచ్ఛనివ్వడంతో విచ్చలవిడి ధరలతో ఒక మాఫియా లాగా మందుల అమ్మకం జరుగుతోందన్నారు. జనరిక్ మందులు కూడా ఇతర మందుల్లాగే పనిచేస్తున్నాయని, వీటి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. వాటిని ప్రచారంలో పెట్టడంలో ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఫార్మా కంపెనీల దోపిడీని అరికట్టి జనరిక్ మందుల ప్రచారాన్ని.. వాటి ప్రత్యేకతలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎండి.జహంగీర్, ట్రస్టు సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సంగు నరేందర్, గద్దె నర్సింహ, ఎదునూరి మల్లేశం, దయ్యాల నర్సింహ, ఎం.ఎ.ఇక్బాల్, గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మేడారం గోవింద రాజుల పూజారి దారుణ హత్య

నవతెలంగాణ- తాడ్వాయి


(ఫైల్)

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ప్రముఖ పుణ్య క్షేత్రంలో విషాదం చోటుచేసుకుంది. మేడారం గోవింద రాజుల పూజారి దబ్బకట్ల రవి(45) సోమవారం సా యంత్రం దారుణ హత్యకు గుర య్యారు. ఈ ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాయి గ్రామానికి చెందిన దబ్బకట్ల రవి మేడారం అమ్మాయిని వివాహం చేసుకొని 20 ఏండ్లుగా ఇక్కడే నివసిస్తూ గోవింద రాజుల ఆలయ పూజారిగా కొనసాగుతున్నారు. కాగా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అయన్ని అతి కిరాతకంగా బండరాళ్లతో మోది(గుద్ది) హత్య చేసారు. పూజారి హత్యతో స్వగ్రామం కొండాయి, మేడారం గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ విషయాన్ని స్థానికులు పోలీసులకు తెలపడంతో స్థానిక ఎస్ఐ వెంకటేశ్వరరావు, పస్రా సీఐ శంకర్, పోలీసులు, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ పోలీసు బృందాలు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అకాల వర్షానికి కరెంట్ లేకపోవడంతో సీసీ కెమెరాలు కూడా పనిచేయలేదని స్థానికులు తెలిపారు.

ఇంటర్ పరీక్షలకు 15,720 మంది గైర్హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షల్లో భాగంగా మంగళవారం మ్యాథమెటిక్స్ పేపర్-2ఏ, బాటనీ పేపర్-2, పొలిటికల్ సైన్స్ పేపర్-2 సబ్జెక్టులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు రాశారని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు 4,44,384 మంది దరఖాస్తు చేసుకున్నారనీ, వారిలో 4,28,664 (96.5 శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని వివరించారు. 15,720 (3.5 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. బి సెట్ ప్రశ్నాపత్రాన్ని ఎంపిక చేశామని వివరించారు. నల్లగొండ, మెదక్, వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వరంగల్, హైదరాబాద్ జిల్లాల్లో ఇంటర్ బోర్డు పరిశీలకులు పర్యటించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారని తెలిపారు. నల్లగొండలో ఇద్దరు, వనపర్తిలో ఒకరు ఒకరు చొప్పున ముగ్గురిపై మాల్‌ప్రాక్టీస్ కింద కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు.

ఆయుర్వేద వైద్యం ఆరోగ్యానికి ఎంతో మేలు

- వనమూలికా వైద్యసేవలు ప్రశంసనీయం
- హోంమంత్రి మహమూద్ అలీ

నవతెలంగాణ - హైదరాబాద్

ఆయుర్వేద డాక్టర్ జమాల్‌ఖాన్ ఔషధ వనమూలికల వైద్య సేవలను రాష్ట్ర హోంశాఖా మంత్రి మహ్మద్ మహమూద్ అలీ ప్రశంసిం చారు. మంగళవారం డాక్టర్ జమాల్ ఖాన్‌ను హైదరా బాద్‌లోని తన నివాసానికి ఆహ్వానించారు. ఆయన వైద్య సేవలను కొని యాడుతూ శాలువా కప్పి ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా డాక్టర్‌తో హోం మంత్రి మాట్లాడుతూ వనమూ లిక వైద్యం ఎంతో విశిష్టతతో కూడుకున్నదన్నారు. పురాతన కాలం నుంచి మానవాళికి ఉపయోగపడే ఆయుర్వేద వైద్య విధానం గూర్చి ప్రజలకు అవగా హన కలిగించాలని అభిప్రాయ పడ్డారు. గ్లోబల్ వార్మింగ్ రోజు రోజుకు వాతావరణం వేడెక్కి భూమిపై జీవరాశి మనుగడకే సవాల్‌గా మారిందన్నారు. మనిషి స్వార్థానికి అడవులను విచక్షణారహితంగా నరికి వేయడంతో ఎంతో విలువైన ఔషధ మొక్కలు అంతరించి పోతున్నాయని చెప్పారు. మానవ మనుగడకు అవసరమయ్యే వనమూలికా ఔషధ మొక్క లు నాటి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి భావితరాలకు ప్రాణ వాయు వును అందించాలన్నారు. ఇందుకు డాక్టర్ జామాల్‌ఖాన్ స్పందిస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో వనమూలికల కొరత ఎక్కువగా ఉంటున్నదని అన్నారు. తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ విష సర్పాల బారినపడి మత్యువుకు చేరువవుతున్న దశలో వేలాది మందిని పాము కాటు బాధి తులను ఉచితంగా మందులను అందించారని చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ మాజీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మానే రామకష్ణ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ కష్ర అనిల్‌రెడ్డి. ఎస్కే షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.



మొరంచ వాగులో రైతు గల్లంతు

నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని వెంచరామి శివారు మొరంచ వాగులో మంగళవారం ఓ రైతు గల్లంతయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంచరామి గ్రామానికి చెందిన ఒద్దారపు మొగిలయ్య, తోట లక్ష్మయ్య, తోట లక్ష్మణ్ వాగు అవతల ఉన్న పొలాలకు వెళ్లారు. ఈ క్రమంలో వాగు దాటుతుండగా ప్రమాదవశాత్తు మొగిలయ్య నీట మునిగాడు. తోటి రైతులు అతన్ని కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. నీటి ఉధృతికి కొట్టుకుపోయాడు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. వాగులో గాలింపు చర్యలు చేపట్టారు. అయినా మొగిలయ్య ఆచూకీ లభించలేదు. గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి.

విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కరస్పాండెంట్

- తల్లిదండ్రుల ఆందోళన
- నిందితునికి రిమాండ్



నవతెలంగాణ - భువనగిరిరూరల్

విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువుకు విపరీతపు బుద్ధి పుట్టింది.. ఓ కరస్పాండెంట్ ప్రత్యేక తరగతుల పేరిట విద్యార్థినులను పాఠశాలకు రప్పించి వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురిచేశాడు. అతన్ని కఠినంగా శిక్షించాలని తల్లిదండ్రులు పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. ఈ ఘటన మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో వెలుగు చూసింది. విద్యార్థినులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూలు కరస్పాండెంట్ రఘువెంకట సురేష్‌కుమార్ ఆదివారం ప్రత్యేక తరగతుల పేరుతో 10వ తరగతి విద్యార్థినులను పాఠశాలకు రమ్మన్నాడు. ఒక్కో విద్యార్థిని తన ఛాంబర్‌కు పిలుపించుకొని అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ విషయాన్ని ఒక విద్యార్థిని తల్లిదండ్రులకు చెప్పింది. దాంతో వారు పాఠశాలకు వచ్చి కరస్పాండెంట్‌ను నిలదీశారు. పాఠశాల ఎదుట పెద్దఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాసంఘాల నాయకులు ధర్నాకు దిగారు. పలువురు విద్యార్థినులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కరస్పాండెంట్ తమ పట్ల ప్రవర్తించిన తీరును వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. డ్రెస్ ఇలా వేసుకోవాలి, అలా వేసుకోవాలి అంటూ విద్యార్థినుల మీద చేతులు వేస్తూ అసభ్యంగా ప్రవర్తించాడని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సైదులు, డీసీపీ, ఏసీపీలు పాఠశాల వద్దకు చేరుకొని విద్యార్థినుల నుంచి వివరాలు సేకరించారు. నిందితున్ని అరెస్టు చేసి ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు.

కొల్లాపూర్ బెనిషాన్‌పై 'వైరస్'



- పడిపోయిన మామిడి దిగుబడి.. కౌలు రైతుల్లో దిగులు
- సాగులో నష్టపోతున్న రైతులు
- ఆర్థిక సహాయం అందక రైతన్న విలవిల

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మామిడి చెట్లను ఈసారి వైరస్ కప్పేసింది. పూత, పింద లేక చెట్లు వడలిపోయాయి. ఉన్న కాయలకూ తెగులే కనిపిస్తోంది. ఈ సాగులో ఉన్న కౌలు రైతన్న కూనరిల్లుతున్నాడు. పత్తి మొదలుకొని వేరుశనగ, కందుల దాకా కౌలు రైతులు వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు. మామిడి సాగులో ఎకరాకు 150,000 చెల్లిస్తుంటే మిగతా పంటలకు 20 వేలు కౌలు చెల్లిస్తున్నారు. కొల్లాపూర్ బెనిశాన్ దేశంలోనే పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. ఈ ఏడాది మామిడి సాగుకు వైరస్ ప్రభావంతోపాటు అతి ఉష్ణోగ్రతల వల్ల పూత కాత లేదు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రధానంగా మామిడి తోటలు కొల్లాపూర్, కల్వకుర్తి, పెద్దకొత్తపల్లి, వీపనగండ్ల, చిన్నంబావి, పెంట్లవెల్లి, మండల పరిధిలో అధికంగా ఉన్నాయి. 20వేల మంది కౌలు రైతులున్నారు. వీరి మామిడితోపాటు బత్తాయి, జామ పంటలు సైతం సాగు చేశారు. అత్యధికంగా వీపనగండ్ల మండల పరిధిలో మామిడి తోటలు ఉన్నాయి. చలికాలం ప్రారంభ దశలో ఉష్ణోగ్రతలు తగ్గకపోవడం వల్ల మామిడి పూతపై భారీ దెబ్బ తగిలింది. వచ్చిన పూత వైరస్ ప్రభావం చేత నేలరాలింది. ఆకులు సైతం నల్లగా మారిపోతున్నాయి. వీపనగండ్ల మండల పరిధిలో మాసం వెంకటయ్యకు ఆరు ఎకరాల్లో బేనిషాన్ మామిడి తోట. గత ఏడాది బాగా దిగుబడి వచ్చింది. ఈసారి దిగుబడి 90 శాతం తగ్గింది. మరో రైతు మాసయ్య మామిడి తోటదీ ఇదే పరిస్థితి. గత ఏడాది ఐదు లక్షలు వచ్చాయని, ఈసారి ఐదు వేలు అయినా వచ్చే అవకాశాలు లేవని రైతులు తెలిపారు. కల్వకోలు లక్ష్మయ్యకు మామిడి తోట ఉంది. సీజన్లో పూత రాలిపోయింది. కాతా నిలువలేదు. ఇప్పుడు ఆకు సైతం నల్లగా మారిపోతుందన్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 70 వేల ఎకరాల్లో మామిడి తోటలున్నాయి. ఇందులో 55 వేల ఎకరాలు దిగుబడి ఇస్తుండగా.. మరో 25 వేల ఎకరాలు కాత దశలో ఉన్నాయి. మామిడి తోటలను 20 వేల కుటుంబాలు కౌలు తీసుకొని జీవిస్తున్నాయి. ఎకరాకు లక్షన్నరకు పైగా కౌలు చెల్లించారు. ఇప్పుడు కౌలు తీరే దారి లేక అప్పులు చెల్లించలేక రోడ్డున పడ్డారు. మిగతా పంటల మాదిరిగా కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం వచ్చే పరిస్థితులు లేవు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మామిడి సాగులో నష్టపోయిన కౌలు రైతులకు ఆర్థిక సహాయం అందించాలని ప్రజాసంఘాల నేతలు కోరారు.

కౌలు రైతులను ఆదుకోవాలి

ఈసారి వాతావరణం అనుకూలించకపోవడం వల్ల మామిడి పూత రాలి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎకరాకు లక్షన్నరకు పైగా పెట్టుబడి పెట్టగా.. కౌలు రైతులకు ఈ ఏడాది 5 వేలు రావడం లేదు. మిగతా పంటల మాదిరిగా కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని పరిశీలించి అంచనాలు తయారు చేసి పరిహారం అందించాలి.

- బాల్ రెడ్డి- రైతు సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు

కేంద్రం వల్లే తెలంగాణ యువతకు గడ్డుకాలం

- గవర్నర్ వ్యాఖ్యలపై మంత్రి సత్యవతి బహిరంగ లేఖ



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ యువత త్యాగాల వల్లనే తెలంగాణ వచ్చిందని, కానీ ప్రస్తుతం తెలంగాణ యువత గడ్డుకాలం ఎదుర్కొంటుందని, త్వరలో మంచి రోజులు వస్తాయని రాష్ట్ర గవర్నర్ తమిళిసై అన్న వ్యాఖ్యలపై గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మండిపడ్డారు. మంగళవారం హన్మకొండలోని హరిత హోటల్‌లో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మేయర్ గుండు సుధారాణితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గవర్నర్ వ్యాఖ్యలపై బహిరంగ లేఖ విడుదల చేశారు. ఉన్నతమైన పదవిలో ఉన్న గవర్నర్‌పై గిరిజన బిడ్డగా తనకు గౌరవం ఉండేదని, కానీ రోజురోజుకు తన గౌరవాన్ని దిగదార్చుకుంటున్నారన్నారు. గవర్నర్‌లా కాకుండా కేంద్ర ప్రభుత్వ ఏజెంట్‌గా మాట్లాడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ యువత రాష్ట్ర ప్రభుత్వం వల్ల గడ్డు కాలం ఎదుర్కోవడం లేదని, కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే యువత తీవ్ర నిరాశ నిస్పృహల మధ్య ఉన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ప్రతేడాది 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన హామీని తుంగలో తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ కనీసం ఒక్క రోజైనా రాష్ట్రానికి రావాల్సిన నిధుల పైన విభజన హామీలపైన కేంద్రాన్ని అడిగారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లక్ష ప్రభుత్వ ఉద్యోగాల హామీని దాటి 2,30,000 పైగా ఉద్యోగాలను భర్తీ చేసామని తెలిపారు. అలాగే, తెలంగాణకు దక్కాల్సిన విద్యా సంస్థల విషయంలోనూ తీరని అన్యాయం చేస్తున్నారని, రాష్ట్రానికి ఒక నవోదయ పాఠశాల గాని మెడికల్ కాలేజీగాని ఇవ్వలేదని ఆరోపించారు. విభజన చట్టం హామీలైన గిరిజన యూనివర్సిటీ, బయ్యారంలో ఉక్కు కర్మాగారం, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కూడా ఇవ్వకుండా తెలంగాణ యువతను మోసం చేసిందని అన్నారు. యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉన్నత విద్యాసంస్థలను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో తీసుకొచ్చిన యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ బిల్లును కూడా తొక్కిపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. సమావేశంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ కుడా చైర్మెన్ మర్రి యాదవరెడ్డి, జెడ్పీటీసీ పెద్ది స్వప్న తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం

- నష్టాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం :రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్



నవతెలంగాణ-చొప్పదండి

రెండు, మూడ్రోజులుగా కురుస్తున్న వడగండ్ల వానతో పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతునూ ఆదుకుంటామని, ఎవరూ అధైర్య పడొద్దని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పలి వినోద్‌కు మార్ అన్నారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని చొప్పదండి మండలం మంగళపల్లె, రామడుగు మండలం వెంకట్రావుపల్లి, రామచంద్రపూర్, దత్తోజిపేట, లక్ష్మీపూర్ గ్రామాల్లో దెబ్బతిన్న వరి, మొక్కజొన్న, కర్బూజ, ఇతర పంటలను కలెక్టర్ ఆర్వి కర్ణన్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, అధికారులతో కలిసి మంగళవారం ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. జిల్లాలో వడగండ్ల వాన పడటంతో పెద్దఎత్తున నష్టం వాటిల్లిందన్నారు. దాదాపు 21 వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునే దిశగా చర్యలు వేగవంతం చేస్తునట్టు చెప్పారు. పంట నష్టం నివేదికను తక్షణమే సిద్ధం చేసి అందజేయాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించామన్నారు. నివేదిక అందిన వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ప్రభుత్వం తరపున ప్రతి రైతునూ ఆదుకుంటామని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ భరోసా కల్పించారు. వారి వెంట జడ్పీ సీఈవో ప్రియాంక, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాసిరెడ్డి శ్రీధర్, తహసీల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో స్వరూప, ఎంపీపీ చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

సంపాదకీయం

అ'న్యాయం'!

తమకు అనుకూలమైన తీర్పులిచ్చే న్యాయమూర్తులకు మాత్రం రాజ్యసభ సభ్యత్వం, గవర్నరు పదవి ఇచ్చి మోడీ ప్రభుత్వం పునరావాసం కల్పిస్తోంది. ఈ సంప్రదాయం వీరి హయాంలోనే వచ్చింది కాకపోవచ్చు కానీ, నేడు మునుపెన్నడూ లేనంతగా పెచ్చరిల్లిపోయింది. అక్కడితో ఆగకుండా సుప్రీంకోర్టు న్యాయమూర్తులనే హెచ్చరించే స్థాయికి మోడీ సర్కారు చేరుకుంది. ఈ విమర్శల్లో ఆంతర్యం న్యాయవ్యవస్థను లొంగదీసుకోవడమే. సుప్రీంకోర్టు తమకు అనుకూలంగా వ్యవహరించకపోతే సహించబోమని చెప్పడమే.



కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా... వారంత దేశద్రోహులు, జాతి వ్యతిరేకులు. ప్రస్తుతం బీజేపీ పాలనలో ఇదొక అప్రకటిత శాసనంగా మారిపోయింది. పలువురు రాజకీయ నాయకులు, హక్కుల, సామాజిక కార్యకర్తలు తదితరులపై దేశద్రోహులు అంటూ ముద్ర వేస్తున్న కమలనాథులు, ఆఖరుకు న్యాయమూర్తులను కూడా వదలడం లేదు. వారు కూడా దేశ వ్యతిరేకులేనంటూ, 'యాంటి ఇండియా గ్యాంగ్' అంటూ సాక్షాత్తు కేంద్ర న్యాయశాఖ మంత్రి, బీజేపీ నేత కిరణ్ రిజిజు వ్యాఖ్యానించారు. శనివారం ఓ జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన సదస్సులో పాల్గొన్న మంత్రి 'సామాజిక కార్యకర్తలుగా చెప్పుకొనే యాంటి ఇండియా గ్యాంగ్‌లో భాగమైన కొంతమంది జడ్జీలు న్యాయవ్యవస్థను ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పాత్ర పోషించేలా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు' అంటూ తీవ్రవ్యాఖ్యలే చేశారు. అంతే కాదు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టును ఆశ్రయించడాన్ని కూడా తప్పుపట్టారు.

మొదట సుప్రీంకోర్టు రాజ్యాంగాన్ని దారి మళ్లించిందన్నారు. ఆ తరవాత న్యాయమూర్తులు ఎన్నికలలో గెలవాల్సిన అవసరం లేదు కదా! అన్నారు. ఇప్పుడు పదవీ విరమణ చేసిన తర్వాత న్యాయమూర్తులు క్రియాశీల సామాజిక కార్యకర్తలుగా వ్యవహరిస్తే వారి విషయంలో చట్టం తనపని తాను చేసుకుపోతుంది అంటూ బెరింపులకు దిగుతున్నారు. ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపితే ప్రతిపక్ష నాయకుల మీద ప్రయోగించినట్టే సీబీఐ, ఈడీలను మాజీ న్యాయమూర్తులపై కూడా ప్రయోగించక తప్పదని చెప్పకనే చెపుతున్నారు. ఇది ప్రస్తుతం బాధ్యతలలో ఉన్న న్యాయమూర్తులకు కూడా ఓ హెచ్చరికలాంటిదే. ఈ హెచ్చరిక జారీ చేసింది న్యాయవ్యవస్థతో నిరంతరం జగడం పెట్టుకుంటున్న కేంద్ర న్యాయశాఖమంత్రి కిరణ్ రిజిజునే కావడం గమనార్హం.

ఇప్పటికే స్వతంత్ర వ్యవస్థలన్నింటినీ కబళించిన మోడీ సర్కార్, న్యాయవ్యవస్థను కూడా తమ స్వాధీనంలోకి తెచ్చుకోవాలని కృతనిశ్చయంతో ఉంది. అందుకనే న్యాయవ్యవస్థ మీద పదే పదే కిరణ్ రిజిజు ప్రతికూల వ్యాఖ్యలు చేస్తున్నారు. కొలీజియం వ్యవస్థను తప్పుపట్టిన ఆయన న్యాయమూర్తులను న్యాయమూర్తులే నియమించుకోవడం ఏమిటి అని ప్రశ్నించారు. న్యాయమూర్తులే న్యాయమూర్తులను నియమించే కొలీజియం వ్యవస్థలో ఏలిన వారి అనుయాయులు న్యాయమూర్తులయ్యే అవకాశం లేకపోవడం ప్రభుత్వాన్ని కలవర పరుస్తోంది. అధికారపార్టీ తమకు అనుకూలమైన న్యాయమూర్తులను నియమించడం అంటే న్యాయ వ్యవస్థ స్వయం ప్రతిపత్తిని, నిష్పాక్షికతను దెబ్బ తీయడమే.

ప్రభుత్వం మీద విమర్శను మోడీ పై విమర్శగా, మోడీ మీద విమర్శను దేశం మీద విమర్శగా పరిగణిస్తున్నతీరు స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. భారత న్యాయవ్యవస్థ హైజాక్‌కు గురవుతున్నదని, ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని రాహుల్ గాంధీ లేదా ఏ ఇతరులు చెప్పినా.. అది దేశ న్యాయవ్యవస్థను అణచివేసే ప్రయత్నంలో భాగమేనని రిజిజు వెల్లడించారు. అయితే, కొలీజియం, న్యాయవ్యవస్థ, జడ్జిలపై రిజిజు చేసిన వ్యాఖ్యలను ఏవిధంగా చూడాలి?


తమకు అనుకూలమైన తీర్పులిచ్చే న్యాయమూర్తులకు మాత్రం రాజ్యసభ సభ్యత్వం, గవర్నరు పదవి ఇచ్చి మోడీ ప్రభుత్వం పునరావాసం కల్పిస్తోంది. ఈ సంప్రదాయం వీరి హయాంలోనే వచ్చింది కాకపోవచ్చు కానీ, నేడు మునుపెన్నడూ లేనంతగా పెచ్చరిల్లిపోయింది. అక్కడితో ఆగకుండా సుప్రీంకోర్టు న్యాయమూర్తులనే హెచ్చరించే స్థాయికి మోడీ సర్కారు చేరుకుంది. ఈ విమర్శల్లో ఆంతర్యం న్యాయవ్యవస్థను లొంగదీసుకోవడమే. సుప్రీంకోర్టు తమకు అనుకూలంగా వ్యవహరించకపోతే సహించబోమని చెప్పడమే. అరుణ్ జైట్లీ, రవిశంకర్ ప్రసాద్ న్యాయశాఖమంత్రులుగా ఉన్నప్పుడు కూడా ఇంత బాహాటంగా దాడి జరగలేదు. ప్రభుత్వాధినేత దన్ను, ప్రోద్బలం లేకుండా కిరణ్ రిజిజు ఇలాంటి సాహసం చేయగలరా? కాస్త ఎక్కువకాలం ప్రధాన న్యాయమూర్తులుగా ఉండే అవకాశం వచ్చినవారు ప్రభుత్వానికి అడుగులకు మడుగులొత్తడం లేదు. ఇది ప్రభుత్వానికి సంకటంగా మారుతోంది. సకల రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసంచేస్తున్న మోడీ సర్కారుకు సుప్రీంకోర్టు రాజ్యాంగానికి అనుగుణంగా వ్యవహరించడం మింగుడు పడటం లేదు. ఆ అసహనమే ఇలాంటి వ్యాఖ్యలకు కారణం.

ఒకప్పుడు మధ్యాహ్నం పారిశ్రామిక ప్రాంతాలు రోడ్లనిండా కార్మికులతో కళకళలాడేవి. మొదటి షిఫ్టు అయిపోయి బయటకు వచ్చేవారు కొందరైతే... రెండవ షిఫ్టు డ్యూటీలో చేరేవారు మరికొందరు. కానీ ఇప్పడా ప్రాంతాలు మధ్యాహ్నం నిర్మానుష్యంగా, ఎడారులను తలపిస్తున్నాయి. కంపెనీలలో బందీలై కార్మికులు పనిచేస్తూనే ఉంటారు. కానీ బయటకు ఎత్తైన గోడలు, మూసివేసిన గేట్లు తప్ప ఏమీ కనిపించవు. లోపల ఏమిజరిగినా దిక్కులేదు. కార్మికశాఖ అధికారులకూ, పాలకులకూ ఇవేవీ పట్టవు.

పొట్టచేత పట్టుకుని రాష్ట్రాల సరిహద్దులు దాటి వచ్చి పనిచేస్తున్న వలస కార్మికులు తీవ్ర అభద్రతా భావంలో ఉన్నారు. ఒకవైపు యాజమాన్యాల నిర్బంధం, శ్రమదోపిడీ... మరోవైపు వీరిని తెచ్చిన ఏజెంట్లూ, స్థానిక నాయకులూ, వీరికి తోడు పోలీసుల దాడులు నిత్యకృత్యమైనాయి. రాత్రులు రోడ్ల మీద కనిపించిన వలస కార్మికులను ఐడెంటిటీ కార్డులు చూపించాలంటున్నారు. వారి దగ్గర ఏముంటుంది? అంతే... వారిని దొంగలుగా, సంఘ వ్యతిరేక శక్తులుగా అనుమానిస్తున్నారు. వేధిస్తున్నారు. వలస కార్మికుల పరిస్థితులు, బ్రోకర్ల మాయలో పడి, అరబ్బు దేశాలలో బానిస చాకిరీ చేస్తూ చితికిపోతున్న కార్మికుల పరిస్థితులను పోలి ఉన్నాయి.

నూతన పద్ధతుల్లోనే కార్మికోద్యమ నిర్మాణం సాధ్యం

పారిశ్రామిక కార్మికుల సమస్యల మీద ఫిబ్రవరి 10 నుంచి మార్చి 5వరకు సీఐటీయూ విస్తృతమైన కాంపెయిన్ నిర్వహించింది. మార్చి 6న లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించింది. రానున్న కాలంలో ఐక్య కార్మికోద్యమానికి ఇది ఆరంభం మాత్రమే! కనీస వేతనాలు, రోజుకు 7 గంటలు, వారానికి 5రోజుల పని డిమాండ్లు కేంద్ర బిందువుగా ఈ కృషి జరిగింది. కార్మికులలో మంచి ప్రభావం చూపింది. పారిశ్రామిక కార్మికులు సీఐటీయూను ఒక ఆశాజ్యోతిగా చూస్తున్నారు. ఎర్రజెండా వెలుగులో తమ భవిష్యత్తు నిర్మించుకోవచ్చునన్న ఆశలు వారిలో చిగురిస్తున్నాయి. ఇందుకు కారణం వారు అనుభవిస్తున్న సమస్యలే!



ఎస్. వీరయ్య

ఒకవైపు సీఐటీయూ ఈ కృషి చేస్తుంటే, మరోవైపు యాజమాన్యాల కొమ్ముకాస్తున్న బీజేపీ ఏజెంట్లు కొందరు తప్పుడు ఆరోపణలతో ప్రచారం ప్రారంభించారు. ప్రభుత్వం కనీస వేతనం రూ.18వేలుగా నిర్ణయించిందనీ, సీఐటీయూ మాత్రం దానిని అడ్డుకున్నదనీ, 26వేలు ఇవ్వాలనే పేరుతో 18వేలు అమలు కాకుండా చేసిందనీ దుష్ప్రచారం చేశారు. దీనిని కార్మికులు నమ్మలేదు. నిజానికి జరిగిందేమిటి? 73 షెడ్యూలు రంగాలుండగా ఐదు రంగాలకు మాత్రమే రూ.18వేలు కనీస వేతనం రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యాల ఒత్తిడితో అవికూడా గెజిట్ చేయకుండా ఆపింది. తక్షణం ఆ ఐదు జీఓలు అమలు చేయాలని సీఐటీయూ, ఇతర కార్మిక సంఘాలు కూడా కోరాయి. అదే సమయంలో కనీస వేతనం 24వేలు డిమాండు న్యాయబద్ధతను వివరించాయి. బిఎంఎస్ మినహా మిగిలిన సంఘాలన్నీ కలిసి ఐక్య పోరాటం కూడా చేసాయి. (ఫ్లోర్ లెవెల్ మినిమమ్ వేజ్) కనీస వేతనం కేవలం రూ.4,628గా నిర్ణయించిన కేంద్ర బీజేపీ పాలకులకు ఇది మింగుడు పడలేదు.


ప్రయివేటు కంపెనీలే కాదు, ప్రతిష్టాత్మకమైన సింగరేణి బొగ్గు గనులలోనూ ఇదే పరిస్థితి. ఆదర్శ యజమానిగా ఉండవల్సిన సింగరేణిలో కూడా వలస కార్మికుల శ్రమదోపిడీ యధేచ్ఛగా సాగుతున్నది. ఎనిమిది వేల మంది వలస కార్మికులు, ఓపెన్ కాస్ట్ గనులలో పని చేస్తూ కంపెనీ ఆవరణలోనే బందీలై ఉన్నారు. వారి దగ్గరికి యూనియన్ల కార్యకర్తలకు ప్రవేశం లేదు. ఎన్ని రోజులు సింగరేణి కార్మికులు సమ్మె చేసినా ఉత్పత్తి సాగేలా ఈ వలస కార్మికుల చేత చేయిస్తున్నారు.

కార్యకర్తలు, నాయకులు నిర్వహించిన సర్వేలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. కార్మికుల హృదయవిదారక పరిస్థితులు కనిపించాయి. మార్క్స్ కాలం నాటి ఇంగ్లండులో కార్మికుల స్థితిగతులను స్ఫురిస్తున్నాయి. ప్రపంచీకరణ మాయలో కార్మికుల జీవిత స్థితిగతుల కాలచక్రం 150ఏండ్లు వెనక్కి పోయినట్టు అనిపిస్తున్నది. పని పరిస్థితులు గానీ, కుటుంబ జీవితంగానీ, నివాస పరిస్థితులుగానీ చూస్తే పెట్టుబడిదారుల లాభతృష్ణ, అమానవీయ దోపిడీ స్పష్టమవుతుంది. నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దుచేసింది. కానీ, ఈ అధికారిక ప్రక్రియకు ముందే, కార్మికులకు, చట్టపరమైన హక్కులు అందనంత దూరం వెళ్ళిపోయాయి. వాటిని చట్టబద్ధం చేసింది కేంద్ర ప్రభుత్వం. మానవ జాతి చరిత్రలో జరిగినవన్నీ ఇంతే గదా! అమలులోకి వచ్చిన తర్వాత చట్టబద్ధమవుతాయి. ఇక్కడ కూడా అదే జరిగింది. సరళీకృత ఆర్థిక విధానాల ఫలితమిది.

ఒకప్పుడు మధ్యాహ్నం పారిశ్రామిక ప్రాంతాలు రోడ్లనిండా కార్మికులతో కళకళలాడేవి. మొదటి షిఫ్టు అయిపోయి బయటకు వచ్చేవారు కొందరైతే... రెండవ షిఫ్టు డ్యూటీలో చేరేవారు మరికొందరు. కానీ ఇప్పుడా ప్రాంతాలు మధ్యాహ్నం నిర్మానుష్యంగా, ఎడారులను తలపిస్తున్నాయి. కంపెనీలలో బందీలై కార్మికులు పనిచేస్తూనే ఉంటారు. కానీ బయటకు ఎత్తైన గోడలు, మూసివేసిన గేట్లు తప్ప ఏమీ కనిపించవు. లోపల ఏమిజరిగినా దిక్కులేదు. కార్మికశాఖ అధికారులకూ, పాలకులకూ ఇవేవీ పట్టవు. ఒక కంపెనీ సెక్యూరిటీ గార్డు పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో 8గంటల పనిదినం ఉన్న కొలువు కోసం పదిరోజులు తిరిగాడు. కాళ్ళు అరిగాయే తప్ప అలాంటి ఉద్యోగం దొరకలేదు. ఇది ఆయన ఒక్కడి పరిస్థితి కాదు. అన్ని కార్మికవాడలలో, మెజారిటీ కార్మికుల పరిస్థితి ఇదే. సూర్యోదయంతో కంపెనీలో అడుగుపెడితే సూర్యాస్తమయం తర్వాతనే బయటకు వచ్చేది. లోపలికి పోయేదైనా, బయటకు వచ్చేదైనా మసక చీకటిలోనే. కారవాన్ పారిశ్రామిక ప్రాంతంలో ఒక మహిళ రెండు నెలలు పనిచేసింది ఒక కంపెనీలో. ఉత్త చేతులతో బయటకు గెంటారు. చేసిన పనికి జీతం అడిగితే "నీవెప్పుడూ మా కంపెనీలో పనిచేయలేదు పొమ్మ"న్నారు. పని చేసినట్టు ఆధారం లేదు. అపాయింట్‌మెంట్ లెటర్ కాదు... కనీసం రిజిస్టరులో ఆరోజు పని చేసినట్టు పేరు కూడా లేదు. ఈ పరిస్థితి ఆ ఒక్క మహిళకే కాదు, వేలాది కాంట్రాక్టు, వలస కార్మికుల దుస్థితి ఇది. రెగ్యులర్ కార్మికులకుతోడు కొంతమంది తాత్కాలిక కార్మికులు పనిచేసేది ఒకప్పుడు. ఇప్పుడది తిరగబడింది. తాత్కాలిక కార్మికులకు తోడు కొద్దిమందిని మాత్రం పర్మినెంట్ కార్మికులుగా నియమిస్తున్నారు. వనపర్తి జిల్లాలో ఒక కంపెనీ యాజమాన్యం శ్రామిక మహిళలకు తాగునీరు కూడా ఇవ్వటం లేదు. నీళ్ళు తాగితే ఎక్కువ సార్లు మూత్ర విసర్జన కోసం బాత్‌రూమ్‌కు పోతారట. ఆ మేరకు ఉత్పత్తి సమయం వృధా అవుతుందట! లాభం తగ్గుతుందట! మరో పారిశ్రామిక యజమాని మహిళల బాత్‌రూమ్ ముందు సూపర్వైజర్‌తో పర్యవేక్షణ చేయిస్తాడట! బాత్‌రూమ్‌లో ఎక్కువసేపు ఉన్నారని తలుపు కొడతాడట. లాభం కోసం పని చేయించే పెట్టుబడిదారీ ప్రపంచంలో ఒక మానవీయ విలువలకు తావెక్కడిది? రక్తం రుచిమరిగిన క్రూర మృగానికీ, లాభం రుచిమరిగిన పెట్టుబడిదారుకూ తేడా ఏమున్నది? రోబోల యుగంలో ఉన్నామంటూనే పురుషులకు రూ.415, రోజు కూలీ ఇస్తూ, మహిళలకు రూ.350 మాత్రమే ఇస్తున్నారు. సమాన పనికి సమాన చట్టం ఇక్కడ కనిపించదు. ఆధునిక పెట్టుబడిదారు లాభార్జనకు ఫ్యూడల్ పురుషాధిక్యత తోడైంది. ఏండ్ల తరబడి అప్రెంటీసులుగా, ట్రెయినీలుగా పని చేయిస్తున్నారు. కరీంనగర్ గ్రానైట్ కార్మికులకు నెలకు ఒక్కరోజు, అమావాస్య రోజు మాత్రమే సెలవు ఉంటుంది. మల విసర్జనకు టాయిలెట్ సౌకర్యం లేదు. అనేక ప్రాంతాలలో సగానికి మించి వలస కార్మికులున్నారు. కానీ, వలస కార్మికుల రక్షణ చట్టమే ఈ దేశం గురించి వలసపోయినట్టున్నది. ఇదే కాదు... ఏ కార్మిక చట్టమూ అమలు కావటం లేదు.

వలస కార్మికులకు వసతి సౌకర్యం యాజమాన్యమే కల్పిస్తున్నది. పోచంపల్లి ప్రాంతంలో ఆ గదులలో నిద్రించలేక, వేసవిలో రోడ్డు పక్కన పడుకుంటున్నారు. పాములు, తేళ్ళ బారిన పడిన కార్మికులకు దిక్కులేదు. గదిలో పందికొక్కులు తవ్విన మట్టి కుప్పల మధ్య కూర్చొని అన్నంతింటున్న కార్మికులు వీరు. సంగారెడ్డి ప్రాంతంలో చిన్న చిన్న రేకుల షెడ్లలో ఒక్కొక్క గదిలో 6నుంచి 20 మందిని కుక్కుతున్నారు. అనేక కంపెనీలలో గేటులో పలనే కార్మికుల నివాసాలు. ఎవరూ వారిని కలిసే వీలులేదు. ఉత్తర భారత రాష్ట్రాల నుంచి, ఏజెంట్ల ద్వారా ఈ కార్మికులను సరఫరా చేస్తున్నారు. 3 లేదా 6 నెలలకో బ్యాచి మారుతుంది. ఎవరినీ ఏడాది పొడవునా పనిచేయనీయరు. మరోవైపు స్థానిక ప్రజాప్రతినిధులు, బూర్జువా పార్టీలనాయకులూ యాజమాన్యాల చంకలో చేరారు. ఎవరి భాగం వారికి యాజమాన్యాలు ముట్టజెబుతున్నాయి. స్థానికుల నుంచి ఈ కార్మికులకు అండదొరకకుండా, యూనియన్లు ఆ ఛాయలకు రాకుండా చేసే బాధ్యత వీరిది.

ఇప్పుడు పారిశ్రామిక కార్మికులను సంఘటిత పరచటం ట్రేడ్ యూనియన్ నాయకులకు సవాలుగా మారింది. వారి నివాస ప్రాంతాలలో కలిసి, గంటల తరబడి వారితో గడిపి, వారిని అర్థం చేసుకున్నప్పుడే వారిని సంఘటితం చేయటం, చైతన్య పరచటం సాధ్యపడుతుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేసి బయలుదేరి, సాయంత్రానికి ఇంటికి తిరిగి వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఈ పని సాధ్యం కాదు. విప్లవ చైతన్యంతో విప్లవ కార్మికోద్యమం నిర్మించే లక్ష్యంతో పనిచేస్తే ఇది సాధ్యం కానిదేమీ కాదు.




ప్రయివేటు కంపెనీలే కాదు, ప్రతిష్టాత్మకమైన సింగరేణి బొగ్గు గనులలోనూ ఇదే పరిస్థితి. ఆదర్శ యజమానిగా ఉండవల్సిన సింగరేణిలో కూడా వలస కార్మికుల శ్రమదోపిడీ యధేచ్ఛగా సాగుతున్నది. ఎనిమిది వేల మంది వలస కార్మికులు, ఓపెన్ కాస్ట్ గనులలో పని చేస్తూ కంపెనీ ఆవరణలోనే బందీలై ఉన్నారు. వారి దగ్గరికి యూనియన్ల కార్యకర్తలకు ప్రవేశం లేదు. ఎన్ని రోజులు సింగరేణి కార్మికులు సమ్మె చేసినా ఉత్పత్తి సాగేలా ఈ వలస కార్మికుల చేత చేయిస్తున్నారు.

పొట్టచేత పట్టుకుని రాష్ట్రాల సరిహద్దులు దాటి వచ్చి పనిచేస్తున్న వలస కార్మికులు తీవ్ర అభద్రతా భావంలో ఉన్నారు. ఒకవైపు యాజమాన్యాల నిర్బంధం, శ్రమదోపిడీ... మరోవైపు వీరిని తెచ్చిన ఏజెంట్లూ, స్థానిక నాయకులూ, వీరికి తోడు పోలీసుల దాడులు నిత్యకృత్యమైనాయి. రాత్రులు రోడ్ల మీద కనిపించిన వలస కార్మికులను ఐడెంటిటీ కార్డులు చూపించాలంటున్నారు. వారి దగ్గర ఏముంటుంది? అంతే... వారిని దొంగలుగా, సంఘ వ్యతిరేక శక్తులుగా అనుమానిస్తున్నారు. వేధిస్తున్నారు. వలస కార్మికుల పరిస్థితులు, బ్రోకర్ల మాయలో పడి, అరబ్బు దేశాలలో బానిస చాకిరీ చేస్తూ చితికిపోతున్న కార్మికుల పరిస్థితులను పోలి ఉన్నాయి.

హిందీ, ఒరియా వంటి భాషలలో కరపత్రం చూసిన ఈ కార్మికుల సంతోషానికి అవధులు లేవు. ఆపద్బాంధవులు తమదగ్గరికే వచ్చినట్టు భావిస్తున్నారు. ఎర్రజెండా నీడన చోటు కోసం ప్రయత్నిస్తున్నారు. ఈ కరపత్రం అందటంతో వారి చేతికి ఏదో గొప్ప ఆయుధం దొరికినంతగా ఊపిరి పీల్చుకుంటున్నారు. తమ స్వరాష్ట్రాలోని కార్మికులకు, ఈ రాష్ట్రంలోనే ఇతర పారిశ్రామిక ప్రాంతాలలోని తమ మిత్రులకు సెల్‌ఫోన్ ద్వారా పంపిస్తున్నారు. కానీ సంతకాల సేకరణకు చేసిన ప్రయత్నాలు అంతగా ఫలించలేదు. సంతకాలు చేసేందుకు వారికి ధైర్యం చాలటం లేదు. ఎంతో కొంత ధైర్యం చేసిన చోట సభలూ, ప్రదర్శనలలో మాత్రం పాల్గొంటున్నారు. వ్యక్తిగతంగా తమ సమస్యలు వివరిస్తున్నారు.

ఇప్పుడు పారిశ్రామిక కార్మికులను సంఘటిత పరచటం ట్రేడ్ యూనియన్ నాయకులకు సవాలుగా మారింది. వారి నివాస ప్రాంతాలలో కలిసి, గంటల తరబడి వారితో గడిపి, వారిని అర్థం చేసుకున్నప్పుడే వారిని సంఘటితం చేయటం, చైతన్య పరచటం సాధ్యపడుతుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేసి బయలుదేరి, సాయంత్రానికి ఇంటికి తిరిగి వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఈ పని సాధ్యం కాదు. విప్లవ చైతన్యంతో విప్లవ కార్మికోద్యమం నిర్మించే లక్ష్యంతో పనిచేస్తే ఇది సాధ్యం కానిదేమీ కాదు. ■



శోభకృత్ కాలానికి స్వాగతం..

కొత్త చిగుర్లు తొడుగుతోంది..
కాలమయిందని చెట్టు..
పరవశించిన ప్రకృతి మలుపు
కమ్మని కోకిల పిలుపు..
పాత కొత్తల మేలవింపుతో
"షష్టి వర్ష కాల చక్రం" మార్పును
ఆహ్వానించడమే నూతన వత్సర "ఉగాది"..
షడ్రుచుల పచ్చడి సారాన్ని ఆస్వాదిస్తూ..
మన జీవన సమ్మిళిత విశ్వాస స్ఫూర్తితో..
ఆశయ సాధనే అంతిమ లక్ష్యంగా..
నిర్భయంగా ప్రయాణాలు, ప్రయత్నాలు చేస్తాం..
అదే..జీవిత సత్యం విజయ రహస్యం..
మెరుగులకైనా, మెరుపులకైనా
"మార్పే" చక్కని మేళవింపు..
సుఖసంతోషాలకు ఏకైక నియమం..
రాత్రి ప్రశాంతంగా నిద్ర పోనియ్యని
పనులేవి పగలు చేయరాదు..
పగలు తలదించుకునే పనులను
రాత్రి తలపెట్టకూడదు..
వీటిని నిత్య జీవితంలో అమలు చేసే వారిని
కాలం కావ్య గర్భం(చరిత్ర)లో నిలుపుతుంది..
కాదంటే? కాల గర్భంలో కలుపుతుంది..
మనలోని శక్తి యుక్తులను పోగుచేసుకుని
నిన్నటి కన్నా! నేడు కొత్త తలంపుతో
నెగ్గేదాకా తగ్గేదే లేదని..
నూతన శోభకృత్ వత్సరానికి
స్వాగతం పలుకుదాం...

- మేకిరి దామోదర్,
సెల్:9573666650.

ఉక్రెయిన్ సంక్షోభం - పశ్చిమ దేశాల ఇరకాటం

ఉక్రెయిన్ సంక్షోభం ఏడాది క్రితం ప్రారంభమైనట్లు పైకి కనిపించినా పశ్చిమ దేశాల మద్దతుతో పది సంవత్సరాల క్రితం "యూరోమైదాన్" పేరుతో ఉక్రెయిన్లో అమలు జరిపిన కుట్ర దానికి నాంది పలికింది. అది అమెరికా-రష్యా ఘర్షణకు దారి తీసింది. రష్యా మీద అవసరమైతే దాడి చేసేందుకు అమెరికా రెండు విమానవాహక యుద్ధ నౌకలను రష్యా ముంగిట తెచ్చిపెట్టింది. దాంతో ఉక్రెయిన్ మీద పుతిన్ సైనిక చర్యకు దిగాడు. మరోవైపు డోనాల్డ్ ట్రంప్ ఏలుబడిలో చైనాతో వాణిజ్య పోరుతో ప్రారంభించి ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞాన పోరు అనే మరో రెండో రంగాన్ని కూడా తెరిచారు. ఈ పూర్వరంగంలో షీ జిన్‌పింగ్ మాస్కో పర్యటన నామమాత్రం కాదు అన్నది స్పష్టం.

చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ రష్యాలో పర్యటిస్తున్నారు. తుది ప్రకటన విడుదల కాకముందే ప్రపంచ మీడియాలో పరి పరి విధాల వ్యాఖ్యానాలు వెలువడుతున్నాయి. ఉక్రెయిన్ సమస్య పరిష్కారానికి 12 అంశాలతో చైనా చేసిన ప్రతిపాదన ఇప్పుడు ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారానికి పన్నెండు అంశాలతో చైనా ఒక ప్రతిపాదనను ముందుకు తెచ్చిన పూర్వరంగంలో ఆసక్తి మరింతగా పెరిగింది. అమెరికా, ఇతర నాటో కూటమి దేశాలకు ఇది మింగా కక్కలేని పరిస్థితిని ఏర్పరచింది. చైనా ప్రతిపాదనలపై చర్చించేందుకు తమకు అభ్యంతరం లేదని రష్యా స్పష్టంగా స్పందించింది. తాము కూడా వాటిని పరిగణనలోకి తీసుకుంటామని ఉక్రెయిన్ ప్రకటించింది. ఈ అంశాలపైనే ప్రధానంగా జిన్‌పింగ్-పుతిన్ మంగళవారంనాడు నాలుగున్నర గంటల పాటు చర్చలు జరిపినట్లు వార్తలు. ఇతర అంశాలపై బుధవారంనాడు కూడా కొనసాగుతాయి. మాస్కో చర్చల గురించి అమెరికా విదేశాంగశాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ మాట్లాడుతూ... ఐరాస నిబంధనల ప్రకారం ఉక్రెయిన్ సంక్షోభాన్ని నివారించాలన్న చైనా ప్రతిపాదనల్లోని ఒక అంశం మీద నిజానికి చైనా దానికి కట్టుబడితే ఇదే ప్రాతిపదిక మీద వ్లదిమిర్ జెలెన్‌స్కీ, ఉక్రెయిన్‌తో కూడా షీ జిన్‌పింగ్ మాట్లాడాలని అన్నాడు. తమ మీద జరుపుతున్న దాడికి స్వస్తి పలికేందుకు చైనా తన పలుకుబడిని ఉపయోగించగలదని, జెలెన్‌స్కీ, షీ మధ్యనేరుగా చర్చలు జరపాలని ఉక్రెయిన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒలెగ్ నికొలెంకో కోరాడు. వీలైనప్పుడు తమ దేశాన్ని సందర్శించాలని పుతిన్‌ను కోరినట్లు షీ జిన్‌పింగ్ వెల్లడించాడు.



ఎం కోటేశ్వరరావు

మరియాపూల్ ప్రాంతాన్ని పుతిన్ సందర్శించారు. ఉక్రెయిన్‌కు మరిన్ని ఆయుధాలను అందించేందుకు నాటో కూటమి పూనుకుంది. దానిలో భాగంగా గతంలో సోవియట్ నుంచి పొందిన మిగ్ 29 విమానాలను పోలాండ్, స్లోవేకియా దేశాలు ఉక్రెయిన్‌కు అందచేసి రష్యా మీదకు పురికొల్పుతున్నాయి. కిరాయి మూకల పేరుతో పోలాండ్ తన మిలిటరీని కూడా పంపినట్లు వార్తలు. ఇలాంటి వాటితో పుతిన్ సేనలు ఓటమి ఖాయమంటూ మరోవైపున ప్రచారం. చైనా బెలూన్ కూల్చివేతకు ప్రతీకారం అన్నట్లుగా అమెరికా ప్రయోగించిన ఒక నిఘా డ్రోన్లును నల్ల సముద్రంలో రష్యా విమానాలు కూల్చివేశాయి. ఫిన్లండ్ నాటోలో చేరేందుకు టర్కీ అంగీకారం తెలిపింది. ఇలా అనేక కీలక పరిణామాలు జిన్‌పింగ్ రాక ముందు జరిగాయి.

ఇరు దేశాల మధ్య స్నేహబంధం, ఇతర సంబంధాలు మరింత పటిష్టం కావించుకోవటం గురించి చివరి రోజు ఎలాగూ చెబుతారు. చైనా ముందుకు తెచ్చిన ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కార అంశాల చుట్టూ ఇప్పుడు చర్చ నడుస్తున్నది. ఈ పర్యటనతోనే అవి కొలిక్కి వచ్చే అవకాశాలు లేవు. ఇది ప్రారంభం మాత్రమే. పశ్చిమ దేశాలు నడిపే శల్యసారధ్యం ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది. ఇప్పటి వరకు జరిగిన పరిణామాల్లో ఉక్రెయిన్ తొలి రోజుల్లో చర్చలకు సిద్ధపడినా అమెరికా తన పథకాన్ని అమలు జరిపేందుకు వాటిని చెడగొట్టింది. రష్యా లేవనెత్తిన తన భద్రత అంశాలను విస్మరించటమేగాక దానిపై ఆంక్షల కత్తికట్టింది. ఇతర పశ్చిమ దేశాలు వంతపాడుతున్నాయి. పుతిన్‌తో చర్చించిన తరువాత షీ జిన్‌పింగ్ అవసరమైతే ఉక్రెయిన్ కూడా వెళతారని వార్తలు. గతేడాది డిసెంబరు 30న షీ జిన్‌పింగ్‌తో పుతిన్ జరిపిన వీడియో చర్చలలో మాస్కో రావాలని పుతిన్ ఆహ్వానించినా, కేవలం వారం రోజుల ముందే షీ టూర్ ఖరారైంది. ఫిబ్రవరి 24వ తేదీన చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ శాంతి ప్రతిపాదనలను ప్రకటించింది. షీ టూర్‌కు ముందు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు(ఐసిసి) పశ్చిమ దేశాల ప్రచారదాడి పథకంలో భాగంగానే పుతిన్ మీద అరెస్టు వారంట్ ప్రకటన చేసినట్లు కనిపిస్తోంది. కోర్టు తీర్పులకు కట్టుబడి ఉంటామని అంగీకరించిన దేశాలకే దాని నిర్ణయాలు వర్తిస్తాయి ఇతర దేశాలకు కాదు. ఇది చైనా మీద ఒత్తిడి తేవటంలో భాగంగా జరిగినట్లు చెబుతున్నారు. ఐసిసిలో అమెరికా, చైనా, రష్యా



మరికొన్ని దేశాలు భాగస్వాములు కాదు. లేని మారణాయుధాలను సాకుగా చూపి ఇరాక్ మీద దాడి చేసి దాదాపు ఆరులక్షల మంది పౌరుల ప్రాణాలను బలిగొన్న, కోట్లాది మంది జీవితాలను అతలాకుతలం గావించిన అమెరికా, దాని మిత్రదేశాల అధిపతుల మీద ఐసిసి ఇలాంటి అరెస్టు వారంట్లను జారీ చేయలేదు.

అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ప్రపంచ వ్యవస్థను కాపాడేందుకు రష్యాతో పాటు ఒక రక్షకుడిగా చైనా నిలిచేందుకు సిద్ధమని మాస్కోలో జిన్‌పింగ్ చెప్పాడు. సోమవారం రాత్రి విందుకు ముందు పుతిన్‌తో కలసి ఇష్టా గోష్టిగా విలేకర్లతో క్లుప్తంగా మాట్లాడుతూ... పుతిన్ ఆహ్వానం మేరకు మరోసారి సందర్శనకు రావటం సంతోషంగా ఉందని, ఇరుదేశాల సంబంధాలు చక్కగా, స్థిరమైన వృద్ధితో ముందుకు సాగేందుకు కొత్త ఊపు నిస్తుందని అన్నాడు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ ఉక్రెయిన్ సంక్షోభ తీవ్రత గురించి చైనా ప్రతిపాదించిన శాంతి ప్రతిపాదనలను క్షుణ్ణంగా అధ్యయనం చేశామని, వాటి గురించి చర్చించేందుకు మాకు అవకాశం వచ్చిందంటూ, చర్చలకు తాము ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నట్లు చెప్పాడు. అంతకు ముందు పీపుల్స్ డైలీ (చైనా) పత్రికలో పుతిన్ రాసిన ఒక వ్యాసంలో ఉక్రెయిన్‌లో జరుగుతున్న పరిణామాల మీద చైనా సమతుల్య వైఖరితో ఉన్నందుకు తాము కృతజ్ఞులమై ఉంటామని, దాన్ని పరిష్కరించేందుకు ఒక నిర్మాణాత్మక పాత్రను పోషించేందుకు సుముఖంగా ఉండటాన్ని ఆహ్వానిస్తున్నామన్నాడు. ఉక్రెయిన్ అంశంలో వ్యవహార జ్ఞానంతో ఉండాలని షీ జిన్‌పింగ్ కోరినట్లు రష్యా అధికార పత్రిక రూసిసక్యా గజెటాలో ప్రచురించిన ఒక ఆర్టికల్లో పేర్కొన్నారు.

ప్రపంచ వ్యవహారాల నిర్వహణలో మరింత ప్రబలమైన పాత్ర పోషించాలని చైనా కోరుకుంటోందని దాన్ని మరింత ముందుకు నెట్టేందుకు ఈ పర్యటన కలసి వచ్చిందని పశ్చిమ దేశాలు భావిస్తున్నాయి. ఉక్రెయిన్ నుంచి పుతిన్ సేనలు వైదొలగటం, స్వాధీనం చేసుకున్న ప్రాంతాల నుంచి వెళ్లిపోవటం వంటి వాటి గురించి చైనా ప్రతిపాదనల్లో స్పష్టత లేదని, అందువలన అది ముందుకు పోదని పశ్చిమ దేశాలు చిత్రిస్తున్నాయి. చైనా ప్రతిపాదనలు ప్రమాదకర పర్యవసానాలకు దారితీస్తాయని అమెరికా పత్రిక టైమ్ ధ్వజమెత్తింది. ఈ ప్రతిపాదన ద్వారా అంతర్జాతీయ రాజకీయాల్లో కేంద్ర స్థానాన్ని ఆక్రమించేందుకు ఒక ముఖ్యమైన అడుగువేసింది. చైనా భద్రతతో నేరుగా సంబంధలేని అంశాల్లో బాధ్యత తీసుకొనేందుకు, ముప్పు ఎదుర్కొనేందుకు గతంలో దూరంగా ఉండేది. ఇప్పుడు జింపింగ్ కొత్త పద్ధతుల్లో చైనా ప్రభావాన్ని చూపేందుకు పూనుకున్నారు. శాంతి ప్రతిపాదనల్లో మొక్కుబడిగా ఉక్రెయిన్ సార్వభౌమత్వం పట్ల గౌరవం ఉందని పేర్కొన్నది. పౌరుల రక్షణ, మానవతా పూర్వసాయంపై జోక్యం చేసుకోరాదని, అణ్వాయుధా లను ఉపయోగించే అవకాశాలను ఖండించటం, ప్రపంచంలో వెల్లడైన అభిప్రాయాలను అది ప్రతిబింబించినప్పటికీ ప్రధానంగా రష్యాకు సాయపడేవిధంగా ప్రతిపాదనలు ఉన్నట్లు టైమ్స్ విశ్లేకుడు ఆరోపించాడు. వాటి ప్రకారం తక్షణమే కాల్పుల విరమణ జరిగితే రష్యా జయించింది దాని దగ్గరే ఉంటుంది. తమ ప్రాంతాలను తమకు స్వచ్ఛందంగా అప్పగించాలని పుతిన్‌ను ఉక్రెయిన్ బతిమాలుకోవాల్సి ఉంటుందని టైమ్ రెచ్చగొట్టింది. నష్టపోయేందుకు ఎవరూ సిద్ధం కానందున ఈ దశలో శాంతిపథకం విజయవంతం కాదని పేర్కొన్నది. పశ్చిమ దేశాల వ్యాఖ్యాతలు ముందుకు తెచ్చిన అంశాలు వాటి పాలకవర్గాల ఆలోచనా వైఖరిని ప్రతిబింబిస్తున్నాయి. వాటిలో చైనాను బెదిరించటం కూడా ఒకటి.

కరోనా, తరువాత ఉక్రెయిన్ సంక్షోభం కారణంగా తలెత్తిన పరిస్థితి, పేద, వర్ధమాన దేశాలకు సంకటంగా మారింది. దాన్ని పరిష్కరించకుండా అడ్డుపడుతున్నది అమెరికా, పశ్చిమదేశాల కూటమే అని అవి భావిస్తున్నాయి. ధరల పెరుగుదల, ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణం, సరఫరా సంక్షోభం వంటి తీవ్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఉక్రెయిన్ వివాదాన్ని మరింత తీవ్రంగావించే, దీర్ఘకాలం కొనసాగించే ఎత్తుగడల కారణంగా రష్యా మీద విధించిన ఆంక్షలకు అవి మద్దతు పలకకపోవటంతో అమెరికా వ్యూహవేత్తలు కంగుతిన్నారు. ఇరాన్-సౌదీ మధ్య చైనా కుదిర్చిన ఒప్పందం తరువాత ఉక్రెయిన్ సంక్షోభం పరిష్కారానికి అడ్డుపడేవారి మీద వత్తిడి పెరుగుతోంది. ఇప్పుడు చైనా ముందుకు తెచ్చిన శాంతి పథకాన్ని సూత్ర ప్రాయంగా ఏ దేశమూ కాదనలేదు. ఉక్రెయిన్‌కు బాసటగా నిలిచి చర్చలకు అడ్డుపడుతున్న పశ్చిమ దేశాల మీద మరింత ఆగ్రహం వెల్లడి అవుతోంది.

తమ పెత్తనానికి ఎసరు వస్తోందని, దానికి చైనా, రష్యాలే కారణమని భావిస్తున్న అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు ఇటీవలి కాలంలో అన్ని విధాలుగా పెద్ద సవాలు విసురుతున్నాయి. ఈ నేపథ్యంలో రెండు దేశాలూ తమ సంబంధాలను మరింతగా పెంచుకోవాల్సిన అవసరాన్ని ముందుకు తెచ్చాయి. ఉక్రెయిన్ సంక్షోభం ఏడాది క్రితం ప్రారంభమైనట్లు పైకి కనిపించినా పశ్చిమ దేశాల మద్దతుతో పది సంవత్సరాల క్రితం "యూరోమైదాన్" పేరుతో ఉక్రెయిన్లో అమలు జరిపిన కుట్ర దానికి నాంది పలికింది. అది అమెరికా-రష్యా ఘర్షణకు దారి తీసింది. రష్యా మీద అవసరమైతే దాడి చేసేందుకు అమెరికా రెండు విమానవాహక యుద్ధ నౌకలను రష్యా ముంగిట తెచ్చిపెట్టింది. దాంతో ఉక్రెయిన్ మీద పుతిన్ సైనిక చర్యకు దిగాడు. మరోవైపు డోనాల్డ్ ట్రంప్ ఏలుబడిలో చైనాతో వాణిజ్య పోరుతో ప్రారంభించి ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞాన పోరు అనే మరో రెండో రంగాన్ని కూడా తెరిచారు. ఈ పూర్వరంగంలో షీ జిన్‌పింగ్ మాస్కో పర్యటన నామ మాత్రం కాదు అన్నది స్పష్టం. సెల్: 8331013288 .

పండుగల్లో మన తెలుగువారికి అతిముఖ్యమైన పండుగ ఉగాది. ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. మామిడితోరణాలూ, పచ్చిమామిడి కాయలూ, పిండివంటలతో అన్ని లోగిళ్లూ ఘుమఘుమలాడిపోతాయి. ముఖ్యంగా ఉగాది పచ్చడి కచ్చితంగా చేసుకుంటారు. ఎందుకంటే జీవితంలో కష్టాసుఖాలు కూడా ఉగాది పచ్చడి అంత సురిచికరంగా సౌకర్యవంతంగా మారి మన జీవన మనుగడకు దోహదం చేస్తాయని ఒక నమ్మిక. అయితే ఈ కాలంలో దొరికే వస్తువులతో ఉగాది పచ్చడి చేసుకుని సేవిస్తే కొన్ని రకాల వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని సైన్స్ చెబుతుంది. అయితే దీంతో పాటు బొబ్బట్లు, పూర్ణాలు, మామిడికాయ చిత్రాన్నం, కొబ్బరి లడ్డూలు వంటి ప్రత్యేమైన వంటకాలు ఉగాది రోజే చేస్తారు. ఈ శోభకృత్ ఉగాదికి కొన్ని వంటలు మీకోసం...

ఉగాది రుచులు..!!

ఉగాది పచ్చడి



కావల్సిన పదార్థాలు : వేపపువ్వు రేకులు - స్పూను, చెరుకు ముక్క - చిన్నది, కొబ్బరి ముక్క - చిన్నది, అరటిపళ్ళు - ఆరు, చింతపండు - నిమ్మకాయంత, మామిడికాయ - చిన్నది, బెల్లం - వంద గ్రాములు, పచ్చిమిర్చి - ఒకటి, ఉప్పు - చిటికెడు, ఏలకులు - రెండు, నీళ్ల - రెండు గ్లాసులు.

తయారు చేసే విధానం : ముందుగా చెరకు, కొబ్బరి, బెల్లం, పచ్చిమిర్చి, మామిడికాయలను చిన్న చిన్న ముక్కలుగా చేసుకుని విడివిడిగా పెట్టాలి. వేప పువ్వును శుభ్రపరిచి రేకల్ని మాత్రం పక్కన ఉంచుకోవాలి. ఏలకులు మెత్తగా చేసి పెట్టుకోవాలి. రెండు గ్లాసుల నీళ్ళల్లో చింతపండు బాగా పిసికి ఆ నీళ్ళను ఒక గిన్నెలోకి వడగట్టాలి. అందులో బెల్లం వేసి బాగా కలియబెట్టాలి. ఆ తర్వాత అరటిపళ్ళను బాగా ముద్ద చేసి ఆ నీళ్ళలో కలపాలి. ఎక్కడా అరటిపండు ముక్కలు ఉండకూడదు. అందులో చిటికెడు ఉప్పు, ఏలకల పొడి, చెరకు, కొబ్బరి, పచ్చి మిర్చి, మామిడి కాయ ముక్కల్ని వేసి బాగా కలపాలి. అంతే ఉగాది పచ్చడి రెడీ.

కొబ్బరి లడ్డూలు



కావాల్సిన పదార్థాలు : మిల్క్ మెయిడ్ లేదా కండెన్స్‌డ్ పాలు - కప్పు, కొబ్బరి తురుము - రెండు కప్పులు, సన్నగా తరిగిన డ్రైఫ్రూట్స్ (బాదం, జీడిపప్పు, కిస్ మిస్) - మూడు చెంచాలు, ఇలాచి పొడి - చెంచా.

తయారు చేసే విధానం : ముందుగా నాన్ స్టిక్ పాన్‌లో కొబ్బరి కోరుని రెండు నిమిషాలు పాటు వేయించుకోవాలి. ఇందులోనే కండెన్స్‌డ్ పాలు, డ్రైఫ్రూట్స్, ఇలాచి పొడి వేసి బాగా కలిపి దగ్గరకు రానివ్వాలి. ఒక పళ్లెంలోకి తీసుకుని చల్లారిన తర్వాత లడ్డుల్లాగా చుట్టుకోవాలి.

మామిడికాయ చిత్రాన్నం



కావల్సిన పదార్థాలు : అన్నం - కప్పు, తురుమిన మామిడకాయ -ఒకటి, పచ్చిమిర్చి - 10, పసుపు - చిటికెడు, పల్లీలు - అర కప్పు, కొత్తిమిర - కట్ట, తురిమిన కొబ్బరి - కప్పు, ఎండబెట్టిన మెంతి ఆకు - టీస్పూను, ఉప్పు తగినంత

తయారు చేసే విధానం : ముందుగా అన్నం వండి పక్కన పెట్టుకోవాలి. ఒక మిక్సీ జార్‌లో పచ్చి మిర్చి, ఇంగువ, పసుపు వేసి పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. ఆ తర్వాత మరో బాణాలిలో నూనె వేడి చేసి అందులో ఆవాలు, మినపప్పు, పల్లీలు వేసి 2 నుండి 3 నిమిషాలు వేయించాలి. ఇందులో మిక్సీ జార్‌లో వేసుకున్న పేస్ట్ వేసి, ఆపై కొద్దిగా కరివేపాకు వేసి రెండు నిమిషాలు వేయించండి. ఇప్పుడు తరిగిన కొత్తిమీర, మేథి పౌడర్ వేసి, అందులో ఉడికించిన అన్నం, తురిమిన పచ్చి మామిడి తురుమును వేసి బాగా కలపండి. మామిడికాయ పుల్లగా ఉంటే అందులో టీస్పూన్ చక్కెరను కూడా కల పొచ్చు. ఇందులో తురిమిన కొబ్బరి, ఉప్పు వేసి అన్ని పదార్థాలను బాగా వేయించాలి.

పూర్ణం బూరెలు

కావలసిన పదార్థాలు : శనగపప్పు - పావు కిలో, బెల్లం - 200 గ్రా, యాలకుల పొడి - చిటికెడు, నెయ్యి - నాలుగు స్పూన్లు.

పూతపిండికి : మినపప్పు - గ్లాసు, బియ్యంపిండి - రెండు గ్లాసులు, ఉప్పు- చిటికెడు, నూనె - వేయించడానికి సరిపడా.

తయారు చేసే విధానం : మినపప్పు రెండు గంటలు పాటు నానబెట్టుకుని మెత్తగా రుబ్బుకుని తడిపిన బియ్యం పిండిలో వేసి తగినంత ఉప్పు కలిపి ఒక గంట నాననివ్వాలి. శనగపప్పు కుక్కర్లో పప్పులా ఉడికించుకోవాలి. నీరు లేకుండా వడకట్టాలి.అందులో బెల్లం తరిగి కలపాలి. అదే పాన్‌లో కొద్దిగా నెయ్యి వేసి పై మిశ్రమం వేసి వేయించి ఉడికించాలి. నీరు ఇగిరిన తర్వాత మిశ్రమం ఓ గిన్నెలో వేసి చల్లార్చాలి. ఆ తర్వాత చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. ఈ ఉండలను రెడీగా ఉన్న పిండిలో ముంచి కాగిన నూనెలో వేసి దోరగా బంగారు రంగు వచ్చేవరకు వేయించి తీసుకోవాలి.



బొబ్బట్లు



కావలసిన పదార్థాలు : మైదా - అరకిలో, శనగపప్పు - పావుకిలో, బెల్లం - పావు కిలో, యాలకుల పొడి - చిటికెడు, నెయ్యి - సరిపడా.

తయారు చేసే విధానం : మైదాపిండి జల్లించి పెట్టుకోవాలి. ఆ పిండిలో సరిపడా నీరుపోసి ముద్దగా కలిపి పక్కన పెట్టుకోవాలి. ఒక పాత్రలో శనగపప్పును వేసి మెత్తగా ఉడికించుకోవాలి. పప్పు ఉడికిన తర్వాత మిగిలిన నీటిని పూర్తిగా వంపేయాలి. ఈ పప్పులో బెల్లం తురుము, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. కలిపిన తర్వాత చిన్నచిన్న ఉండలుగా చేసుకోవాలి. ఇప్పుడు మైదా పిండిని చిన్నచిన్న ఉండలుగా తీసుకోని రెడిచేసి పెట్టుకున్న శనగపప్పు ముద్దని మధ్యలోపెట్టి మళ్లీ ఉండలుగా చేసి కాస్త మందంగా చపాతిలా చేసి, పెనం మీద నెయ్యి వేసి కాల్చాలి.



పండుగ శోభ

పండుగంటేనే పచ్చని తోరణాలు, రంగురంగుల పూలతో అలంకరించిన గుమ్మాలు.. రంగవల్లికలతో తీర్చిదిద్దిన ముంగిళ్లు.. ఇలా ప్రతి ఇల్లూ ఓ సరికొత్త కళను సంతరించుకుంటుంది. అలాంటిది కొత్త సంవత్సరాది ఉగాది అంటే ఇంటి అలంకరణలో మరింత శ్రద్ధ వహిస్తుంటాం. అప్పుడే పండగ శోభ రెట్టింపవుతుంది. ఈ సంతోషం ఏడాదంతా మనతోనే ఉంటుంది. మరి ఈ ఉగాదికి ఇంటిని ఎలా ముస్తాబు చేసుకోవాలా అని ఆలోచిస్తున్నారా..?

➤ పండగైనా, శుభకార్యమైనా.. ఉదయాన్నే ఇంటి ముంగిట్లో ముచ్చటైన ముగ్గుల్ని తీర్చిదిద్దుకుంటాం. అలాగే ఉగాది రోజునా ఇంటి ముంగిట్లో రంగులు, పూలతో ముగ్గులు తీర్చిదిద్దితే ఇంటికి సగం పండగ కళ వచ్చేసినట్లే..! ఇక ముగ్గు త్వరగా వేయడానికి వీలుగా ప్రస్తుతం వివిధ డిజైన్లలో రూపొందించిన రంగోలీ స్టెన్సిల్స్ మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగించండి.

➤ ఇక పండగ రోజున ఉదయాన్నే లేచి, తలస్నానం చేసి, కొత్త బట్టలు ధరించి.. ఇంటి గుమ్మాలకు పచ్చటి మామిడాకు తోరణాలు కట్టాలి. అలాగే గుమ్మం వద్ద అరటి చెట్టు కాండాలను కూడా నిలబెట్టచ్చు. తద్వారా ఈ పచ్చటి ఆకుల్లాగే మన జీవితం ఎప్పుడూ పచ్చగా, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ధనధాన్యాలతో తులతూగుతుందని చాలామంది నమ్మకం. ఇక మామిడాకులతో పాటు పూల దండల్ని కూడా గుమ్మాలకు వేలాడదీయచ్చు. ఇక రాత్రి పూట పండగ శోభ ఉట్టిపడేలా ఫ్లోరసెంట్ లైట్లతో ఇంటి ముంగిలిని అలంకరించచ్చు.

➤ అలంకరణతో పాటు ఆహ్లాదం కోసం ఇప్పుడు చాలామంది ఇండోర్ ప్లాంట్స్‌ని పెంచుకోవడం సాధారణమయింది. అలాగే కొంతమంది బయట దొరికే ఫ్లవర్‌వాజుల్నీ ఇంట్లో అలంకరించుకుంటారు. అయితే ఈ పండగ సందర్భంగా వీటిలో ఉండే ప్లాస్టిక్ పూలను తొలగించి.. చామంతి, బంతి.. వంటి నిజమైన పూలను అమర్చుకోవచ్చు. అంతేకాదు.. బయట దొరికే బ్లష్ ఫ్లవర్స్‌నీ మధ్యమధ్యలో చేర్చుకుంటే మరింత ఆకర్షణీయంగా ఉంటుంది. ఇక ఇంటి ముంగిట ఏర్పాటు చేసే పాత్రలోనూ నీళ్ల మార్చి రంగురంగుల పూలతో అలంకరిస్తే ఇంటికొచ్చే అతిథులకు స్వాగతం పలికినట్లుగా ఉంటుంది.





వుయ్ వాంట్ జేపీసీ..

న్యూఢిల్లీ : అదానీ వ్యవహారంపై దర్యాప్తు చేసేందుకు తమకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాల్సిందేనని ప్రతిపక్షాలు నినదించాయి. మంగళవారం పార్లమెంట్‌లో మొదటి అంతస్థులో ఉన్న ఎస్బీఐ బ్రాంచ్ కార్యాలయం ఎదుట ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. "వుయ్ వాంట్ జేపీసీ" అని ప్లకార్డులు చేబూని నినాదాల హోరెత్తించారు. అదానీ-హిండెన్‌బర్గ్ వ్యవహారాన్ని జేపీసీ చేత దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. అదానీ గ్రూప్ స్టాక్ మ్యానిపులేషన్, ఆర్థిక మోసాలు వంటి అక్రమాలకు పాల్పడినట్టు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక తరువాత ఎస్బీఐ తీవ్రంగా దెబ్బతిన్నదని అన్నారు. ప్రధాని చర్చ నుంచి ఎందుకు పారిపోతున్నారని ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. "ప్రభుత్వం పార్లమెంటులో చర్చలను ఎందుకు నిలిపివేస్తోంది? సభను నిర్వహించడం, దేశ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత కాదా?" అని ప్రశ్నించారు.

కొనసాగిన ప్రతిష్టంభన

అదానీ వివాదంపై జేపీసీ దర్యాప్తు జరిపించాలని ప్రతిపక్షాలు, లండన్‌లో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని అధికార బీజేపీ సభ్యులు ఆందోళనతో పార్లమెంట్ సమావేశాలు తుడిచిపెట్టుకుపోతున్నాయి. పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిష్టంభన మంగళవారం కూడా కొనసాగింది. లోక్‌సభ ప్రారంభం కాగానే అధికార, ప్రతిపక్ష సభ్యుల ఆందోళనతో మధ్యాహ్నం రెండు గంటల వరకు సభ వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో ఆందోళన మధ్యే, కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ, కాశ్మీర్ కోసం 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ. 1.118 లక్షల కోట్ల బడ్జెట్‌కు సంబంధించిన బిల్లును ఆమోదం పొందింది. జమ్మూ కాశ్మీర్ బడ్జెట్‌ను నినాదాల మధ్య ఒక్క నిమిషంలోనే మూజువాణి ఓటుతో ఆమోదించారు. వెంటనే సభ గురువారానికి వాయిదా పడింది. రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అదానీ-హిండెన్‌బర్గ్ సమస్యపై చర్చను రాజ్యసభ ఛైర్మెన్ జగదీప్ ధన్కర్ తిరస్కరించారు. దీంతో సభలో గందరగోళం ఏర్పడింది. ఫలితంగా మధ్యాహ్నం రెండు గంటల వరకు రాజ్యసభ వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో అదే పరిస్థితి కొనసాగడంతో సభ గురువారానికి వాయిదా పడింది.


రాజ్యసభ ఛైర్మెన్ సమావేశానికి ప్రతిపక్షాలు దూరం

రాజ్యసభ ఛైర్మెన్ మంగళవారం ఉదయం 11:30 గంటలకు అన్ని పార్టీలను సమావేశానికి పిలిచారు. అయితే ఈ సమావేశానికి బీజేపీ, వైసీపీ, టీడీపీ ఎంపీలు మాత్రమే హాజరయ్యారు. ఇతర పార్టీల ఫ్లోర్ లీడర్లు హాజరు కాలేదు. కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, ఆప్, బీజేడీ, ఆర్జేడీ, సీపీఐ(ఎం), సీపీఐ, జేడీయూ, అన్నాడీఎంకే, ఎన్సీపీ, ఎస్పీ, శివసేన (ఠాక్రే), బీఆర్ఎస్, ఏజీపీ పార్టీల నాయకులు గైర్హాజరయ్యారు.

కేంద్ర మంత్రులతో మోడీ భేటీ

ప్రధాని మోడీ మంగళవారం ముఖ్యమైన కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల రెండో దశలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఉభయ సభల సమావేశాలు ప్రారంభమవడానికి ముందు ఈ భేటీ జరిగింది.

కనీస మద్దతు ధర లేకపోతే దేశ ఆహార భద్రతకు ముప్పు



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించకుంటే దేశ ఆహార భద్రత నాశనమవుతుందని ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్ హెచ్చరించారు. కనీస మద్దతు ధరకు చట్టపరమైన రక్షణ కల్పించడం రైతులకే కాకుండా దేశానికి కూడా మేలు చేస్తుందన్నారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగిన ఉమ్మడి కార్మిక రైతుల కవాతు (మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీ) సందర్భంగా మంగళవారం నాడిక్కడ ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా (పీసీఐ)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆహ్వాన సంఘ ఛైర్మెన్ ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ మాట్లాడారు. కనీస మద్దతు ధర ఇవ్వకుంటే రైతులు అన్నదాత సాగు నుంచి తప్పుకుంటారు. ఇది భారతదేశంతో పాటు కొన్ని ఆఫ్రికన్ దేశాల ఆహార భద్రతలను గణనీయంగా ప్రభావితం చేస్తోందన్నారు. లేబర్ కోడ్‌లు, వ్యవసాయ చట్టాలతో నయా ఉదారవాద విధానాలను క్రూరంగా అమలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఉపాధి హామీకి నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం విధానాలకు కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులు బాధితులయ్యారని పేర్కొన్నారు. ఆధునిక భారతదేశ నిర్మాణంలో ఈ వర్గాలే కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. దేశ లౌకికవాదాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించడంలో కార్మిక, రైతు ఉమ్మడి పోరాటం ప్రధాన పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు.

ఏఐకేఎస్ ఉపాధ్యక్షుడు హన్నన్ మొల్లామాట్లాడుతూ.. ఉత్పత్తి వర్గాలైన కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులు దోపిడీకి గురవుతున్నారని అన్నారు. దేశంలో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఎంఎస్పీ కోసం రైతులు చాలా కాలం నుంచి డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ సంఘాల ఆధ్వర్యంలో ఐదు లక్షల మంది ఢిల్లీకి చేరుకుంటారని తెలిపారు. దీనికి ముందు కోటి మందికి చేరువయ్యేలా ప్రచార కార్యక్రమాలు పూర్తి చేస్తున్నామన్నారు. నాలుగు వందల జిల్లాల్లో ఉమ్మడిగా సభలు పూర్తి చేశామన్నారు.

సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ మాట్లాడుతూ దేశంలో 93 శాతం కార్మికులు అసంఘటిత రంగంలో ఉన్నారని, వారి భద్రత ప్రశ్నార్థకంగా ఉన్నదని అన్నారు. కనీస మద్దతు ధరకు చట్టపరమైన రక్షణ కల్పించాలని, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ ప్రయివేటీకరణకు స్వస్తి పలకాలనీ, సంపన్నులపై అదనపు పన్నులు విధించాలని కోరుతూ ఈ ఆందోళన జరుగుతోందన్నారు. గత ఐదు నెలలుగా దేశవ్యాప్తంగా మోడీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రచారం చేస్తున్నామని, క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు ఈ ర్యాలీ సందేశం వెళ్తుందని తెలిపారు. ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ మాట్లాడుతూ దేశంలో 25 కోట్ల మంది దళితులు ఉన్నారని, వారిపై దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వ మద్దతుతో దాడులు జరుగుతున్నాయని అన్నారు. ఏడు శాతం మంది గిరిజనులు ఉన్నారనీ, వారికి సంబంధించిన అటవీ హక్కుల చట్టాన్ని బీజేపీ నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీకి గతంలో 4 శాతం నిధులు కేటాయిస్తే, ఇప్పుడు 1.3 శాతానికి తగ్గించారని తెలిపారు. పార్లమెంట్‌లో ఎలాంటి చర్చ లేకుండా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలిస్తుందని దుయ్యబట్టారు. ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు వన్ నేషన్, వన్ రేషన్ కార్డు తీసుకొచ్చారని విమర్శించారు.

దళితులపై దాడులు, నేరాలు..

న్యూఢిల్లీ : 2018-2021 మధ్యకాలంలో దళితులపై జరిగిన దాడులు, నేరాలకు సంబంధించి 1,89,945 కేసులు నమోదయ్యాయని మంగళవారం పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడించింది. పోలీసు, శాంతిభద్రతలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశమని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలుజేయటంపై రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్రం తరుచూ మార్గదర్శకాలు, సూచనలు జారీచేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి అజయ్ కుమార్ మిశ్రా చెప్పారు.

2018 నుంచి ఇప్పటివరకూ దళితులపై జరిగిన దాడులు, నేరాల గణాంకాల్ని తెలపాలని, దాడి ఘటనలు, కేసులను పర్యవేక్షించే యంత్రాంగమేదైనా ఉందా? అని బీఎస్పీ ఎంపీ గిరీష్ చంద్ర ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానంగా అజయ్‌కుమార్ మిశ్రా పై సమాచారాన్ని విడుదల చేశారు.

దళితులపై జరుగుతున్న నేరాలు, ఘోరాల సమాచారాన్ని ఎన్సీఆర్‌బీ విడుదల చేస్తోందన్నారు. ఇందులో పొందుపర్చిన సమాచారాన్నే ఆయన తన సమాధానంలో ప్రస్తావించారు. గత రెండేండ్లలో న్యూఢిల్లీలో ప్రజాప్రతినిధులపై జరిగిన దాడుల అంశాన్ని ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ లేవనెత్తారు. కేంద్ర సహాయమంత్రి నిత్యానందరాయ్ స్పందిస్తూ.."ప్రజాప్రతినిధులపై దాడులకు సంబంధించి ఢిల్లీ పోలీసులు నాలుగు కేసులు నమోదుచేశారు. 16మందిని అరెస్టు చేశారు. రెండు కేసుల్లో ఛార్జ్‌షీట్ దాఖలు అయ్యింది. ఇలాంటి దాడులు జరగకుండా పోలీసు అధికారులు తమ తమ ప్రాంతంలో నిఘా ఉంచాలని ఆదేశించా"మని చెప్పారు.

రైతుల పట్ల బ్యాంకులు ఉదారంగా వ్యవహరించాలి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రుణ చెల్లింపుల విషయంలో బ్యాంకులు రైతుల పట్ల ఉదారంగా వ్యవహరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనలో రాష్ట్రంలో వ్యవసాయరంగం బలోపేతమైందన్నారు. దేశంలో వ్యవసాయ ఉత్పత్తుల సగటులో రాష్ట్రం మొదటి స్థానాన్ని ఆక్రమించిందని తెలిపారు. అదే సమయంలో రాష్ట్రంలో పంటల వైవిధ్యీకరణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని వివరించారు. అందులో భాగంగా పామాయిల్ సాగును ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. ఆ రైతులకు బ్యాంకులు రుణాలు అందించాలని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల (ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో మంత్రి మాట్లాడారు. బ్యాంకులు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించి, వాటిని స్థాపించడంపై దృష్టి సారించాలని ఆదేశించారు. వాటి నుంచి ప్రజలకు ఉపాధి కలిగే అవకాశాలపై బ్యాంకులు అధ్యయనం చేయాలన్నారు. ప్రతి జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై ప్రభుత్వం ఇది వరకే దృష్టి పెట్టిందని చెప్పారు.డెయిరీ రంగాన్ని లాభసాటి వ్యాపారంగా మార్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. అందుకుగానూ బ్యాంకులు డైరీ రంగంపై అధ్యయనం చేసి ప్రణాళికాబద్ధంగా సహకరించాలని తెలిపారు. రుణాలకు సంబంధించి బ్యాంకులు కేవలం పట్టణాల్లోని ఆస్తులు, భూములనే ప్రామాణికంగా తీసుకుంటున్నాయని చెప్పారు. విదేశీ విద్యకు ఉన్న రుణ గరిష్ట పరిమితి రూ.7.5 లక్షలు ఇస్తున్నారనీ, దాన్ని పెంచాలని సూచించారు. నాణ్యమైన వేరుశనగ ఉత్పత్తులకు తెలంగాణ అనువైన ప్రాంతమని, అందులో దక్షిణ తెలంగాణ మరింత అనుకూలమని చెప్పారు. అలాంటి పరిశ్రమల ఏర్పాటుకు బ్యాంకులు ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. 2022 - 23 సంవత్సరానికి గాను వ్యవసాయ రంగానికి రుణ లక్ష్యంలో బ్యాంకులు చేరుకున్నాయనీ, ఈ రుణాల విషయంలో మరింత ఉదారంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఆర్థిక శాఖ కార్యదర్శి రొనాల్డ్‌రాస్, ఎస్ఎల్‌బీసీ అధ్యక్షులు అమిత్ జింగ్రాన్, జీఎం నాబార్డ్ డాక్టర్ వై.హరగోపాల్, ఆర్‌బీఐ డీజీఎం కేఎస్ చక్రవర్తి పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ కేసులో సిట్ దూకుడు

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు మరోసారి తనిఖీలు చేశారు. హైదరాబాద్, మహబూబ్‌నగర్, జగిత్యాలలో మూడు చోట్ల ఏకకాలంలో సోదాలు చేశారు. మంగళవారం ఉదయం హిమాయత్‌నగర్‌లోని సిట్ కార్యాలయానికి నిందితులను తీసుకొచ్చిన అధికారులు కొద్దిసేపటికే రేణుకతోపాటు ఆమె భర్త ఢాక్యానాయక్‌ను బయటకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి లంగర్‌హౌస్‌కు వెళ్లారు. ఆ తర్వాత సన్ సిటీలోని కాళీ మందిర్ సమీపంలో ఉన్న వారి స్నేహితులు, బంధువులను ప్రశ్నించారు. అంతేకాకుండా రేణుక సొంతూరు మహబూబ్‌నగర్ జిల్లా గండ్వీడ్‌కు సిట్ బృందం వెళ్లింది. అక్కడ వారి బంధువులను, స్నేహితులను ప్రశ్నించినట్టు తెలిసింది. రాజశేఖర్ సొంతూరు జగిత్యాల జిల్లా తాటిపల్లికి వెళ్లిన మరో బృందం అనుమానితులను విచారించినట్టు తెలిసింది. ముఖ్యంగా ఆర్థిక లావాదేవీలు, మనీ ట్రాన్సాక్షన్స్‌తోపాటు సన్నిహితులు, వారి బంధువులు ఎవరైనా పరీక్షలు రాశారా అనే కోణంలో ఆరా తీసినట్టు తెలిసింది. పరీక్ష రాసిన గోపాల్, నీలేష్‌కు నీలేష్ సోదరుడు రాజేంద్రనాయక్ డబ్బులు సమకూర్చిన విషయంపై ఆరా తీశారు. మేడ్చల్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కేతావత్ శ్రీనివాస్‌కు గోపాల్, నీలేష్‌కు ఎప్పటి నుంచి పరిచయం ఉందన్న కోణంలో విచారించారు. ఈ క్రమంలో పలు కీలక ఆధారాలతోపాటు మరికొన్ని ప్రశ్నాపత్రాలను సేకరించినట్టు సమాచారం. ఇదిలా ఉండగా లీకేజీ కేసులో కీలక అంశాలు బయటకు రావడంతో ఇంటెలిజెన్స్ పోలీసులు సైతం ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిసింది.



లక్ష్మణరేఖ దాటుతున్నదెవరు?

(మొదటిపేజీ తరువాయి)


సర్కార్‌కు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపణలు ఉన్నాయి. ఒక రాష్ట్రంలో ప్రధాని మోడీ, బీజేపీ ముఖ్య నాయకుల సభలు, ప్రచారాలు, ప్రకటనలు ముగిసాక అక్కడ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావటం ఆనవాయితీగా మారింది. సీఈసీ పనితీరుపై ప్రతిపక్షాలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు మార్చి 2 నాటి తీర్పు వెలువరించింది. ఇది మోడీ సర్కార్‌కు రుచించలేదు. ప్రధాని, లోక్‌సభ ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తిలతో కూడిన ఒక అత్యున్నత స్థాయి కమిటీ సిఫారసుల మేరకు కేంద్ర ఎన్నికల సంఘం సభ్యుల నియామకం జరపాలని తన తీర్పులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయటం ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను పెంచుతుందని తీర్పులో పేర్కొంది.

అత్యున్నత స్థాయి కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి ఒక సభ్యుడు మాత్రమే. ఈసీ సభ్యుల ఎంపికలో ఆయన నేరుగా పాల్గొనరు. ఎలాంటి వీటో అధికారమూ ఆయనకు లేదు. ప్రభుత్వ పాలన (కార్యనిర్వాహకం)లో జోక్యం చేసుకోవటమన్న ప్రశ్నే ఇక్కడ లేదు. ఈ తీర్పును కేంద్రం జీర్ణించుకోలేక పోతోంది. ఈ నేపథ్యంలోనే కిరణ్ రిజిజు వ్యాఖ్యలున్నాయని తెలుస్తోంది. పార్లమెంట్ వేదికగా న్యాయవ్యవస్థ పనితీరును కేంద్రం తరుచూ తప్పుబడుతోంది. కొలీజియం అమల్లో లేకుండా చేయాలని రకరకాల నివేదికలు విడుదల చేస్తోంది. న్యాయ నియామకాల సిఫారసును కొలీజియం పునరుద్ఘాటించిన తర్వాత కూడా కేంద్రం న్యాయ నియామకాలను పెండింగ్‌లో ఉంచుతోంది. తాజాగా సీఈసీ, ఇతర సభ్యుల నియామకంపైనా సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. అత్యంత బలమైన రాజకీయ నాయకుడి ముందు బానిసలా నిలబడే వ్యక్తి ఆ స్థానంలో (సీఈసీ) ఉండరాదని సంచలన తీర్పు వెలువరించింది.

ఉగాది ఉషస్సు కరువు

- సవాలక్ష సమస్యలు.. సవాళ్ల మధ్య తెలుగు సంవత్సరం ఆహ్వానం
- ఉప్పుపప్పులు.. బియ్యం, చింతపండు సహా పెరుగుతున్న నిత్యావసరాల ధరలు
- ఉన్నకాడనే సగటు వేతనజీవి ఆదాయం.. మోయలేని భారంగా ఖర్చు
- 'ధరల కారం'తో పేదింట చేదుగా షడ్రుచుల పండగ
- కొత్తదనం కనిపించని ఉగాది పండగ భోజనం





ఉగాది... మారాకు తొడుగుతున్న సరికొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టే పర్వదినంగా భావించే ఈ పండగ వేళ కొత్త ఆశలు.. కొంగొత్త ఆశయాలకు అడుగులు వేయాలని చెబుతుంటారు. ఏ రంగంలో చూసినా రూ.10వేలు దాటని సగటు వేతన జీవుల ఆదాయం ఉన్నకాడనే తిష్టవేయగా.. పెరుగుతున్న నిత్యావసరాల ధరల మోతతో రాబడి లేక.. ఖర్చేమో భారమై సవాలక్ష సమస్యలు.. సవాళ్లు సామాన్యుడి ఉగాది ఉషస్సు ఏమోగానీ.. బతుకుజీవుడా! అన్నట్టుగా మారింది. షడ్రుచుల పచ్చడిలో ధరల కారంమే పండగసంబురాన్ని దూరం చేస్తోంది. 'దిగిరాము దివి నుంచి భూవి'కి అన్నరీతిలో ఇంధన ధరలు మొదలుకుని బియ్యం, ఉప్పుపప్పులు, కూరగాయలు కండ్లు బైర్లు కమ్మిస్తున్నాయి. ఉపాధి పెరగక.. ఆదాయ మార్గాలు దొరకక.. వచ్చే కాస్తోకూస్తో రాబడితో ఉగాది పండగ భోజనమూ కండుపునిండా చేయని పరిస్థితులు నెలకొన్నాయి.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మంకమ్మ తోటకు చెందిన రాజేశ్ నగరంలోని ఓ వస్త్ర దుకాణంలో రూ.10వేల వేతనంతో పని చేస్తున్నాడు. పనిలో చేరిన కొత్తలో రూ.8వేలు ఇచ్చిన యాజమాన్యం నాలుగేండ్లకు ఇప్పుడు రూ.10వేలు ఇస్తోంది. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్న రాజేశ్ ఇంటి అద్దె, రోజువారీ ఖర్చులకే ప్రతినెలా రూ.వెయ్యి, రూ.2వేలు అప్పులు చేస్తున్నాడు. భార్య చేసే కూలి పనికి నెలకు రూ.7వేలకు మించి రావడం లేదు. ఇద్దరి ఆదాయమూ ఇంటిల్లిపాది కడుపునిండా తినేందుకు సరిపోవడం లేదు. సబ్సిడీ కింద రూ.400లకే దొరికిన వంటగ్యాస్ ఇప్పుడు రూ.1200 అయింది. లీటర్ పెట్రోల్ రూ.వందపైనకు చేరింది. బీపీటీ లాంటి సన్న బియ్యం ధరలైతే కిలో రూ.50పైనే పలుకుతోంది. చింతపండు, కారం నాలుగేండ్లలో కిలో ధర మూడింతలపైనే పెరిగింది. ఇక రోజువారీగా తినే కాయగూరల్లో ఏదేనా కిలో రూ.40తక్కువ లేదు. ఈ పరిస్థితుల్లో పిల్లల చదువులు, ఇతర పండగ ఖర్చులకు వచ్చే ఈ కుటుంబం ఆదాయమూ ఏమాత్రమూ సరిపోదు.. ప్రతిరోజూ సవాలక్ష సమస్యలు.. సవాళ్ల మధ్య బతుకుజీవుడా అన్నట్టుగా సాగుతున్న రాజేశ్ పరిస్థితియే ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాల్లో నెలకొంది.

ఏది కొందామన్నా..

మార్కెట్‌లో బియ్యం కిలో రూ.40 నుంచి రూ.60, కందిపప్పు కిలో రూ.150 నుండి రూ.200 అమ్ముతున్నారు. పామాయిల్ కిలో రూ.150కి, పంచదార కిలో రూ.50కి పెరిగింది. మినపప్పు కిలో రూ.170, గోధుమ పిండి కిలో రూ.60కి చేరుకుంది. చింతపండు సాధారణ రకం రూ.100 నుంచి రూ.120, నెంబర్‌వన్ రకం రూ.200లకు చేరింది. మంచి నూనె ధర వింటే సామాన్యులకు కండ్లు బైర్లు కమ్ముతున్నాయి. రిఫైన్డ్ ఆయిల్ కిలో రూ.180, మంచి నూనె కిలో రూ.170 నుంచి రూ.190 ధర పలుకుతోంది. ఆరేండ్లలో ఇంత అధికంగా ధరలు పెరిగిన పరిస్థితి చూడలేదని ప్రజలు చెబుతున్నారు. కూరగాయల ధరలు కూడా కిలో రూ.30 నుంచి రూ.100 వరకూ పలుకుతున్నాయి. రూ.100 పట్టుకుని మార్కెట్‌కు వెళ్తే మూడు రకాల కూరగాయలు కూడా రాని పరిస్థితి నెలకొంది.

ధరలు మండుతున్నాయి

- గర్షకుర్తి సాగర్, రాంనగర్

గతంలో ఎన్నడూ లేని విధంగా ధరలు మండుతున్నాయి. వ్యాపారస్తులు సరకుల ధరలు పెంచి వసూలు చేస్తున్నారు. ఈ విధమైన దోపిడి ఎప్పుడూ చూడలేదు. అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో తెలియడం లేదు. దాడులు చేయకుంటే సామాన్యుల జీవనం చాలా కష్టమమవుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

ఈ దోపిడీకి అంతం ఎప్పుడో

- వాసుదేవరెడ్డి, సీపీఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి

ధరల దోపిడికి అంతం ఎప్పుడో తెలియడం లేదు. బియ్యం కిలో రూ.50కి పెరగడంతో సామాన్యులు ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి వచ్చింది. ఏ సరకులు ధరలు చూద్దామన్నా అధికంగానే ఉంటున్నాయి. ఈ ధరలతో పేదలకు మరింత ఇబ్బంది అవుతుంది. అధికారులు వరుసగా దాడులు నిర్వహించి బోర్డులు పెట్టించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ధరలను నియంత్రించడంలో విఫలం చెందాయి.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుని తల్లి మృతి

పరామర్శించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, ఎమ్మెల్సీ, విప్ కౌశిక్ రెడ్డి



మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి



పార్థివదేహం దగ్గర రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్

నవతెలంగాణ-జమ్మికుంట: బీఆర్ఎస్ జమ్మికుంట అర్బన్ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్ కుమార్ తల్లి (70) రఫియా సోమవారం రాత్రి 11.30 నిమిషాలకు గుండెపోటుతో మరణించగా, మంగళవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన పల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ , జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర రావు, వైస్ చైర్మన్ స్వప్న కోటి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొన్నగంటి మల్లయ్య, పట్టణ సీఐ రామచంద్ర రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కట్కూరి యుగంధర్ రెడ్డి, కౌన్సిలర్లు పొనగంటి రామ్మూర్తి, పొన్నగంటి సారంగం, గాజుల భాస్కర్, దేశిని సదానందం, రావికంటి రాజు, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఏబూసి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ముద్రగడ నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

నర్సరీలను సక్రమంగా నిర్వహించాలి



పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మానకొండూర్: గ్రామాల్లో నిర్వహిస్తున్న నర్సరీలను సక్రమంగా నిర్వహించాలని ఆడిషనల్ డీఆర్డీవో, మండల ప్రత్యేక అధికారి బి.వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని అన్నారం, పచ్చునూరు గ్రామాలను మంగళవారం సందర్శించారు. అన్నారం గ్రామంలో కంపోస్ట్ షెడ్ నిర్వహణ, పచ్చునూరులో కంటి వెలుగు క్యాంపు, సెగ్రిగేషన్ షెడ్, స్మశాన వాటిక, నర్సరీలను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమలో భాగంగా నిర్మిస్తున్న అదనపు గదులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో నర్సరీని సక్రమంగా నిర్వహించి మొక్కల ఎదుగుదలను పర్యవేక్షించాలని సూచించారు. రోడ్డుకి ఇరువైపులా నాటిన మొక్కలకు నీరు పోసి కాపాడాలన్నారు. సెగ్రిగేషన్ షెడ్‌లో కంపోస్ట్ తయారు చేసి గ్రామంలో నాటిన మొక్కలకు వాడాలని, మిగిలిన సేంద్రియ ఎరువులు క్లాత్ బ్యాగుల్లో నింపి అవసరమైన వారికి విక్రయించి గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నీలగిరి దివ్యదర్శనరావు, పంచాయతీ కార్యదర్శులు అమృత వర్షిని, దయాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలి

సర్పంచ్ ఆడెపు రజిత



అభియాన్ పోషణ్ గర్భిణులకు సీమంతం

నవతెలంగాణ-శంకరపట్నం: శంకరపట్నం మండల పరిధిలోని చింతగుట్టలో అంగన్వాడీ సెంటర్‌లో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి గర్భిణీ స్త్రీలకు సీమంతం, చంటి పిల్లలకు అన్నప్రాసన, చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఆడెపు రజిత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల సేవలను అర్హులు వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ స్రవంతి, అంగన్వాడీ టీచర్ ఆడేపు శకుంతల, గ్రామ పంచాయతీ సెక్రటరీ, వార్డు సభ్యులు, సిబ్బంది, ఆయాలు, గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లల తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులు నాణ్యతతో ఉండాలి

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్ కుమార్



పనులను పరిశీలిస్తున్న బోయిన్‌పల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ-చొప్పదండి: చొప్పదండి పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో 33 కోట్లతో నిర్వహిస్తున్న సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులను నాణ్యతతో ఉండాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్ కుమార్ సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మంగళవారం చొప్పదండి పట్టణంలో నిర్వహిస్తున్న సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులను స్థానిక ఎమ్మెల్యే సుంకే రవిశంకర్‌తో కలిసి పరిశీలించారు. పనుల్లో నిర్లక్ష్యం జాప్యం వహించకుండా పకడ్బందీగా నిర్వహించి, త్వరతిగతిన పూర్తి చేయాలని సూచించారు. పనుల వివరాలను ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా పర్యవేక్షించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్‌కు సూచించారు. చొప్పదండి పట్టణ సుందరీకరణ లో ప్రజలంతా సహకరించి పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, నాయకులు రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్, కొత్త గంగారెడ్డి, వెంకట్ రమణా రెడ్డి, కృష్ణ, మల్లేశం పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలి

కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఊకంటి మధుకర్

నవతెలంగాణ-శంకరపట్నం: మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఊకంటి మధుకర్ ఆరోపించారు. శంకరపట్నం మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 40 వేల వరకు నష్ట పరిహారం అందించాలని, అధికారులు సమగ్ర విచారణ చేసి నివేదిక పంపించాలని అన్నారు. ఈ సమావేశంలో కొరెం రాజిరెడ్డి, కలెపెల్లి రాజయ్య, నేలవేణి బుచ్చయ్య, తుమ్మేటి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఊకంటి మధుకర్

మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



కరపత్రం ఆవిష్కరిస్తున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

నవతెలంగాణ-కరీంనగర్: బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మత సామరస్యం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని స్థానిక ముకుందలాల్ మిశ్రా భవన్‌లో జన చైతన్య యాత్ర కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ..కేంద్రంలో 9 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీజేపీ విధానాలను ఎండగడుతూ ఈనెల 17 నుంచి 29వ తేదీ వరకు జన చైతన్య యాత్రలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే ఈనెల 26న కరీంనగర్ జిల్లాకు చేరుకుంటుందన్నారు. బీజేపీ అండతో ఆదానీ, అంబానీలు దేశ ప్రజల ధనాన్ని లూటీ చేశారన్నారు. కంపెనీల డొల్లతనాన్ని, మోసాన్ని అమెరికన్ సంస్థలు బట్టబయలు చేసిన వారిపై చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం మీనవేషాలు లెక్కిస్తుందని తెలిపారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని గద్దె ఎక్కాక ఉద్యోగాలు పీకేసారన్నారు. మోడీ విధానాల మూలంగా ప్రతి ఏటా 12600 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, ఏకకాలంలో రుణమాఫీ చేయాలని, రైతాంగం కోరుతున్న కేంద్రం పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు. దళిత, గిరిజన, మహిళ, మైనార్టీ, బీసీలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని, రాజ్యాంగ యంత్రాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. చట్టబద్ధంగా రావాల్సిన హక్కుల కోసం సామాజిక తరగతులపై కేంద్ర ప్రభుత్వం దాడిని ఐక్య ఉద్యమాల ద్వారా పోరాడి తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ధ వెంకటరెడ్డి, నాయకులు కొమురయ్య, శ్రీనివాస్, మల్లయ్య, సతీష్, కొమురయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 మార్కుల వివరాలు బయట పెట్టండి

కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-కరీంనగర్: నగర మేయర్ సునీల్ రావుది రేవంత్ రెడ్డితో ఛాలెంజ్ చేసే స్థాయి కాదని, చిత్తశుద్ధి ఉంటే గ్రూప్-1 పరీక్షల మార్కుల జాబితా బహిర్గతం చేయాలని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వరుసగా నాలుగు పోటీ పరీక్షలు లీకేజి కారణంగా రద్దు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఎద్దేవా చేశారు. కొన్ని లక్షల మంది నిరుద్యోగుల ఆత్మ స్థైర్యం దెబ్బతీయడమే కాకుండా వారిని అన్ని రకాలుగా నష్టపరిచిన మీరు మీ పదవులకు రాజీనామా చేయాల్సిందేనన్నారు. రేవంత్ రెడ్డి అన్నది కేటీఆర్ పీఏ తిరుపతి గ్రామంలో వంద మంది కాదు మల్యాల మండలంలో వంద మందికి పైగా వంద మార్కులకంటే ఎక్కువ వచ్చాయని అన్నారని, గ్రూప్-1 పరీక్షల మార్కుల జాబితా బయట పెడితే మీరు రాజీనామా చేయాలా? వద్దా? తేలుతుందని పేర్కొన్నారు. కరీంనగర్ కార్పొరేషన్లో జరుగుతున్న అవినీతి కుంభకోణాలకు బాధ్యత వహించాల్సింది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఒక వైపు అకాల వర్షాలతో రైతులు నష్టపోయి ఉంటే పంట నష్ట పరిహారం గురించి మాట్లాడకుండా, ఇంకో వైపు ప్రశ్నాపత్రాల లీకేజీలతో ఆందోళనతో ఉన్న నిరుద్యోగులకు భరోసా ఇవ్వకుండా బీఆర్ఎస్ నాయకులు ఆత్మీయ సమ్మేళనాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, లింగంపల్లి బాబు, కుర్ర పోచయ్య, బాలబద్రి శంకర్, దన్న సింగ్, షబానా మహమ్మద్, పోరండ్ల రమేష్, షేక్ శేహెన్షా, మామిడి సత్యనారాయణ రెడ్డి, మెతుకు కాంతయ్య, ఇర్ఫాన్, ముక్క భాస్కర్, ముల్కల కవిత, ఎగ్గడి శారద, అష్రాఫ్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



ఆవిరైన అన్నదాత ఆశలు!

- వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలు
- నేలరాలిన మామిడి, వరి పొలాలు
- ఆందోళనలో రైతులు



భారీ గాలులు, వడగళ్లకు నేలవాలిన వరి



వడగళ్లకు నేలరాలిన వడ్లు





దెబ్బతిన్న మామిడి తోట,

నవతెలంగాణ-గంగాధర :

వడగళ్ల వర్షం అన్నదాత ఆశలను దెబ్బ తీశాయి. మరో రెండు మాసాలు గడిస్తే పంట చేతికొస్తుందని ఆశపడ్డ రైతులకు నిరాశే మిగిల్చింది. వడగళ్ల వర్షం సృష్టించిన బీభత్సానికి వరి పొలాలు నేలవాలగా, మామిడి తోటలు దెబ్బతిని అన్నదాత కోలుకోలేని దుస్థితికి చేరి ఆందోళన చెందుతున్నారు. గంగాధర మండలంలో ఆది, మంగళవారాల్లో కురిసిన వడగళ్ల వానతో కాయలు నేలరాలి మామిడి తోటలకు భారీ నష్టం వాటిల్లగా, వరి పొలాలు, ఆరుతడి పంటలు పెద్ద మొత్తంలో దెబ్బతిన్నాయి. మండలంలోని గర్శకుర్తి, కురిక్యాల, ఆచంపల్లి, మల్లాపూర్, కాసారం, తాడిజెర్రి, ఉప్పర మల్యాల, రంగారావు పల్లి, కురిక్యాల, మధురానగర్, గంగాధర, బూర్గుపల్లి, ర్యాలపల్లి, లక్ష్మీదేవిపల్లి, నాగిరెడ్డిపూర్, కాచిరెడ్డిపల్లి, వెంకటాయ పల్లి, మంగపేట, సర్వారెడ్డి పల్లి, గట్టుభూత్కూర్, కొండన్నపల్లి, న్యాలకొండన్నపల్లి గ్రామాల్లో విరివిగా పెంపకం చేసిన మామిడి తోటలు వడగళ్ల వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వరద కాలువలను ఆనుకుని పెద్ద మొత్తంలో సాగు చేసిన యాసంగి వరి పొలాలు వడగళ్ల వర్ష బీభత్సానికి నేలవాలాయి. కొన్ని చోట్ల ఇప్పుడిప్పుడే వేస్తున్న వరి గొలుకలు నేలరాలాయి. వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను చూస్తూ చూస్తూ రైతులు దిగులు చెందడం తప్పా చేసేది లేక ఆవేదనలో మునిగారు.

దెబ్బతిన్న పంటలివేనట

వడగళ్ల వర్షం సృష్టించిన బీభత్సానికి మండలంలోని 33 గ్రామాల్లో వ్యవసాయశాఖ అధికారులు పర్యటించి దెబ్బతిన్న పంటల వివరాలు అంచనా వేశారు. 4948 ఎకరాల్లో వరి పంటలు, 450 ఎకరాల్లో మామిడి తోటలు, 40 ఎకరాల్లో కూరగాయల తోటలు దెబ్బతిన్నట్టు వ్యవసాయశాఖ అధికారులు వెల్లడించారు. ఊరూరా మామిడి తోటలు, ఏ ఊళ్లో ఎటు చూసి వరి పొలాలు దర్శనమిస్తుంటే వ్యవసాయ శాఖ పొంతన లేని లెక్కలు చూపుతూ దెబ్బతిన్న పంటలివేనంటూ తేల్చడం పట్ల రైతులు మండి పడుతున్నారు. గ్రామ గ్రామాన సమగ్ర సర్వే చేపట్టి దెబ్బతిన్న పంటలు, రైతుల వివరాలు సేకరించాల్సిన వ్యవసాయశాఖ అధికారులు కాకి లెక్కలు చూపి చేతులు దులుపుకోవడం ఏంటనే విమర్శలు వెల్లుబుకుతున్నాయి. గ్రామాల వారి సమగ్ర సర్వే చేపట్టకపోతే ప్రభుత్వం ప్రకటించే నష్ట పరిహారం దెబ్బతిన్న పంటలకు అందే అవకాశాలు లేక రైతులకు రెండు రకాలు నష్టపోయే అవకాశాలు లేకపోలేదు.

భరోసా ఏదీ..

వడగళ్ల వర్షానికి పలు రకాల పంటలు దెబ్బతిని దిగులులో ఉన్న రైతులు ఊరట చెందేలా నేటికి ఎటువంటి ప్రకటన చేయకపోవడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు గ్రామాలు తిరుగుతూ దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తూ నష్టంపై ఆరా తీస్తున్నారు. కాంగ్రెస్ ఇతర పార్టీల నేతలు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలంటూ రెవెన్యూ అధికారులు, జిల్లా అధికార యంత్రానికి వినతి పత్రాలు ఇస్తుండగా, అధికార పార్టీ నేతలు అధైర్యపడకండి ఆదుకుంటాం అంటూ వెళ్తున్నారు.

మామిడి తోటలు భారీగా దెబ్బతిన్నయి

ఎట్టెపు శ్రీనివాస్: రైతు, గర్శకుర్తి



వడగళ్ల వర్షంకు మామిడి తోటలు భారీగా దెబ్బతిన్నయి. చెట్టునిండ ఉన్న కాయలు వడగళ్లకు నేలరాలా యి. ఏడాదికోసారి వచ్చే మామిడి కాత ఈ యేడు వడగళ్ల వానకు తుడిచి పెట్టుకుపోయింది. ఓ వైపు మామిడి, మరో వైపు వరి పొలాలు దెబ్బతిని కోలుకోలేకుండా పోతున్న. ప్రభుత్వం ఎంత నష్ట పరిహారం అందించినా జరిగిన నష్టానికి తక్కువే అవుతుంది.


నష్ట పరిహారం అందించి ఆదుకోవాలి

దాది మోహన్: రైతు, గర్శకుర్తి




వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలి. నాకు ఉన్న నాలుగు ఎకరాల్లో వరి పొలం, ఎకరం మేరకు కూరగాయలు సాగు చేశా. వడగళ్ల వానతో వరి పొలం దెబ్బతిన్నది. కూరగాయల తోటలు పనికి రాకుం డా పోయినవి. వడగళ్ల వర్షానికి నేలవాలిన వరి పొలం దెబ్బతిని తెల్లబడుతుందా...ఎంటనే విషయం మరో రెండు రోజులైతేగాని తెలవదు.

యువ ఉగాది ఉత్సవాల్లో శాతవాహన విద్యార్థులు



నవతెలంగాణ-కరీంనగర్: ఈనెల 20న హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ నిర్వహించిన యువ ఉగాది ఉత్సవాలకు శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలోని విద్యా, పరిశోధన, సాంస్కృతిక, సామాజిక సేవా రంగాల్లో విజయాలు సాధించిన విద్యార్థులు కే.రాము-సామాజిక సేవ రంగం, ఎల్.శిరీష-విద్యారంగం, కె.సాయి కిరణ్-విద్యారంగం, టి.అఖిల-విద్యారంగం, డి.హైమావతి-సాహిత్య రంగం, ఎస్.సాయి లికిత-సాంస్కృతిక రంగం, యు.ఆదిత్య- జాతీయ రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అవార్డు గ్రహీత (సామాజిక సేవా రంగం), ఏ.సిరి- విద్యారంగం, జి.సంజని-పరిశోధన రంగం (హార్వాడ్ విశ్వవిద్యాలయంలో కణ జీవశాస్త్రంపై పరిశోధన), కె.భవాని-పరిశోధన రంగం (హార్వాడ్ విశ్వవిద్యాలయంలో కణ జీవశాస్త్రంపై పరిశోధన) యువ ఉగాది సాంస్కృతిక ప్రదర్శన ముందస్తు ఉగాది ఉత్సవాల్లో పాల్గొనగా గవర్నర్ అభినందించారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ మల్లేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.వరప్రసాద్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలల ప్రిన్సిపాల్స్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ లావణ్య, క్రాంతి రాజ్, రాధిక, కిషోర్ (విశ్వవిద్యాలయ అసిస్టెంట్ రిజిస్ట్రార్) ముఖ్యమైన పాత్ర వహించారని జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ శ్రీవాణి తెలిపారు.

వాల్మీకి విద్యాలయం వార్షిక దినోత్సవం





నవతెలంగాణ-కరీంనగర్: కరీంనగర్‌లోని స్థానిక విద్యానగర్ వాల్మీకి విద్యాల యం 30వ ఆన్యువల్ డే ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్ లాల్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వాల్మీకి, నందిని పాఠశాల కరస్పాండెంట్ టీఆర్ఎస్ ఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ.. వాల్మీకి విద్యాలయం 1993లో, నందిని కాన్వెంట్ 2003లో ప్రారంభించి నేటికి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలకు చేరిన విద్యార్థులను కొనియాడారు. జిల్లా విద్యాధికారి జనార్ధన్ మాట్లాడుతూ.. పిల్లలందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ విద్యార్థుల వ్యక్తిగత వికాసం, తల్లిదండ్రుల పాత్రపై చాలా విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ ప్రసాద్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను తొలగించాలి

- బిసి విద్యార్థి జిల్లా ఉపాధ్యక్షుడు నరేంద్ర.

నవతెలంగాణ-మెట్ పల్లి

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో అక్రమాలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రస్తుత చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని తొలగించాలని బీసీ విద్యార్థి సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి నరేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తులతో ఆటలాడుతూందని మండిపడ్డారు. కమిషన్‌లో ఉన్న దొంగల వల్ల లక్షలాది విద్యార్థుల భవితవ్యం రోడ్డున పడిందన్నారు. ఉద్యోగం సాధించి జీవితంలో స్థిరపడాలనే ఆలోచనలో ఎంతో మంది విద్యార్థులు పోటీ పరీక్షల కోసం రాత్రి పగలు కష్టపడి చదువుతుంటే పేపర్ లికేజీలు వారి పట్ల శాపంగా



మారిందన్నారు. ఈ సమావేశంలో గద్దల భరత్, దనవేని గణేష్ , తేజ గౌడ్,డకురి అనిల్,పుల్లూరి నవీన్,పాల్గొన్నారు.

మారుమూల ప్రాంతాల్లో విజృంబిస్తున్న దోమలు

నవతెలంగాణ-మేడిపల్లి

భీమారం మండల కేంద్రంలోని మారుమూల గ్రామాలలో ఇటీవల కురిసిన వడగండ్ల వర్షంతో డ్రైనేజీల చెత్తాచెదారం పేరుకుపోయి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దోమ కాటు ద్వారా మలేరియా, ఫైలేరియా తదితర వ్యాధులు సంభవిస్తాయని , కలుషిత నీటి ద్వారా టైఫాయిడ్, కలరా వంటి వ్యాధుల ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రాల నుండి ఆయా గ్రామాలు సుదూర ప్రాంతంలో ఉండడంతో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గ్రామాల్లో పారిశుధ్య పనులు నిలిచిపోయాయి. సంబంధిత అధికారులు ప్రత్యక్ష పర్య వేక్షణ చేసి గ్రామాలలో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

పోతారం పాఠశాలకు ప్రత్యేక శోభ

నవతెలంగాణ-మల్యాల

మన ఊరు-మన బడిలో భాగంగా మల్యాల మండలం పోతారం ప్రభుత్వ పాఠశాలకు పది అదనపు తరగతులు గదులకు ప్రభుత్వం రూ.1.30 కోట్లు మంజూరు చేసింది. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మంత్రి కేటీఆర్ వ్యక్తిగత కార్యదర్శి బండారి తిరుపతి లకు ఎస్ఎంసీ కమిటీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

వికలాంగులకు ఉచిత సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ఈ నెల 26న జిల్లా కేంద్రంలోని మేయో హాస్పిటల్‌లో వికలాంగులకు ఉచిత సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు సక్ష్యం సెక్షన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ తాటిపాముల సురేష్ తెలిపారు. ఈ శిబిరంలో గుండె వైద్య నిపుణులు, ఎముకల వైద్య నిపుణులు, స్త్రీల వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జన్, చిన్నపిల్లల వైద్యులు, నేత్ర వైద్య నిపుణులు, చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత గుండె స్కానింగ్, ఈసీజీ, బ్లడ్ షుగర్ పరీక్ష, బ్లడ్ గ్రూప్, కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వైద్య శిబిరం మెయో హాస్పిటల్, కాంతి భవన్ ఎదురు సందిలోని యావర్‌రోడ్డ నందు నిర్వహించబడును. ఈ వైద్య శిబిరం కేవలం దివ్యాంగులకు మాత్రమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్ చౌర్యం కేసులో జరిమానా

నవతెలంగాణ-జగిత్యాల

విద్యుత్ చౌర్యం కేసులో నిందితుడికి జరిమానా విధిస్తూ జగిత్యాల జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి వీరయ్య మంగళవారం తీర్పు వెలువరించారు. విజిలెన్స్ సీఐ కె. స్వామి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామానికి చెందిన పల్లెమీది మహేందర్ 26 జూన్ 2019 రోజున తన ఇంటికి ఏలాంటి అనుమతి లేకుండా విద్యుత్ చౌర్యానికి పాల్పడగా విద్యుత్ అధికారులు పట్టుకొని విజిలెన్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు అతనిపై కేసు నమోదు చేసి రు.1000 జరిమానా విధించారని తెలిపారు. జరిమానా చెల్లించిన నిందితుడు పల్లె మీది మహేందర్‌ను మొదటి తప్పుగా భావించి వదిలి పెట్టడం జరిగిందన్నారు. తిరిగి అదే నేరస్థుడు ఫల్లెమీది మహేందర్ ఆగస్టు, 20, 2019 రోజున తన ఇంటికి ఎలాంటి అనుమతి లేకుండా రెండవసారి విద్యుత్ చౌర్యానికి పాల్పడగా విద్యుత్ అధికారులు పట్టుకొని విజిలెన్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండోసారి నేరం క్రింద కేసు నమోదు చేసి జగిత్యాల కోర్టులో హాజరు పర్చగా జగిత్యాల జిల్లా మొదటి అదనపు న్యాయ మూర్తి వీరయ్య విచారించి, ప్రాసిక్యూషన్ తరపున కాసారపు మల్లేశం వాదనలు వినిపించగా పల్లె మీది మహేందర్ విద్యుత్ చౌర్యం చేసినట్లు రుజువైనందున మంగళవారం నేరస్థుడికి రూ.13,554లు జరిమానా లేదా రెండు (2) నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచినట్లు విజిలెన్స్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు కె.స్వామి తెలిపారు.

దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలి

ఉపసర్పంచ్ కే.గంగారం

నవతెలంగాణ-మేడిపల్లి



భీమారం మండలంలోని మారుమూల ప్రాంతమైన మోత్కరావు పేటకు వెళ్లే రహదారిలో భారీ వర్షానికి రోడ్డు కొట్టుకుపోయి వాహనదారులకు ఇబ్బందిగా మారింది. కానీ అధికారులు మాత్రం ఇప్పటి వరకూ ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. గతంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపట్టినప్పటికీ ఆ నిర్మాణాలు మట్టిలో కలిసిపోయాయి. ఇప్పటికైనా దూర ప్రాంతంలో సంబంధిత అధికారులు పరిశీలించి ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేయాలని మోత్కరావుపేట ఉపసర్పంచ్ కే. గంగారం (రెడ్డన్న) కోరారు.

మల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మెట్‌పల్లిరూరల్

మెట్‌పల్లి మండలం కొండ్రికర్ల గ్రామంలోని మల్లన్న స్వామి ఆలయాన్ని టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు దర్శించుకొని మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అడ్వొకేట్ కోమిరెడ్డి లింగారెడ్డి, మెట్‌పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మెట్ పల్లి మండల ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, వాసం అజయ్, బద్దం రమేష్ రెడ్డి,కసాని దేవనందం ,బద్దం చిన్నారెడ్డి, మెరుగు వెంకటేష్,బద్దం బుమరెడ్డి ,నల్ల సంజీవ్, చెన్నవెని తిరుపతి,రాజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చీడపీడల సస్యరక్షణ చర్యలపై అవగాహన

నవతెలంగాణ-మల్యాల

మల్యాల మండలంలోని గుడిపేట గ్రామ పంచాయతీలో రైతులకు వరిలో చీడపీడల సస్యరక్షణ చర్యలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వరిలో అగ్గి తెగులు సమస్యను మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి కారుణ్య కుమార్‌లు గమనించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అగ్గితెగులు నివారణకు ఐసోప్రోథయోలేన్ 300 మి.లీ లేదా ట్రైసైక్లోజోల్ 120 గ్రాము లేదా కాసుగామైసిన్ 500మీ. ఎకరాకు పిచికారి చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతులతో కలిసి వరి క్షేత్రాలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొట్టే హన్మండ్లు, ఉప సర్పంచ్ ఇట్టిరెడ్డి లావణ్య, రైతులు పాల్గొన్నారు.

పోతారం హై స్కూల్‌లో ఉగాది వేడుకలు

నవతెలంగాణ-మల్యాల



మల్యాల మండలంలోని పోతారం హై స్కూల్‌లో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ముందుగా ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది విశిష్టత గురించి తెలిపి, పిల్లలందరికి ఉగాది పచ్చడి పెట్టారు. పోషణ పక్షం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మల్యాల గ్రామ పంచాయతీలో..

మల్యాల గ్రామ పంచాయతీలో పోషణ మాసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఐకేపీ మహిళలు, అంగన్వాడీ టీచర్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమ్మకాలు లేక చితికి పోతున్న గౌడన్నలు.!

- తగ్గుతున్న తాటి, ఈత వనాలు
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
- ఎక్స్ గ్రేషియా కోసం 2 ఏండ్లుగా ఎదురు చూపులే...

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

శాంపిల్ల సేకరణ, పండుగలు, స్పెషల్ పార్టీల పేరుతోనే స్వకార్యం నెరవేర్చుకుంటున్నా ఎక్సైజ్‌శాఖ గౌడ కులస్తుల మేలుకు తీసు కుంటున్న చర్యలు శూన్యం. జిల్లాలో పెరిగిన వైన్ షాపులతో పాటు గ్రామ గ్రామాన జనాభాకు అనుగుణంగా రెండు, మూడు బెల్ట్ షాపులు 24 గంటలు అందుబాటులో అమ్మకాలు కొనసాగి స్తుండడంతో గౌడ కులస్తులకు గిరాకీలు లేక వృత్తిలో కుటుంబ పోషణ భారం కావడంతో అప్పోసప్పో చేసి పొట్ట చేత పట్టుకోని విదేశాలకు వెళ్తున్న సందర్భాలు అనేకం.



వనాలు తగ్గుతున్నా...

జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి, మెట్‌పల్లి సర్కిల్‌ల పరిధిలో 262 గౌడ సొసైటీలు ఉన్నాయి. వీటి పరిధిలోని గ్రామాల్లో చాలావరకు ఈత, తాటి చెట్లు ప్రయివేట్ వ్యక్తుల భూములలో ఉండడం కొంతమంది ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం అమ్ముతుండడంతో పాటు వ్యవసాయానికి ఇబ్బంది అవుతుందనే భావనతో చెట్లను నరుకుతున్నారు. గతంలో ఎక్సైజ్‌శాఖ లెక్కల్లో ఉన్న చెట్లు దినదినం మాయమవుతున్నాయి.

కేసుల నమోదు శూన్యం ..

ఈత, తాటి చెట్లను అక్రమంగా నరికి వేస్తే వారిపై సెక్షన్ 27 అబ్కారీ చట్టం 1968 ప్రకారం నాన్ బెయిలేబుల్ కేసులు నమోదు చేయాలి. ఇలాంటి కేసులలో అయిదేళ్ల వరకు శిక్ష పడే అవకాశం కలదు. అయినా గాని గ్రామాల్లో ఈత తాటి వనాలను నరికి వేస్తున్న ఎక్సైజ్‌శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడరు. ఏ చెట్టును నరికి వేయాలన్న ఎక్సైజ్ శాఖ అధికారుల అనుమతి తప్పని సరి. కాని అవేమీ జిల్లాలో అమలు కావడం లేదంటే అతిశయోక్తి కాదు.

కాగితాల్లోనే లెక్కలు..

గ్రామాల్లో ఒకప్పుడు ఈత, తాటి చెట్లకు ఎక్సైజ్‌శాఖ వారు నెంబర్లు వేసేవారు. దాని వల్ల ఆ శాఖ వద్ద చెట్ల లెక్కలు (రేషన్) పక్కాగా ఉండేవి. కానీ ప్రస్తుతం కాకి లెక్కలు తప్పితే ఆశాఖ వద్ద ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కా సమాచారం లేదంటే వారు విధి నిర్వహణ ఎలా కొనసాగిస్తున్నారో స్పష్టమవుతుంది.

ఎక్స్ గ్రేషియా కోసం 2 ఏళ్ళుగా ఎదురు చూపులే ..

రాష్ట్ర ప్రభుత్వం గీతకార్మికుల వత్తిలో భాగంగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడి గాయలపాలైన, మతి చెందిన వారికి ఆర్థిక సహాయం అందిస్తామని గొప్పలు చెప్పుకుంటుందే తప్ప, ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందక అనేక గౌడన్నల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. కొందరేమో కాళ్లు చేతులు విరిగి మంచాలకే పరిమితం కాగా, మరికొన్ని కుటుంబాల్లో ఇంటి పెద్దను కోల్పోయి బతుకడమే కష్టమవు తుందని ఆవేదన చెందుతున్నారు. జిల్లాలోని పలు గ్రామాల్లో పరిహారం కోసం గౌడ బిడ్డలు ఏండ్లుగా ఎదురుచూస్తున్నారు. ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడి గాయలపాలైన వారితో పాటు కొంతమంది మృత్యువాత పడిన బాధిత గౌడ కుటుంబాల బతుకులు భారంగా మారాయి. తెలంగాణ క్యాబినెట్‌లో గౌడ మంత్రి ఉన్నప్పటికీ గౌడ కుటుంబాలకు సత్వర న్యాయం జరగాలని కానీ జరగటం లేదని పలువురు భాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మెడికల్ టెస్టులు అయిపోయి ఏండ్లు గడుస్తున్నా, ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలో ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తుందో అర్థం కావడం లేదని భాధిత కుటుంబాలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎక్స్ గ్రేషి యాను రిలీజ్ చేసి బాధితులకు సాయం అందించి వారి కుటుంబాలను ఆదుకో వాలని కోరుతున్నారు. 2021 వరకు ఎక్స్ గ్రేషియాను చెల్లించిన ప్రభుత్వం అప్పటి నుంచి నేటి వరకు అనగా గత 2 సంవత్స రాలుగా ఏలాంటి నిధులు కేటాయించకపోవటంతో గౌడన్నలకు తిప్పలు తప్పటం లేదు.

ప్రభుత్వ సాయం కోసం ..

జిల్లాలో గత రెండు ఏళ్లలో 54 పాక్షిక వైకల్యం, 8 మరణాలు సంభవించిన వారు దరఖాస్తులు చేసుకున్నారు. పాక్షిక వైకల్యంకు 10 వేలు, మరణించిన వారి కుటుంబ సభ్యులకు 5 లక్షల చొప్పున ప్రభుత్వ సాయం అందుతుంది. ఇప్పటికైనా జిల్లా గౌడ సంఘం నాయకులు పదవుల కోసమే కాకుండా నిధుల కేటాయింపు విషయంలో ప్రయత్నాలు తీవ్ర తరం చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని బాధితులు, గౌడకులస్తులు కోరుతున్నారు. పెండింగ్‌లో గల ఎక్స్ గ్రేషియా చెల్లింపుల గురించి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీధంను వివరణ కోరగా ఇప్పటికే తమ శాఖ ద్వారా అన్ని ఎంక్వయిరీలు పూర్తిచేసి కలెక్టర్ అనుమతితో రాష్ట్రస్థాయికి నిధుల విడుదల కోసం పంపడం జరిగిందని అవి రాగానే బాధితులకు సత్వరమే అందజేస్తామని తెలిపారు.

ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవడంలో కోరుట్ల ఎమ్మెల్యే దిట్ట

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

నవతెలంగాణ-మెట్‌పల్లిరూరల్

మెట్‌పల్లి మండలం కొండ్రికర్ల గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మంగళవారం పర్యటన చేసి ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గ్రామ ప్రజలకు లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలు నాలుగేండ్లు గడుస్తున్నా నెరవేర్చలేదన్నారు. ఇప్పటికీ వాగుపై బ్రిడ్జి నిర్మాణం పనులు మొదలు పెట్టలేదని, దీని వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కోండ్రికర్ల నుండి జగ్గాసాగర్ వరకు తారు రోడ్డు నిర్మాణం జరగలేదని, గ్రామంలో వీధి వీధిలో వేయిస్తానన్న సీసీ రోడ్ల నిర్మాణం జరగలేదని



రైతులతో మాట్లాడుతున్న జువ్వాడి కృష్ణారావు

అన్నారు. కొండ్రి కర్ల నుంచి పెగ్గర్ల రోడ్డు వరకు కూడా రోడ్ నిర్మాణం జరగలేదని గ్రామస్తులు జువ్వాడి దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర స్థాయిలో హామీల అమలులో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అట్టడుగు స్థాయిలో ఉన్న విషయానికి ఉదాహరణగా కొండ్రీకర్ల గ్రామాన్ని కూడా చూడవచ్చని ఆయన ఎద్దేవా చేశారు. యుద్ధ ప్రాతిపదికన వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, బాండ్ పేపర్‌లో ఇచ్చిన మిగతా హామీలన్నింటినీ త్వరితగతిన వచ్చే మూడు నెలల్లోపు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రామ ప్రజల పక్షాన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ చేపడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, గ్రామశాఖ అధ్యక్షులు బద్దం రమేష్‌రెడ్డి, కసాడి దేవనందం, బద్దం చిన్న రెడ్డి,మెరుగు వెంకటేశం, బద్దం భూమా రెడ్డి, నల్ల సంజీవ్,చిన్నవెని తిరుపతి, దేవేందర్, రాజేందర్, బండ ఆశాలు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అడ్వకేట్ కోమిరెడ్డి లింగారెడ్డి, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ వాసం అజయ్, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

అంజన్న సాక్షిగా ఎలాంటి శిక్షకైనా సిద్ధం..

- ఆరోపణలు నిరూపించాలని సవాల్
- కొండగట్టు ఆలయ డైరెక్టర్లు

నవతెలంగాణ-మల్యాల



మాట్లాడుతున్న ఆలయ డైరెక్టర్లు

టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో మల్యాల మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుల పిల్లలు, కొండగట్టు డైరెక్టర్ క్వాలిఫై అయ్యారంటూ పలువురు నేతలు వ్యాఖ్యానించిన నేపథ్యంలో మండలానికి చెందిన పలువురు ఆలయ డైరెక్టర్లు స్పందించారు. ఈ సందర్భంగా కొండగట్టు ఆలయ డైరెక్టర్లు జున్న సురేందర్, పోచమల్ల ప్రవీణ్, కొంక నర్సయ్యలు మాట్లాడుతూ..అంజన్న సాక్షిగా పేపర్ లీకేజీ వ్యవహారంలో తమ పాత్ర ఉందని తేలిన తమ ఖాతాల ద్వారా నగదు బదిలీ అయినట్టు నిరూపించిన ఎలాంటి శిక్షకైనా సిద్ధమన్నారు. రాజకీయ లబ్ధికోసం అభాండాలు వేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కనీసం డిగ్రీ ఉత్తీర్ణత లేని తాను అర్హత ఎలా సాధ్యమో చెప్పాలని కొండగట్టు ఆలయ సభ్యుడిగా ఉన్న జున్న సురేందర్ డిమాండ్ చేశారు. మండల అభివృద్ధికి పాటు పడుతున్న జెడ్పీటీసీ రామ్మోహన్‌రావును సైతం టీఎస్పీఎస్సీ లీకేజీ వ్యవహారంలోకి లాగడంపై ఆవేదన వ్యక్తం చేశారు. పోతారం గ్రామస్తుడిగా ఉన్న మంత్రి కేటీఆర్ పీఏ బండారి తిరుపతిని టార్గెట్‌గా మాట్లాడుతున్న నాయకులు వాస్తవాలు గ్రహించి మాట్లాడితే బాగుంటుందని, సిట్ విచారణలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు. ఎలాంటి మచ్చ లేని వ్యక్తులుగా పేరున్న వ్యక్తులపై ఆరోపణలు చేస్తే అబద్ధం నిజం కాదని పేర్కొన్నారు. అంజన్న సేవలో తరిస్తున్న తమను లీకేజీ వ్యవహారంలో లాగటంపై పరువు నష్టం దాఖలు చేస్తామని, తమ ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న వారిపై కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.

పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు

- 16 మందికి జాతీయ సమైక్యతా పురస్కారాలు

నవతెలంగాణ-జగిత్యాల

శుభ కృత్ నామ ఉగాది సందర్భంగా తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నేతాజీ కళాశాల సమావేశ మందిరంలో ఉగాది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యతకు కృషి చేస్తున్న జిల్లాలోని 16 మంది పెన్షనర్లకు, సీనియర్ సిటీజన్స్‌కు జాతీయ సమైక్యతా పురస్కారాలు జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.డి.వకీల్,జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ల అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు వి.ప్రకాష్ రావు, ఎం.డి.యాకుబ్, కె.సత్యనారాయణ, మహిళా కార్యదర్శి బి.కరుణ,ఆర్గనైసింగ్ కార్యదర్శులు విజయ లక్ష్మిపి. అశోక్ రావు, నాయకులు పాల్గొన్నారు.



నష్టపోయిన రైతులను ఆదుకోవాలి


- అదనపు కలెక్టర్‌కు బీసీ సంక్షేమ సంఘం నాయకుల వినతి

నవతెలంగాణ-జగిత్యాల

నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలని కోరుతూ జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్‌లతకు మంగళవారం బీసీ సంక్షేమం నాయకులు మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా వడగండ్ల వానలతో తీవ్రంగా నష్టపోయిన రైతన్నలను వెంటనే ఆదుకొని, వెంటనే సర్వే చేపట్టి ఎకరానికి రూ.50వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అకాల భారీ వడగండ్ల వాన ఈదురు గాలులతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు కళ్ళముందే నీటి పాలు కావడంతో రైతన్నలు గుండెలవిసేలా రోదిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షుడు తిరుపురం రాంచందర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దీటి వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల మండల అధ్యక్షుడు బందెల మల్లయ్య, జగిత్యాల బీసీ సంక్షేమ సంఘం గొల్లపల్లి మండల అధ్యక్షుడు భీమ సంతోష్, బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చిరుపుల్ల మల్లేష్ యాదవ్, పాల్గొన్నారు.

ఆటో, జీబ్, టాటా మ్యాజిక్, సంఘ గౌరవ అధ్యక్షుడిగా పూదారి నర్సాగౌడ్

నవతెలంగాణ -మెట్ పల్లి



గౌరవ అధ్యక్షుడిన్ని సన్మానిస్తున్న డ్రైవర్లు

మెట్‌పల్లి ,మల్లాపూర్, ఇబ్రహీంపట్నం,ఆటో, జీబ్, టాటా మ్యాజిక్ సంఘ గౌరవ అధ్యక్షుడిగా పూదారి నర్సాగౌడ్‌ను సంఘ సభ్యులు ఎన్నుకొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధులాగా డ్రైవర్ కుటుంబ బంధు పథకం పెట్టి పది లక్షల ప్రమాద బీమా, మనోవర్తి ఇవ్వాలని, డ్రైవర్‌లకు పిఎఫ్ విధానాన్ని అమలు చేయాలని, 50ఏండ్లు దాటిన డ్రైవర్లకు రూ.5000 ఎన్షన్ ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక జేఏసీ సంఘ అధ్యక్షులు గుగులావత్ శివలాల్ ,ఉపాధ్యక్షుడు రంగు సంపత్‌గౌడ్ ,క్యాషియర్ వెంకటరమణ, ప్రవీణ్, అంజయ్య, గట్టయ్య,గంగాధర్,చిల్కాయ, నవాబ్,గంగాధర్ , నరసయ , తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనత లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలి

నవతెలంగాణ-ధర్మపురి

ధర్మపురి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో పోషన్ పక్వాడ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్స్ మాట్లాడుతూ.. ప్రాజెక్ట్ పరిధిలోని టీచర్స్ అందరికీ 15 రోజులు అంగన్వాడీ టీచర్లు అనుసరించాల్సిన విధానాలపై అవగాహన కార్యక్రమాలు కల్పించారు. ఈ పోషణ పక్షంలో భాగంగా చిరుధాన్యాల ప్రాముఖ్యత, ,పోషకాహారం, పరిసరాల పరిశుభ్రత,1000 రోజుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఆరోగ్యవంతమైన పిల్లలకు పోటీలు నిర్వహించాలని, పెరుగుదల పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి ఇంటిలో కిచెన్ గార్డెన్ పెచడం ఏ ఒక్కరిలో రక్తహీనత పోషకాహార లోపం లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ ,అంగన్వాడీ టీచర్స్ మరియు పోషన్ అభియాన్ బ్లాక్ కో ఆర్డినటర్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-జగిత్యాల టౌన్

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డీవో ఆఫీస్ ఆవరణలో జన చైతన్య యాత్ర వాల్ పోస్టర్‌ను సీపీఐ(ఎం) నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ.. బీజేపీ మతోన్మాద, కార్పొరేటు విధానాలను వ్యతిరేకించాలని, సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం పోరాడుదామన్నారు. మార్చి23 నుండి 29 వరకు సీపీఐ(ఎం) అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో జన చైతన్య యాత్రలు జరుగుతున్నాయన్నారు. ప్రజలు ప్రజాస్వామ్యవాదులు లౌకిక వాదులు, మేధావులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. జిల్లా కేంద్రం పాత బస్టాండ్ చౌరస్తాలో మార్చి 25న జరిగే బహిరంగ సభలో జిల్లాలోని మేధావులు సామాజిక వర్గ సంఘాలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ జి. తిరుపతినాయక్, సీపీఐ (ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఇందూరి సులోచన, ఎంఏ. చౌదరి, ముడుగ రాజలింగం, కోమటిచంద్రశేఖర్, ఎం.వంశి పాల్గొన్నారు.

ఇంటింటికీ టీడీపీ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

నేటి తెలంగాణ అభివృద్ధికి ఆనాటి టీడీపీ పాలనలోనే పునాది వేసిం దని టీడీపీని ఆదరించి అధికారంలోకి తేవాలని జగిత్యాల జిల్లా అధ్యక్షులు మహంకాళి రాజన్న అన్నారు. మంగళవారం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా జగిత్యాలరూరల్ మండలంలోని థరూర్, నర్సిం గాపూర్, వంజరిపల్లి గ్రామాలలో గడప గడపకు వెళ్లి టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కులు ఎల్.చంద్రశేఖర్, బత్తుల కొండయ్య, ఒరుగంటి భార్గవ్ రామ్, సోమా నారాయణరెడ్డి, కొండ శ్రీధర్, కోయ బాలకృష్ణ, నక్క లక్ష్మణ్, జలందర్ రెడ్డి, సంతోష్, సాన రాములు ఉన్నారు.

రైతులకు మినుముల విత్తనాలు పంపిణీ

నవతెలంగాణ- జగిత్యాల

జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామం లో ఆయిల్ పామ్ సాగు చేసిన రైతులు సురకంటి రాజేశ్వర్ రెడ్డి, జుంబర్తి శంకర్ , సంగెం భాస్కర్‌లకు జగిత్యాల మండల వ్యవసాయాధికారి వినీల 4 కేజీల మినుములు వీబీఎన్-8 రకం విత్తనాలు మినికిట్ లతో పాటుగా బయో ఫెర్టిలైజర్ రైజో బియ్యం కల్చర్‌ను అందజేశారు. అలాగే అంబారిపేటలో ఇద్దరి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు 100శాతం రాయితీ పై అందిస్తున్నామని తెలిపారు. రైజో బియం కల్చర్‌ను ఒక లీటర్ నీటికి 200 గ్రాములు కలిపి విత్తనాలను చల్లుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో గంగలక్ష్మి, వార్డు మెంబెర్ బద్దం రాజిరెడ్డి పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు పేస్కేల్ అమలు చేయాలి

నవతెలంగాణ-జగిత్యాల

సెర్ఫ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పే స్కేల్ విధానాన్ని ఉపాధి హామీలోని ఫీల్డ్ అసిస్టెంట్లకు అమలు చేయాలని తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ సమావేశం రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పని చేస్తూ గ్రామీణ పేద కూలీలకు పని కల్పిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను విజయవంతం చేయడంలో ముందున్నామన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వేసవి కాలంలో మండు టెండల్లో ఉపాధి హామీ పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను నిరోధించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లను ప్రభుత్వం గుర్తించాలని సెర్ఫ్ ఉద్యోగులకు అమలు చేస్తున్న పే స్కేల్ పద్ధతిని ఫీల్డ్ అసిస్టేట్స్‌కు వర్తింపచేయాలని కోరారు. ఆయన వెంట ఉపాధ్యక్షులు పొన్నం రాజు, గోగికార్ శ్రీనివాస్, కొలపాక రాజు, తొట్ల శంకర్, లక్ష్మణ్, రాజు తోపాటు వివిద మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు

సాంప్రదాయ దుస్తులతో ఉగాది ఉత్సవం

నవతెలంగాణ-రాయికల్



పాల్గొన్న ఉపాధ్యాయులు

తెలుగు సంవత్సరాది సంస్కృతి ఉట్టిపడేల రాయికల్ పట్టణంలోని వివేకవర్ధిని హైస్కూల్,మండలంలోని ఆలూరు,కట్కాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు ఉగాది ఉత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్ర మాలు ఏర్పాటు చేసి తెలుగు నూతన సంవత్సరం ఆవశ్యకతను వివరించారు. అనంతరం షడ్రుచుల సమ్మేళన ఉగాది పచ్చడిని తయారుచేసి విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండపల్లి భాగ్యలక్ష్మి భాస్కరరావు, నాయకులు మెక్కొండ రాంరెడ్డి, రాజు, వెంకటేష్, కిషోర్, సాయి కృష్ణ, కవిత, శతి, నాగరాజు, ఉపాధ్యాయులు మామిడాల మహేష్,ఉడుత రమేష్, ఉపేందర్, రాజేశం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడిగా వెంకటేష్

నవతెలంగాణ-రాయికల్



పత్రం అందిస్తున్న ఎంపీపీ,జడ్పిటిసి

రాయికల్ మండలం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షు లుగా ధర్మాజీపేట్ గ్రామా నికి చెందిన ఉపసర్పంచ్ పాలకుర్తి వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల అధ్యక్షులు కోల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఎంపీపీ లావుడియా సంధ్యారాణి సురేం దర్, జడ్పిటిసి జాదవ్ అశ్విని నియామక పత్రాన్ని వెంకటేష్‌కు అందించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా అవగాహన కల్పించాలన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తిని రాజేశం,ఎంపీటీసీ దొంతి నాగరాజు,ఉప సర్పంచ్ జగిలేటి హరీష్ రావు,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్, ఉపాధ్యక్షులు మరి పెల్లి శ్రీనివాస్, నాయకులు సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారతీయ కావ్య శిరోమణి సమ్మాన్ అవార్డు ప్రదానం

నవతెలంగాణ-మెట్‌పల్లిరూరల్



మెట్‌పల్లి మండలానికి చెందిన హిందీ ఉపాధ్యాయులు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు అల్లకట్టు సత్యనారాయణకు విశ్వ కవిత దివాస్ సందర్భంగా భావన కళ సాహిత్య ఫౌండేషన్ వారు అఖిల భారతీయ కావ్య శిరోమణి సమ్మాన్ అవార్డు 2023 పత్రం అందజేశారు. ఈసం దర్భంగా పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

మత సామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర

జన చైతన్య యాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ - గోదావరిఖని: బీజేపీ ప్రభుత్వ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించాలని, సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం అఖిలభారత సిపిఎం పార్టీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య నాయకత్వంలో మార్చి 17 నుండి 29 వరకు జన చైతన్య యాత్రలు జరుగుతున్నాయని, అందులో భాగంగా గోదావరిఖని చౌరస్తాలో మార్చి 25 మధ్యాహ్నం 2 గంటకు భారీ బహిరంగ సభ జరుగుతుందని, ఈ సభకు మేధావులు, ప్రజలు, కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో హాజరై నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ చేపట్టిన జన చైతన్య యాత్ర వాల్ పోస్టర్‌ను సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్టిపిసి ప్లాంట్ గేట్ నెంబర్ 2 వద్ద మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భగా సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యుడు నాంసాని శంకర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరస్తూ, ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతుందని అన్నారు. కాల పరిమితి ముగిసినప్పటికీ కనీస వేతన జీవోలను సవరించకుండా, నిత్యవసర ధరలు పెంచి, కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలను తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందన్నారు. వీటికి వ్యతిరేకంగా చేపడుతున్న జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, నాయకులు గిట్ల లక్ష్మారెడ్డి, కాదాసి మల్లేష్, శ్రీనివాస్, ఎండి.యాకూబ్, నారాయణరెడ్డి, దండ రాఘవరెడ్డి, అజయ్, రవి తదితరులున్నారు. అదేవిధంగా రామగుండం సిపిఎం ఆఫీస్‌లో జనచైతన్య యాత్ర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు ఎన్.బిక్షపతి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రామాచారి, పట్టణ కార్యదర్శి గుండు కనకయ్య, నాయకులు తదితరులున్నారు.

నవతెలంగాణ - యైటింక్లైన్ కాలనీ : ఈ నెల 25న జిల్లాలో పర్యటించనున్న సీపీఐ(ఎం) జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని పార్టీ కార్యవర్గ సభ్యులు వీరయ్య కోరారు. మంగళవారం కమాన్‌పూర్‌లో పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ సంక్షేమం, మతసామరస్యం, సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగే జన చైతన్య యాత్ర మార్చి 25న పెద్దపల్లి జిల్లాకు రానున్న నేపథ్యంలో కార్మికులు, ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు జి.జ్యోతి మాట్లాడుతూ.. బీజేపీ 9ఏండ్ల పాలనలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలకు అధిక ధరల భారాలను మోపిందన్నారు. ప్రతి కుటుంబానికి రూ.15లక్షలు ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి మోసం చేశారని, ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ తగ్గించి ఎత్తివేయాలని కుట్ర చేస్తుందన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని, బీజేపీ పాలనలో నిరుద్యోగం పెరిగిందన్నారు. పాలకుల కనుసన్నల్లో ఆర్ఎస్ఎస్ మతం, భాష, కులం పేరుతో ప్రజల మధ్యన విద్వేషాలు రెచ్చగొడుతున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ నిర్వహించే ఈ బహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ అరవింద్ ప్రసాద్, ఎ.రాజ్‌కుమార్, దేవేందర్, వినోద్, విటల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ- ముస్తాబాద్ : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనచైతన్య బస్సు యాత్ర పోస్టర్‌ను పార్టీ మండలం నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కుర్ర రాకేష్, బిక్షపతి మాట్లాడుతూ బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి ప్రజలను చైతన్యం చేయాలనే సంకల్పనతో రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జనచైతన్య బస్సు యాత్రను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. యాత్ర సిరిసిల్లకు ఈనెల 26వ తేదీన చేరుకుంటుందని, అదే రోజు ఉదయం సిరిసిల్ల లేబర్ అడ్డా వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నామని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బిక్షపతి, కుర్ర రాకేష్, మల్లేశం, భవన కార్మికులు, హమాలీ కార్మికులు, రైతులు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిద్దాం

నవతెలంగాణ-వేములవాడ : సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న జన చైతన్య యాత్ర 26న వేములవాడకు చేరుకుంటుందని, ఈ క్రమంలో ఏర్పాటు చేసిన సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద జనచైతన్య యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివిజన్ కన్వీనర్ ఎరవెల్లి నాగరాజు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డిలు మాట్లాడుతూ భారతదేశంలో మోదీ, అమిత్ షా నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయల కట్టబెడుతూ ప్రజలపై అనేక భారాలు మోపుతున్న పరిస్థితి ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు 23 కోట్ల మంది పేదలుగా అత్యంత కటిక దారిద్ర్యన్ని మోడీ విధానాల వల్ల అనుభవిస్తున్నారని తెలిపారు. బిజెపి రాచరిక పరిపాలనకు, పోకడలకు వ్యతిరేకంగా ఈ జన చైతన్య యాత్ర ఈనెల 23నుంచి 29 వరకు కొనసాగుతుందని, 29న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద పెద్ద ఎత్తున సభ ఉందన్నారు. ఈ సభకు ప్రజలు, రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువత, మేధావులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ముక్తికాంత అశోక్, ఎగమంటి ఎల్లారెడ్డి, మల్లారపు ప్రశాంత్, నాయకులు చిలుక బాబు, గుర్రం అశోక్, మల్యాల నర్సయ్య, పర్శరాం, శ్రీకాంత్, సుధీర్ పాల్గొన్నారు.

జనం సమస్యల పరిష్కారం కోసమే జనచైతన్య యాత్ర



నవతెలంగాణ- వీర్నపల్లి : జనం సమస్యల పరిష్కారం కోసమే జన చైతన్య యాత్ర అని ఎంపీటీసీ అరుణ్‌కుమార్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఈ నెల 26న సిరిసిల్లలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగే జన చైతన్య యాత్ర గోడపత్రాలను సీఐటీయూ, సీపీఐ(ఎం) ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అవలంస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. కార్పొరేట్ ప్రయివేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం కొమ్ముకాస్తూ ఆదానీ, అంబానీల ఆస్తులను పెంచుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం గద్దెనెక్కినప్పటి నుంచి నిత్యవసర సరుకులు వంటనూనె పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచుతూ నీరుపేద ప్రజల నడ్డి వీరుస్తున్నాయని అన్నారు. సిరిసిల్లలో లేబర్ అడ్డాలో జన చైతన్య యాత్ర బహిరంగ సభ జరుగుతుందని మండలంలో ఉన్నటువంటి ప్రజానికం కార్మిక, కర్షకులు మేధావులు జన చైతన్య యాత్ర బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల, కార్మిక నాయకులు బూస రాజం, గుంటుకు నరేందర్, దేవయ్య శంకర్, రాజెఎల్లయ్య, రమేష్, చంద్రయ్య రాజం తదితరులు పాల్గొన్నారు.

బోయినిపల్లి : బోయినపల్లి మండల కేంద్రంలో జన చైతన్య యాత్ర పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 26న జన చైతన్య యాత్ర సందర్భంగా సిరిసిల్లలో ఉదయం 9, గంటలకు మున్సిపల్ ఆఫీస్ లేబర్ అడ్డ వద్ద సభ ఉంటుందని బోయినపల్లి మండల ప్రజానీకం, కార్మిక వర్గం, రైతంగం, మేధావులు, యువకులు పెద్ద ఎత్తున వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ(ఎం) పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, కార్మికులు బొజ్జ శ్రీను, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండల కేంద్రంలో ప్రజా చైతన్యయాత్ర వాల్ పోస్టర్‌ను సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు గన్నారం నర్సయ్య మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న సిరిసిల్ల, వేములవాడలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జన చైతన్య యాత్ర కొనసాగుతుందని, కార్మికులు, కర్షకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సావన పెల్లి రాములు, సామ నర్సింహారెడ్డి, రాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్, జిల్లా నాయకులు సొల్లు సాయి, మండల కార్యదర్శి సూరు అభిషేక్, తిప్పారపు భాను, ఎద్దు వెంకటేష్, చింటూ, వంశీ, ప్రశాంత్, అభి పాల్గొన్నారు.

నవతెలంగాణ - కొనరావుపేట : జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని సిపిఐ(ఎం) జిల్లా నాయకురాలు పుజం విమల పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో జనచైతన్య యాత్ర గోడపత్రాలను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చల్ల జీవన్ రెడ్డి అబ్బసాని బిక్షపతి రమేష్ మోహన్ నట్ట మధు తదితరులు పాల్గొన్నారు.





ఐదు రోజులుగా వర్షం కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. దీంతో మంగళవారం ఉదయం మంచు కురువగా.. వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. - నవతెలంగాణ, చందుర్తి

పాఠశాలలో ముందస్తు ఉగాది



నవతెలంగాణ - వీర్నపల్లి : వీర్నపల్లి మండలం అంబేద్కర్‌నగర్, రంగంపేట మండ ల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలు మంగళవారం నిర్వహించారు. సందర్భంగా పాఠశాలను మామిడి ఆకుల తోరణాలతో అలంకరించి, షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, వకుళ, ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ జోసెఫ్, నరేష్, ఉపాధ్యాయులు మానసవీణ, దివ్యరాణి, సుజాత, రూప, రఘుపతి, గజన్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ - వీర్నపల్లి : వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ గొర్రె కరుణ మంగళవారం ప్రారంభించారు. రూ.25 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ పంచాయతీ ముందు రోడ్డు, డంపింగ్ యార్డు వెళ్లే రోడ్డు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దర్శనల రామస్వామి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రం



నవతెలంగాణ - వీర్నపల్లి : వీర్నపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీపిటిఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ప్రధానోపాధ్యాయులు మండల నోడల్ అధికారి కె.రవి విద్యార్థులకు మంగళవారం అందజేశారు. వీర్నపల్లి ప్రైమరీ స్కూల్ ఉల్లోజు శౌర్య, రుపన్విత ప్రథమ స్థానంలో, యం స్ఫూర్తి, ద్వితీయ స్థానంలో అనుశ్రీ, ఎంపీపీఎస్ స్కూల్ వన్‌పల్లి నిలిచారు. తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు కదిరే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

లక్ష్యంతో పయనించాలి

ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : విద్యార్థులు ఒక లక్ష్యంతో పయనిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్‌లో డిప్లమా సయోనోరా 2023 (డిప్లమా ఫేర్వెల్) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాఫిక్ సిఐ అనిల్‌కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో , పట్టుదలతో చదివితే సాధించలేనిది ఏదీ ఉండదని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ట్రినిటీ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ఏ ఒక్కరు కూడా ఖాళీగా ఉండరని, దాని కోసం రానున్న రోజుల్లో తమ యొక్క కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి మార్గదర్శకంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించి ప్రతి విద్యార్థి ఉద్యోగం సాధించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్, ఏవో సురేష్, రాజిరెడ్డి, హెచ్ఓడి డాక్టర్ నటరాజన్, హెచ్ఓడి ప్రభాకర్ పాల్గొన్నారు.

గాయత్రిలో ఘనంగా ఉగాది వేడుకలు



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు, తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మాచార్యులు రామ్మోహన్‌రావు హాజరై మాట్లాడుతూ ఉగాది పండగ యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-బోయినిపల్లి : ఇటీవల కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఎస్పీ నాయకుడు మహంకాళి తిరుపతి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడగండ్ల వానతో రైతులు నష్టపోతుంటే బిడ్డను కవితను కాపాడుకోవడానికి కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

భద్రత పద్ధతులను ఆచరించండి

నవతెలంగాణ-రామగిరి : తెలుసుకున్న భద్రతా పద్ధతులను, రక్షణ సూత్రాలను ఎల్లప్పుడూ ఆచరించాలని సింగరేణి ఆర్జి-3 ఏరియాలోని ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ అధికారి ఎన్.రమేష్ అన్నారు.ఈనెల 13 నుండి 21 వరకు సివిల్ విభాగంలో ప్రత్యేకంగా భద్రత వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమ ముగింపు మంగళవారం సివిల్ విభాగం కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. అలాగే ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన పిఓ మాట్లాడారు. సింగరేణి సంస్థలో సివిల్ విభాగం భద్రత వారోత్సవాలను ఈ వారం రోజులపాటు నిర్వహించడం జరిగినదని, ఇందులో రక్షణ సూత్రాలను ఏ విధంగా పాటించాలి, స్వీయ రక్షణ ఏ విధంగా తీసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతం శంకరయ్య, పర్సనల్ డీజీఎం విలాస్ శ్రీనివాస్ పోద్దార్, సివిల్ ఎస్ ఈ పద్మరాజు, డివైపిఎం కె మారుతి,సివిల్ అధికారులు రామకష్ణ, సాయినాథ్ లతోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

సంక్షేమంలో ఆదర్శంగా తెలంగాణ

- బీజేపీని తరిమికొట్టాలి
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి



నవతెలంగాణ - గోదావరిఖని: సంక్షేమంలో ఆదర్శంగా తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణలో బలమైన శక్తిగా బీఆర్ఎస్ మారిందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి తెస్తూ, దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించేలా కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం 5వ ఇంక్లయిన్ పట్టణ పరిధిలోని సెక్టార్ 2 కమ్యూనిటీ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచిన కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా ఆత్మీయ సమ్మేళనంలో తీర్మానం చేశారు. బీజెపి హటావో... తెలంగాణ బచావో... బిజెపి హటావో... సింగరేణి బచావో అంటూ బిఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ... కార్యకర్తలు ఎంత బలంగా ఉంటే పార్టీ అంత బలంగా ఉంటుందన్నారు. దేశంలో ఏ పార్టీకి లేనంతా 60లక్షల మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలున్నరని అన్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు రాని నాయకులు ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారని, వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. రామగుండం ప్రజల కోసం వారికి కార్పోరేట్ వైద్యం అందించేందుకు సిఎం కేసీఆర్‌ను ఒప్పించి మెప్పించి మెడికల్ కళాశాల ఎర్పాటు చేయించామని అన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బొడ్డు రవీందర్, కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్, జంజర్ల మౌనిక రాజు, బొడ్డు రజిత రవీందర్, రాకం లత దామోదర్, కొమ్ము వేణుగోపాల్, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

తండ్రి మరణించాడు, తల్లి వదిలేసింది

నిరుపేద చిన్నారికి సెస్ సిబ్బంది ఆర్థిక సాయం



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆగుళ్ల భాస్కర్ (27) గుండెపోటుతో మృతిచెందగా మృతునికి భార్య, రెండు సంవత్సరాల పాప ఉంది. పేదరికంలో జీవనం సాగిస్తున్న కుటుంబంలో భర్త చనిపోగా భార్యకు జీవనాధారం లేకుండా పోయింది. బిడ్డను తన అత్త, మామ అగుల్ల అడవయ్య-సావిత్రిల వద్ద వదిలి తన పుట్టింటికి వెళ్లిపోయింది. బాలికకు తల్లి, తండ్రి లేకుండా అనాథగా తాతయ్య, నానమ్మ వద్ద దీన స్థితిలో బతుకుతోంది. పూరిగుడిసెలో జీవనం సాగిస్తూ పూరవీధుల్లో ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకుంటూ బతుకుతున్న కుటుంబంలో ఒక్కసారిగి విషాదం నింపింది. సమాచారం తెలుసుకున్న సామాజిక సేవకార్త బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఆకుల మరళిగౌడ్ బియ్యాన్ని వితరణచేసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసే దాతలు ముందుకురావాలని సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయగా ఎల్లారెడ్డిపేట సెస్ సిబ్బంది వారు నివసిస్తున్న పూరిగుడిసెకు వెళ్లి చిన్నారి తాత అడవయ్య, నానమ్మ సావిత్రలకు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

డ్రైనేజీ పనులకు భూమి పూజ

నవతెలంగాణ-ముత్తారం: మండలంలోని ఓడేడు బస్టాండ్ నుంచి షాపింగ్ కాంప్లెక్స్ వరకు డ్రైనేజీ నిర్మాణం కోసం సర్పంచ్ సిరికొండ బక్కారావు మంగళవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవనూరు భాను కుమార్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరేడ్ల రమేష్, బిఆర్ఎస్ నాయకులు నరెడ్ల రాములు, షేర్ స్వామి తదితరులున్నారు.

రంజాన్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి : ఏసీపీ గిరి ప్రసాద్

నవతెలంగాణ - గోదావరిఖని క్రైం

రంజాన్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని, ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరూ సహకరించాలని గోదావరిఖని ఏసీపీ గిరి ప్రసాద్, సీఐ రామగుండం చంద్రశేఖర్ గౌడ్ కోరారు. రామగుండం పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్లిం మత పెద్దలతో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశం జరిపారు. ఈ శాంతి కమిటీ సమావేశంలో ఏసీపీ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సమావేశంలో ఎస్ఐ శరణ్య, వివిధ మతాల పెద్దలు ఉన్నారు.

గ్రంథాలయ సేవలను సద్వినియోగించుకోవాలి

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ
- పాఠకులకు రెండు పూటలా ఉచిత భోజన సదుపాయం



నవతెలంగాణ - పెద్దపల్లి/ గోదావరిఖని : యువత గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకుంటూ పోటీ పరీక్షల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సూచించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రఘువీర్ సింగ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతారెడ్డిలతో కలిసి తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు గ్రంథాలయాలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని, పోటీ పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్ పుస్తకాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. గ్రంథాలయానికి వచ్చే నిరుద్యోగ యువతకు రెండు పూటలా ఉచిత భోజన వసతితో పాటు జిల్లా కేంద్ర గ్రంథాలయ పనివేలలో మార్పులు తీసుకుని వచ్చి అధిక సమయం విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ మాట్లాడుతూ గొప్ప ఆలోచనలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్న తరుణంలో ముఖ్యంగా పాఠకులు, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖని: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ గోదావరిఖనిలో పవర్ హౌస్ కాలనీలోని జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న పాఠకులకు కల్పిస్తున్న సౌకర్యాలపై లైబ్రేరియన్, గ్రంథాలయ పాఠకులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అందుబాటులో ఉన్న పుస్తకాలు, స్టడీ మెటీరియల్, ఇతర సదుపాయాలు, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయం కాంపౌండ్‌లో అదనపు లైటింగ్, సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయాలని, పిచ్చి మొక్కలు పెరగకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట రామగుండం మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, గోదావరిఖని గ్రంథాలయ లైబ్రేరియన్ ఎం. భారతి తదితరులున్నారు.

రాజకీయ లబ్ధి కోసం అవాస్తవాలు.. బదనాం చేయడం మానుకో

మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ హెచ్చరిక



నవతెలంగాణ-గోదావరిఖని: రాజకీయంగా లబ్ధి పొందేందుకే అవాస్తవాన్ని ప్రజల్లో ప్రచారం చేస్తూ తనను బదునాం చేయడం సరైంది కాదని, ఇకపై అవాస్తవాల్ని చెప్పడం మానుకోమని బిజెపి నాయకులు కౌశిక హరిని మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ హెచ్చరించారు. గోదావరిఖని పట్టణంలోని శివాజీ నగర్‌లో గల బిజెపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా టిఎస్పిఎస్సి లీకేజీకి నిరసనగా దీక్షలో భాగంగా చేసిన ఆరోపణలలో పార్టీకి సంబంధం లేకుండా పార్టీని పక్కదోవ పట్టిస్తూ తనపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఒకే పార్టీలో ఉంటూ ఒకే పార్టీ వ్యక్తులను పార్టీ ప్రతిష్టలను కించపరిచే విధంగా వివరిస్తున్న కౌశిక హరి జాగ్రత్తగా మాట్లాడాలని హితవు పలికారు. ఆయన మాట్లాడిన మాటలపై రాష్ట్ర క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పార్టీ నుండి సస్పెండ్ చేయాలని రాష్ట్ర అధ్యక్షులకు పార్టీ నాయకత్వానికి కోరుతామన్నారు. తన వ్యక్తిత్వం తెలిసి క్రమశిక్షణ గల నాయకుడని గుర్తించి తనని బిజెపి పార్టీ ఆహ్వానించిందని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తున్నానని తెలిపారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవన్నారు. సమావేశంలో సోమారపు లావణ్య, బల్మూరి అమరేందర్ రావు, మాతంగి రేణుక, కుసుమ, పిడుగు క్రిష్ణ, బోడకుంట సుభాష్, దాసరి శ్రీనివాస్, మిట్టపల్లి సతీష్, జనగామ రాజలింగు, డేవిడ్ రాజు, గొట్టుముక్కల నారాయణ చారి, మంచికట్ల బిక్షపతి, గాండ్ల స్వరూప, చంద్రశేఖర్, కుమారస్వామి, సాగర్, చల్ల శ్రీనివాస్, గోషిక సత్యం, కిషోర్ తదితరులున్నారు.

మొక్కలతోనే జీవ మనుగడ సాధ్యం

జడ్పిటిసి చెలకల స్వర్ణలత అశోక్ యాదవ్

నవతెలంగాణ-ముత్తారం

మొక్కలతోనే జీవ మనుగడ సాధ్యమని ముత్తారం జడ్పిటిసి చెలకల స్వర్ణలత అశోక్ యాదవ్ అన్నారు. మండలంలోని పోతారం గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వరల్డ్ ఫారెస్ట్ డేను పురస్కరించుకొని ఆయన మంగళవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ నర్సయ్య, సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, ఎంపిటిసి బియ్యాల శ్యామల సదానందం, ఎఫ్‌బిఓ పవన్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులు చేయడమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ



నవతెలంగాణ-గోదావరిఖని: రాష్ట్ర ప్రభుత్వం మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులు చేయడమే లక్ష్యంగా ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ అన్నారు. మంగళవారం రామగుండంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కేంద్రాన్ని తనిఖీ చేసి చికిత్సకోసం వచ్చిన మహిళలతో మాట్లాడారు. మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి తదుపరి చికిత్సను పూర్తి ఉచితంగా అందించేందుకు ఆరోగ్య మహిళా కేంద్రాలు దోహదపడతాయని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలో ప్రత్యేకంగా 100 ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించగా, పెద్దపల్లి జిల్లాలో 3కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మహిళలు ఆరోగ్య మహిళా కేంద్రంలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాల సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య మహిళా కేంద్రం ఇన్‌చార్జి డాక్టర్ మాధురీ, మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులున్నారు.

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా విధులు నిర్వర్తించాలి

పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్



నవతెలంగాణ-ముత్తారం: శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా విధులు నిర్వర్తించాలని పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ సూచించారు. ముత్తారం పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌ను, చుట్టుపక్కల ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నమ్మకం కలిగేలా పోలీసులు విధులు నిర్వర్తించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెదలాలని సూచించారు. కేసులను సత్వరమే పరిష్కరించే విధంగా పోలీసులు విచారణ జరపాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డిసిపి వెంట గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, మంథని సిఐ సతీష్, ముత్తారం ఎస్ఐ బేతి రాములు ఉన్నారు.

ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి

పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్



నవతెలంగాణ-మంథని : ఫంక్షనల్ వర్టికల్స్ పనితీరు మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్ అన్నారు. మంగళవారం మంథని ముత్తారం పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేసి అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. అదేవిధంగా పాత నేరగాళ్లపై నిఘా ఉంచాలని,100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగ వంతమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాల న్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో బీట్లు,పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వ హిస్తూ నేరాలను నియంత్రణ చేయాలన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ గిరి ప్రసాద్,మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్,ఎస్సై రాములు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఉస్మానియా పీహెచ్‌డీ అడ్మిషన్ ఫీజులు తగ్గించాలి

నవతెలంగాణ-ఓదెల : ఉస్మానియా పీహెచ్‌డీ అడ్మిషన్ ఫీజులు తగ్గించాలని ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి పల్లె రాకేష్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ అడ్మిషన్ ఫీజులను తక్షణమే తగించాలని డిమాండ్ చేశారు. విశ్వ విద్యాలయం ప్రభుత్వ పరం లేక ప్రైవేట్ పరామా అని సమాధానం చెప్పాలన్నారు. ఓయూ ప్రస్తుత వీసీ అనాలోచిత నిర్ణయాల కారణంగా విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని, వాస్తవానికి గతంలో పీహెచ్‌డి ఫీజు రూ.2 వేలు ఉందని, ప్రస్తుత నోటిఫికేషన్‌లో రూ.25 వేలు పెంచుతూ నిర్ణయం తీసుకో వడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మార్చి 16న ఫలితాలని ప్రకటించి, ఉతీర్ణత పొందిన విద్యార్థులను రూ.25 వేలు ఫిజు కట్టాలని ఉత్తర్వులు జారీ దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. ఓయూ పైన చిత్త శుద్ధి ఉంటే వెంటనే ప్రభుత్వం ఓయూకు నిధులు మంజూరు చేయాలన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు



పంటను పరిశీలిస్తున్న సీపీఐ బృందం

నవతెలంగాణ - తంగళ్ళపల్లి : ఇటీవల కురిసిన అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వమే తక్షణమే ఆదుకోవాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు డిమాండ్ చేశారు.సిపిఐ ఆధ్వర్యంలో మండలంలోని రామన్న పల్లె గ్రామాన్ని వడగళ్ల వానకు నష్టపోయిన పంటలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న కురిసిన వడగళ్ల వాళ్లకు జిల్లాలో 20వేల ఎకరాలకు పైగా వరి పంట నష్టం జరిగిందన్నారు. అంతేకాకుండా మామిడికాయ తోటలో ఆరుగాలం శ్రమించిన రైతాంగం పంట పండగానే నేలపాలయ్యాయని తెలిపారు. ఈసారైనా పంటలు అన్ని అప్పులు చెల్లిస్తాం అనుకున్న రైతులకు కన్నీళ్లే మిగిలాయని పేర్కొన్నారు. కురిసిన వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నాయని వివరించారు. రైతాంగం చేసిన అప్పులు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. అంతేకాకుండా రేపు భవిష్యత్తులో ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు కొనుగోలు చేసే పరిస్థితిలో లేరు కాబట్టి రైతులను ప్రభుత్వమే తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వము ఒక్కొక్క ఎకరానికి 50 వేల చొప్పున, తోటలకు ఎకరానికి 30 వేల చొప్పున నష్టపరిహారము అందించి ఆదుకోవాలని కోరారు. మొత్తం రైతాంగానికి లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

రాజన్న దర్శించుకున్న ఐజీ తరుణ్ జోషి



తరుణ్ జోషిని ఆశీర్వదిస్తున్న అర్చకులు

నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మంగళవారం రాష్ట్ర పోలీస్ శిక్షణ విభాగం ఐజీ తరుణ్ జోషి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం గావించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.

సీపీఆర్ శిక్షణతో ఎంతోమంది ప్రాణాలను కాపాడొచ్చు

-జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ



మాట్లాడుతున్న జెడ్పీ చైర్ పర్సన్ అరుణ.

నవతెలంగాణ-సిరిసిల్ల : జిల్లాలో కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సీపీఆర్)పై విస్తత అవగాహన పెంపొదించుకోవడం ద్వారా నిండు ప్రాణాలను కాపాడవచ్చునని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సీపీఆర్)పై సిరిసిల్ల అర్బన్, ఇల్లంతకుంట, కొనరావుపేట, తంగళ్ళపల్లి మండలాల పరిధిలోని ఏఎన్ఎంలు ,ఆశా లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ..జీవనశైలి మారడం, ఒత్తిడి తో కూడిన జీవితం వల్ల గతంలో కంటే గుండెపోట్లు పెరిగాయన్నారు. గుండె పోటు వచ్చినప్పుడు ఏం చేయాలో అవగాహన లేకపోవడం వల్ల గుండె పోటు కు గురైన వారి లో ఎక్కువ మంది చనిపోతున్నారని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ... ప్రజల యొక్క విలువైన ప్రాణాలను కాపాడటమే సీపీఆర్ లక్ష్యం అన్నారు. ఇప్పుడు ప్రతి ఒక్కరి లైఫ్ స్టైల్ ,ఆహారపు అలవాట్లు మారిపోవడం వల్ల, పని ఒత్తిడి కారణంగా షాక్స్ వస్తున్నాయన్నారు. కరోనా తర్వాత కూడా కార్డియాక్ అరెస్టులు పెరిగాయన్నారు. ప్రజలు ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఆరోగ్య రక్షణ కోసం లైఫ్ స్టైల్‌ను మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, జిల్లా డిప్యూటీ వైద్యాధికారిని డాక్టర్ రజిత, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆదుకుంటామనన్న బిజెపి నేతలే ఆస్తి కాజేస్తున్నారు..

- ఉల్టా కేసులు పెడతామంటున్నారు.
- బండి సంజయ్ స్పందించాలని మైనార్టీ వృద్ధురాలు వేడుకోలు



మాట్లాడుతున్న బాధితురాలు షమీ సుల్తానా..

నవతెలంగాణ-సిరిసిల్ల : సమస్యల్లో ఉన్న వృద్ధురాలు న్యాయం చేయాలంటూ ఇద్దరు పెద్దలను వేడుకుంది. మేమున్నాం ఆదుకుంటాం అని భరోసా ఇచ్చిన ఇద్దరు బీజేపీ నాయకులు ఏకంగా ఆ వృద్ధురాలికి సంబంధించిన ఆస్తిని కాజేసేందుకు పన్నాగం చేశారు. వృద్ధురాలు పేరుపై ఆస్తి ఉంటే బంధువులు కాజేస్తారని నమ్మబలికారు. ముందు ఆస్తిని మా పేరు పైకి బదిలాయిస్తే సమస్యలు తీరినాక మళ్ళీ ఆస్తి అప్పచెబుతామంటూ నమ్మబలికారు. అవకాశం కోసం ఎదురు చూసిన సదరు నాయకులు ఏకంగా ఆస్తిని విక్రయానికి పెట్టడంతో వృద్ధురాలు కన్నీటి పర్యంతరమవుతూ మంగళవారం సిరిసిల్లలో ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల ఎదుట బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిరిసిల్ల పట్టణానికి బీజేపీ నాయకులు ఠాకూర్ రాజాసింగ్, మేకల కమలాకర్‌లకు ఆస్తి విషయంలో తమ కుటుంబంలో ఉన్న వివాదాలను సదరు నాయకులకు మొరపెట్టుకుంది. నీకెందుకు మేమున్నాము పరిష్కరిస్తామంటూ తనతో నమ్మబలికారని తెలిపింది. తంగళ్ళపల్లి మండలం సారంపల్లిలో ఉన్న ఇల్లు ఆరు గంటల జాగాను ఆస్తి కాపాడుతామంటూ ఠాకూర్ రాజాసింగ్ మేకల కమలాకర్‌లు ఆస్తిని వారి పేర్లకు మార్చితే సమస్యలు తీరా తర్వాత మళ్ళీ తన పేరుకు మార్చుతామని చెప్పడంతో పూర్తిగా నమ్మినట్లు వృద్ధురాలు తెలిపింది. తన సొంత ఖర్చులతో వారి పేర్లతో రిజిస్టర్ చేసినట్లు తెలిపింది. వీటితో పాటు సారంపల్లి టెక్స్ టైల్ పార్కులోని ఇంటికి సంబంధించిన పత్రాలను తీసుకొని వారికి అమ్మినట్లుగా బాండు పేపర్‌పై రాసు కోవడమే కాకుండా తన ఆస్తి పత్రాలు కూడా వారి వద్ద ఉంచుకున్నట్లు వృద్ధురాలు పేర్కొంది. సమస్యలు సద్దుమణిగిన తర్వాత తన ఆస్తి తన పైకి తన పేరుపై మార్చాలని కోరితే రిజిస్ట్రేషన్ చేయకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. పంచాయతీ విషయంలో బిజెపి నాయకులకు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని చెబితే అడిగినప్పుడల్లా ఇచ్చానని తెలిపింది. ఈ విషయంలో పోలీసులకు సైతం ఫిర్యాదు చేయడం జరిగిందని అప్పటినుండి తనను రాజాసింగ్ కమలాకర్ లు ఉల్టా కేసులు పెడతామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ వారి నుండి కాపాడాలని స్థానిక నాయకులతో పాటు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కు కన్నీళ్లతో మొరపెట్టుకుంది. నాయకులనీ నమ్మితే వద్దురాలునైనా తనను నిండా ముంచారంటూ వాపోయింది.

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత



ఎల్ ఓసి అందిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన తిప్పారపు శ్రీనివాస్ ప్రమావదశాత్తు గాయపడగా చికిత్స నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మంగళవారం రూ.2లక్షల 50 వేల ఎల్ఓసిని అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ దాదాపు గత రెండు నెలల నుండి నిమ్స్ హస్పిటల్ చికిత్స పొందుతుండగా విషయాన్ని స్థానిక సర్పంచ్ గోడిశెల జితేందర్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి ఎల్ఓసి మంజూరి చేయించి మంగళవారం కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీసరగండ్ల అనిల్ కుమార్, బొప్ప శ్రీనివాస్, బ్రహ్మచారి పాల్గొన్నారు .

మహిళా సంఘాలకు ప్రొసీడింగ్ పత్రాలు అంద జేత



ప్రొసీడింగ్స్ అందిస్తున్న శ్రీనాథ్ గౌడ్

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండలంలోని గాలిపల్లిలోని 29స్వశక్తి సంఘాలకు రూ.7లక్షల 14వేలు , వంతడుపులలో 46 సంఘాలకు రూ.8లక్షల వడ్డీ లేని రుణాల ప్రొసీడింగ్స్‌ను స్థానిక వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌గౌడ్ మంగళవారం అందించారు. 2018 నుండి 2020 వరకు రెండు ఆర్థిక సంవత్సరాలకుగాను ప్రభుత్వం మంజూరు చేసిన వడ్డీ లేని రుణాల ప్రొసీడింగ్ పత్రాలను అందించామన్నారు. మహిళలు వివిధ జీవనోపాదుల నిమిత్తం బ్యాంకుల ద్వారా పొందుతున్న అనుసంధాన ఋణాలపై చెల్లించిన వడ్డీని ప్రభుత్వం మంజూరు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వాణి దేవేందర్ రెడ్డి , వెంకటరెడ్డి , వార్డు సభ్యుడు నవీన్ రెడ్డి , సీసీ వెంకటేశం , రామచంద్రారెడ్డి , వీఓఏ శ్రీలత, పద్మ , అధ్యక్షురాలు ప్రమోద మహిళలు పాల్గొన్నారు.

కంటి వెలుగును వినియోగించుకోండి



కండ్ల అద్దాలు పంపిణీ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

నవతెలంగాణ - ముస్తాబాద్ : మండలంలోని తుర్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సర్పంచ్ పద్మా దుర్గాప్రసాద్ కోరారు. పరీక్షలు చేసుకున్న వారికి వచ్చిన కండ్ల అద్దాలను మంగళవారం ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ప్రభుత్వం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తుందని అవసరం ఉన్నవారికి ఉచితంగా కంటి అద్దాలతోపాటు మందులు కూడా ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులు ఉపయోగించుకోవాలని కోరారు.

గంగా జమునా తహజీబ్ నినాదంతో పండగలు జరుపుకోవాలి

- ఆవులను వధించినా, తరలించినా చట్టరిత్యా చర్యలు
- అన్ని మతాల పట్ల సామరస్య భావంతో ఉండాలి
- జీడికే టూ టౌన్ సీఐ సూరం వేణుగోపాల్



కార్యక్రమానికి హాజరైన మత పెద్దలు

నవతెలంగాణ - ఫైటింక్లైన్ కాలనీ : గంగా జమునా తహజీబ్ నినాదంతో ప్రజలంతా పండగలు జరుపుకోవాలని జీ డీ కే టూ టౌన్ సీఐ సూరం వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు జీడీకే టూ టౌన్ పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అన్ని మత పెద్దలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రాబోయే వేడుకలను ప్రజలంతా నిరాడంబరంగా జరుపుకోవాలని సూచించారు. రంజాన్ పండుగకు ముస్లిం సోదరులు పోలీసుల సూచనలు పాటించాలని తెలిపారు. ఆవులను వధించినా,తరలించినా కేసులు నమోదు చేస్తామని, ఆవులను వధించాలంటే ప్రభుత్వం నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కోరారు. చట్టాన్ని ఎవరూ చేతిలోకి తీసుకోరాదని ఏమైనా సమస్యలు ఉంటే మాకు తెలియజేయాలని తెలిపారు. అన్ని మతాలవారు సామరస్యంగా పండగలు జరుపుకోవాలని మనది సెక్యులర్ దేశం కాబట్టి అన్ని మతాల పట్ల సామరస్య భావంతో మెలగాలని సూచించారు. ఎటువంటి అత్యవసర పరిస్థితి కలిగినా 100కి ఫోన్ ప్రజల సమస్యల దృష్ట్యా బ్లూ కోట్ సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండదని ఇంకా ఏమైనా ఇతరత్రా సమస్యలు ఉన్నట్లయితే నేరుగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ టు సిఐ. 2 అఫ్జలుద్దీన్,ఎస్సైలు పి శ్యాం పటేల్, టీ కళాధర్ రెడ్డి, హిందూ,ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు తప్పని తిప్పలు

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండల కేంద్రంలో ఉన్న గురుకుల, కస్తూర్బా పాఠశాలలో వసతుల లేమితో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తరగతి గదులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో గురుకుల పాఠశాల మంజూరు అయిన నిధుల లేమితో అద్దె భవనంలో తరగతులు నిర్వహించడం విద్యార్థులకు ఇబ్బందిగా ఉందన్నారు. ఇరుకు గదుల్లో క్లాసులు నిర్వహించడం వల్ల విద్యార్థులకు చదువుపై శ్రద్ధ లేకుండా పోతుందని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ విద్యార్థుల సమస్యలు పట్టించుకోక పోవటం బాధాకరమన్నారు. హామీలు ఇవ్వటం కాదు విద్యార్థులకు న్యాయం చేయాలని, ఇప్పటికైనా గురుకుల పాఠశాలకు పక్కా భవనం ఏర్పాటుకు కృషి చేయాలని అనిల్ డిమాండ్ చేశారు.

పాఠశాలలో ఉగాది పురస్కార వేడుకలు



ఉగాది పచ్చడిని తాగుతున్న విద్యార్థులు

నవతెలంగాణ - ముస్తాబాద్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలతోపాటు పలు గ్రామాల్లోని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులు ఉగాది పండుగను పురస్కరించుకొని తెలుగు నూతన సంవత్సర పండగ వేడుకలను నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కవి సమ్మేళనం వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం ఉగాది పచ్చడిని తయారుచేసి విద్యార్థులకు ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యా కమిటీ చైర్మన్‌లు విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘరానా దొంగలను పట్టుకున్న రూరల్ పోలీసులు

- రూ.లక్ష నగదు, రెండు బైకులు స్వాధీనం
- సీఐ బన్సీలాల్‌తోపాటు సిబ్బందికి డీఎస్పీ అభినందన



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ నాగేంద్రచారి, చిత్రంలో సీఐ బన్సీలాల్

నవతెలంగాణ - వేములవాడ రూరల్ : దొంగతనం చేసిన ఇద్దరు వ్యక్తులతో పాటు ఎత్తుకెళ్లిన సొత్తును కొనుగోలు చేసిన మరో వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. సోమవారం రాత్రి వేములవాడ రూరల్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామానికి చెందిన సత్తయ్య ఇంట్లో గత నెల 3న చొరబడి, బంగారం, నగదు ఎత్తుకెళ్లిన కేసులో నిందితుడు అశోక్‌ను ఇప్పటికే పట్టుకొని అతని వద్ద నుంచి బంగారం, కొంత నగదును నాలుగు రోజుల క్రితమే స్వాధీనం చేసుకొని అతన్ని రిమాండ్ పంపించారు. ఇదే కేసులో మరో నిందితుడైన యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు గ్రామానికి చెందిన సిరిగిరి సాయిబాబా అలియాస్ సాయి కుమార్ ను సోమవారం పట్టుకున్నారు. ఈ క్రమంలో దొంగిలించిన బంగారాన్ని కల్వకుర్తిలోని విక్రమ్ దాస్ అనే వ్యాపారికి విక్రయించి, ఆయన వద్ద డబ్బు తీసుకున్నట్లు సాయిబాబా విచారణలో ఒప్పుకున్నాడు. దీంతో దొంగ బంగారం అని తెలిసి కూడా కొనుగోలు చేసిన విక్రమ దాస్ ను అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపి, వారి వద్ద నుండి రూ.లక్షతోపాటు, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా సాయిబాబాపై ఇప్పటివరకు దాదాపు 40 కేసులు ఉన్నట్లు డిఎస్పీ వెల్లడించారు. మరోవైపు ఎలాంటి ఆధారాలు లేకున్న తక్కువ సమయంలో అతిపెద్ద దొంగతనం కేసును ఛేదించిన రూరల్ సీఐ బన్సీలాల్ తో పాటు సిబ్బందిని డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ - తంగళ్ళపల్లి : తంగళ్ళపల్లి మానేరు నుంచి ఇసుకను తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను సిరిసిల్ల ఎంవిఐ కిషోర్ కుమార్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. సిరిసిల్ల ఎంవీఐ కిషోర్ కుమార్ మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. తంగళ్ళపల్లి మండల కేంద్రం నుండి ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల ఫిట్నెస్, డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్, ట్రాక్టర్ కు సంబంధించిన పత్రాలు, ఇన్సూరెన్స్ సరైనవి లేకపోవడంతో ఐదు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఎప్పటికప్పుడు ట్రాక్టర్ ఫిట్నెస్ ఇన్సూరెన్స్ సరిచేసుకుంటూ డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారు మాత్రమే వాహనాలు నడపాలని ఆయన సూచించారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



పంట చేనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - ముస్తాబాద్ : మండలంలోని పలు పలు గ్రామాల్లో నాలుగు రోజుల కిందట కురిసిన వర్షానికి వరి పంట నష్టపోయిన రైతులను కలిసి పంట పొలాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పంట నష్టపోయిన ప్రతి రైతన్నలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం..

మంత్రి కొప్పులు ఈశ్వర్



పరిశీలించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ- ఓదెల : మండలంలో నాలుగు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు నేలకొరిగిన పంటలను మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు కురవడం చాలా బాధాకరమన్నారు. వండగండ్ల వానలకు పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని, ప్రభుత్వం రైతు ప్రభుత్వమని నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుక దేవి, ఆర్బిఎస్ మండల అధ్యక్షులు రాజు యాదవ్,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి,సర్పంచ్ రవి, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఏవో నాగార్జున,ఏఈఓ సంధ్య, రైతులు బాలమల్లు, మదనయ్య తదితరులు ఉన్నారు.

టెక్స్ టైల్ పార్క్ సిరిసిల్లలోనే ఏర్పాటు చేయాలి

మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



మాట్లాడుతున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్..

నవతెలంగాణ-సిరిసిల్ల : కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన టెక్స్ టైల్ పార్క్‌ను సిరిసిల్ల లోనే ఏర్పాటు చేయాలని, కాంగ్రెస్ నేత, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. టెక్స్ టైల్ సిరిసిల్లలో ఏర్పాటు చేయడానికి ఎంపి బండి సంజయ్ బాధ్యత తీసుకోవాలన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో తెలంగాణ కూడ 70 శాతం పవర్ లూమ్స్ సిరిసిల్లలోనే ఉన్నాయన్నారు. సిరిసిల్ల పరిశ్రమ సమస్య మాత్రం పరిష్కారం కాలేదన్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం 9 మెగా క్లస్టర్లు మంజూరు చేస్తే తెలంగాణకి ఒకటి ఇచ్చారని అన్నారు. ఇది సిరిసిల్లలో నెలకొల్పే బాధ్యత బీజేపీ బండి సంజయ్ చొరవ తీసుకోవాలన్నారు. కేంద్రంలో బీజేపీ ఉందని టెక్స్ టైల్ ఇండస్ట్రీ, కార్మికుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ తరుపున పోరాటం చేస్తామన్నారు. వెల్ఫేర్ నుంచి కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలన్నారు. కేంద్రం ప్రభుత్వం విడుదల చేసిన ప్రొసిడింగ్ బండి సంజయ్‌కి పంపిస్తున్నానన్నారు. వరంగల్‌లో ఇది వరకే కాకతీయ మెగా టెక్స్ టైల్ ఉందని .దానికి రాష్ట్ర ప్రభుత్వం పేరు పెట్టుకుందన్నారు. సిరిసిల్లలో కేంద్రీయ విశ్వ విద్యాలయంకి కనీసం స్థలం చూపించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్, నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, సంగీతం శ్రీనివాస్, కూస రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



విద్యార్థులకు ప్రశంస పత్రాలు ఇస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ - చందుర్తి : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోని 5వ తరగతి విద్యార్థులకు మంగళవారం టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ టెస్ట్‌లో విద్యార్థులకు ప్రసంసా పత్రాలను అందజేశారు. ప్రతిభ కనబరిసిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల నాయకులు, ఎదురుగట్ల తిరుపతి, సంజీవ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

'సఖీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ - చందుర్తి : మండల కేంద్రంలోని కస్తుర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు సఖీ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు చెడు, మంచి గుర్తించి భవిష్యత్‌పై దృష్టి సారించాలని సఖీ కౌన్సిలర్ కళావతి సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే సఖీ సెంటర్‌కు కాల్ చేయాలని తెలిపారు.

మహారాజా ఫంక్షన్ హాల్‌కు తాళం

రూ.3 లక్షలు బకాయిలు ఉన్నట్లు సమాచారం



ఫంక్షన్ హాల్‌కు తాళం వేస్తున్న మున్సిపల్ సిబ్బంది

నవతెలంగాణ - వేములవాడ : ఎన్నో ఏండ్లుగా పేరుకు పోయిన ఆస్తి పన్ను బకాయిలను చెల్లించడం లేదనే కారణంతో వేములవాడ పట్టణం లోని మొదటి బైపాస్ రోడ్‌లో ఉన్న మహారాజా ఏసీ ఫంక్షన్ హాల్‌కు మంగళవారం మున్సిపల్ సిబ్బంది తాళం వేశారు. దాదాపు రూ.3 లక్షల వరకు బకాయిలు ఉన్నట్టు కమిషనర్ తెలిపాడు. తాళం వేసిన విషయం తెలుసుకొన్న హాల్ యాజమాని హుటాహుటిన మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని 40శాతం డబ్బులు కట్టినట్టు మున్సిపల్ కమిషనర్‌కు తెలుపడంతో ఫంక్షన్‌హాల్ తాళం తీసి నట్టు కమిషనర్ అన్సర్ తెలిపాడు. ఇదిలా ఉండగా సదరు ఫంక్షన్ హాల్ యాజమాని కోనరావుపేట మండలంలోని ఓ గ్రామానికి ప్రథమ పౌరుడని (స ర్పంచ్), ఈ క్రమంలో తన గ్రామంలో ఆయనే దగ్గరుండి మరి ప్రభుత్వానికి పన్ను లు కట్టించే వ్యక్తి అయి ఉండి, తనకు సంబంధించిన ఆస్తులపై మాత్రం పన్నులు కట్టకుండా ఉండటం ఏంటని, కేవలం అధికార పార్టీ నాయకుడు కావడం వల్లనే ఏళ్లుగా పన్ను కట్టకుండా ఉంటున్నాడనే వాదనలు వినిపిస్తు న్నాయి. ఓ వైపు స్థానిక ఎమ్మెల్యే రమేష్ బాబు నియోజకవర్గ ప్రజలకు పార దర్శకంగా పాలన అందించాలని చూస్తే ఆయన మాత్రం పన్నులు ఎగవేస్తూ ఇటు ప్రభుత్వాన్ని, అటు రమేశ్ బాబు ఆశయాన్ని నీరుగారుస్తున్నాడనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రపంచ డౌన్ సిండ్రోమ్ డే



కార్యక్రమం లో పాల్గొన్న వైద్యులు.

నవతెలంగాణ-సిరిసిల్ల : సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రపంచ డౌన్ సిండ్రోమ్ డేను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాప్ ప్రెసిడెంట్ డాక్టర్ మురళీధర్‌రావు మాట్లాడుతూ..ఇది ఒక రకమైన జన్యు సంబంధమైనదని, ఈ వ్యాధి ఉన్న పిల్లల్లో సరైన ఎదుగుదల ఉందన్నారు. ఆలోచన తక్కువగా ఉంటుందన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ర్యాప్ జనరల్ సెక్రటరీ డాక్టర్ సురేంద్రబాబు మాట్లాడుతూ.. డౌన్ సిండ్రోమ్ కలిగిన పిల్లల్లో ఒక ప్రత్యేకమైన అభిరుచులు, నైపుణ్యం ఉంటుంది. వాటిని గుర్తించి వారి ఎదుగుదలకు అందరం తోడ్పాటును అందించాలన్నారు. ఈ కార్యక్రమంల డాక్టర్. సాయికుమార్,డాక్టర్.శ్రవణ్ రెడ్డిడాక్టర్. నళిని డాక్టర్. అంబెద్కర్ డాక్టర్. ఉమేష్ డాక్టర్. నిఖిత తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వద్దు

డీఎల్పీఓ తేజావత్ రాంబాబు



నవతెలంగాణ-రామగిరి : గ్రామపంచాయతీ రికార్డులు సక్రమంగా ఉంచాలని మంథని డీఎల్పీఓ తేజావత్ రాంబాబు అన్నారు. మంగళవారం రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి గ్రామపంచాయతీలో ఇంటి పన్ను 100 శాతం వసూలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాటం భాస్కర్, సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, సెక్రటరీ పెండ్లి రమ్య కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ ఉన్నారు.

అభివృద్ధికి నిదర్శనం ప్రధాన రహదారులు

సీసీ రోడ్డు ప్రారంభించిన సర్పంచ్ ప్రతిమ



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ ప్రతిమ

నవతెలంగాణ రామగిరి : రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధి 7వ వార్డు సంజీవనగర్ రహదారిలోని మెయిన్ రోడ్డు వేగోళపు మల్లయ్య ఇంటి నుండి వేగోళపు కిష్టస్వామి ఇంటి వరకు ఉపాధిహామీలో భాగంగా సీసీ రోడ్డు పనులను మంగళవారం సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు ప్రారంభించారు. రూ.5 లక్షల ఉపాధి నిధులు ఈ రోడ్ నిర్మాణానికి కేటాయించినట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుబ్బాక సత్యారెడ్డి,వార్డు సభ్యులు బొంగురాల రవి,కో ఆప్షన్ సభ్యులు వేగోళపు మల్లయ్య,పంచాయతీ కార్యదర్శి పెండ్లి రమ్య, బారాస అధ్యక్షుడు భాద్రపు ప్రశాంత్‌రావు, మండల ఎస్‌సిసెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు కండె పోశం పాల్గొన్నారు.

నిరుద్యోగులకు సమాధానం చెప్పాలి



నవతెలంగాణ - ఓదెల : టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీపై రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు సమాధానం చెప్పాలని బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సతూరి అనిల్ డిమాండ్ చేశారు. మంగళవారం ఓదెల మండలం కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని, గ్రూప్ 1 పరీక్ష రాసిన ప్రతి ఒక్క అభ్యర్థికి ప్రభుత్వం వెంటనే రూ.50వేల నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఎస్పీ ఓదెల మండలం అధ్యక్షులు పల్లె ప్రశాంత్, ఉపాధ్యక్షులు తిప్పారపు హరీష్, ఓదెల మండలం మహిళా కన్వీనర్ శోభ, ఓదెల గ్రామ మహిళ కన్వీనర్ బుడిగె మానస, కాసర్ల శ్రీనివాస్, కళ్యాణం మహేష్, సమ్మయ్య, రజిత, సరిత ఉన్నారు.















































Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.